నవశక్తి

Vol. 2, no. 24

(May. 31, 1939)

బెజవాడ, 1939

Record no. 682

Navaśakti

Vol. 2, no. 24

(May. 31, 1939)

Bejavāḍa, 1939

Record no. 682

తప్పటడుగులు : వెక్కిరింతలు

"బ్రహ్మానందం"

[illegible]ష్టి, కాంగ్రెసువాదులయెడ్ల యింతగా కోపము రాఁబోవుటచే [illegible] సహజమైయుండి [illegible] చలికిన [illegible] నాడే సోషలిస్ట్ "అంతఃకలహమైన [illegible] అనంతరం [illegible] మాత్రం చీలికలు [illegible] ఎంత అస్తవ్యస్తము" అన్నాడట.

గాంధీయుల కోరికను నిరుత్సాహంగా [illegible] సోషలిస్టు "పెద్ద పెట్టుబడిదారులయెడ" గాంధీజీకే [illegible] మొదటివారి [illegible] ఆలోచించినది. [illegible] నాటి [illegible] బ్రాహ్మణ [illegible] పొరపాటును [illegible] సాధించుటకు, అపవాదులు వేయుటకు [illegible] రాష్ట్రకమిటీ [illegible] (18 వ తేది) [illegible] 20 వ తేదీ సంచికలో గాంధీజీ [illegible] రాజకీయ [illegible] వ్రాయబడినది.

కాని కొందరు జర్నలిస్టులు [illegible] అను వేదాంతి మార్గంతో గాంధీజీ [illegible] సంపాదించి [illegible] పోరాటానికి సిద్ధంగా లేరని గాంధీవాదులు సమర్థించుటకు కావలసివచ్చెను. "మహో [illegible] లేక [illegible] మొదలైనవారు [illegible]" అని వాపోవుచున్నది "మహాత్ముని [illegible] ......ఒకటి సామ్రాజ్యం—రెండవది [illegible]—వీటికి [illegible]" అని అంటోంది.

విషాద మేమిటంటే, భారతీయులకోరేది లోకానికి సంబంధించిన స్వరాజ్యం, ఆధ్యాత్మిక మోక్షంకాదు; వారు స్వాతంత్ర్యం ఆపేక్షించేది యీ లోకానికి సంబంధించిన వాంఛలు తీర్చగలిగితే వారికి కావలసింది "[illegible]మైన ఆహారము; కట్టుకొనుటకు బట్ట; నివాసయోగ్యమైన యిండ్లు; చదువుకొనే అవకాశాలు వగైరా. వీనికొరకే భారతీయులు [illegible] అనుభవించి [illegible] అనుమానాస్పదమైన ఆధ్యాత్మిక మోక్షమిచ్చి "సన్యాసుల సాధుసత్తముల, వైరాగుల, మతాధిపతుల" పైపు [illegible] మరల్చుకొని కాంగ్రెసుపైన (గాంధిజీ పైన) పరుగులిడి వచ్చుచున్నారు........

ఈ సందర్భంలోనే కృష్ణా పత్రిక వేరొక అపాయకరమైన సూచన - [illegible] ఆ విషయమై [illegible] తేల్చక ముందే-గావించుతోంది. "ఇంగ్లాండు దేశాలు చేతనైనా యుద్ధంలో దిగితే, మనం స్వాతంత్ర్య సమరం సాగించటానికి మంచి అవకాశం వస్తుందనే సంగతిని బోసుగారు పదేపదే హెచ్చరిస్తున్నారు. శత్రువుయొక్క ఆపద నవకాశంగా తీసుకొని, అల్టిమేటము పద్ధతి మహాత్మునకు నచ్చదు. ఎందుచేత; అది సత్యవ్రతానికి భంగము. సత్యాగ్రహము ఆత్మబలముపై ఆధారపడి యుండును. శత్రువు చిక్కులో యున్నప్పుడు వానిపై బాణము సంధించుట అధర్మ యుద్ధము. గాంధీగారి మతం. బోసుగారి దృష్టి వేరు [illegible] కావలసినదనియును [illegible] అవకాశాలు [illegible] తెలిపి [illegible] ఎప్పుడో [illegible] 'ఎలక్టిబిల్ స్టేటు' ప్రమాదంలో [illegible] వాదించెను [illegible] మహాత్మునిది దీనికి [illegible]" అని వ్రాసింది.

గాంధీజీ క్రిందటి సామ్రాజ్యయుద్ధ సమయములో [illegible] బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు యుద్ధంలో సాయపడుటకు వాగ్దానం గావించి, [illegible] భారతీయులను [illegible] యుద్ధంలో సామ్రాజ్యవాదానికి చేసిన సహాయానికి ఫలితంగానో [illegible] ప్రసాదించబడిన [illegible] వారు చేసిన పెద్ద పొరపాటును గాంధీజీ అంగీకరించారు. గాంధీ [illegible] జోస్యం [illegible] తిరిగి అదే చారిత్రాత్మకమైన పొరపాటు, పునః ప్రదర్శింపబడునా? అట్లు జరిగి [illegible] మా ఆశ.

1928 యంగ్ ఇండియా పత్రికలో యీ విషయమై వ్రాసిన 'సి. పి. రైటు' గారి ప్రశ్నకు జవాబు వ్రాస్తూ గాంధీజీ, పోయిన యుద్ధంలోనూ, ప్రపంచ సంగ్రామంలోనూ బ్రిటనుకు తాను యుద్ధంలో సాయం చేయుటకు [illegible] ఆరోజులలో తనకు 'బ్రిటిషుకామన్ వెల్త్' లో నమ్మకము వుండేదని వ్రాసారు. మరల యుద్ధంవస్తే ఏమిచేస్తారనే ప్రశ్నకు జవాబుగా, [illegible] దేశానికి సంబంధం 'స్వేచ్ఛ' [illegible] స్వాతంత్ర్యం [illegible] గాంధీజీ నేటికి [illegible] ప్రామాణ్యం [illegible] (స్పష్టమైన [illegible] గాంధీజీకి [illegible] తెలియదు.) ప్రపంచ సంగ్రామపు రోజుల్లో తనయున్న అభిప్రాయాలకే మరలి గాంధీజీ మరల యుద్ధానికి సాయపడవచ్చును. గాంధీజీకి [illegible] సామాన్యం [illegible] ఉన్నాయి.....

* * *

[illegible] బ్రిటిషు సామ్రాజ్యవాదులు మన స్వాతంత్ర్యాన్ని హరించి [illegible] ప్రజలను [illegible] అనుభవించుచున్నారు. భారతీయులు [illegible] స్వాతంత్ర్యాన్ని తిరిగి సంపాదించుట వారి జన్మహక్కు. వారిని సంకుచితమైన, యితరుల స్వాతంత్ర్యాన్ని హరించుచే జాతి యితరుల వారి సహజమైన హక్కును స్థాపించుకొనే జాతీయత. బ్రిటిషువారిని [illegible] వారికి కావలసినది: వారికి కావలసిన బ్రిటిష సామ్రాజ్యవాదం [illegible] సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలి.

సామ్రాజ్యవాదులు [illegible] భారతీయులను [illegible] స్వాతంత్ర్యాన్ని ప్రసాదించరు. స్వాతంత్ర్యం [illegible] పోరాటంద్వారా భారతీయులు [illegible] సంపాదించాలి. సామ్రాజ్యవాదుల యిక్కట్టు భారతీయులకు [illegible] సామ్రాజ్యవాదులను [illegible] భారతీయులు స్వాతంత్ర్యం కాంక్షించుచే [illegible] సత్యాగ్రహం ద్వారా [illegible] సామ్రాజ్యవాదులను వారి లాభాలు పోతాయి గాని, బాధాకరంగానే వుంటుంది. కాని అది అన్యాయం, అధర్మంతాము. [illegible] సంవత్సరాల నుండి భారతీయులు [illegible] అన్యాయం తొలగించుకోవడానికి చేసే ధర్మ పోరాటం.

సామ్రాజ్యవాదులు యిక్కట్టులో వున్నప్పుడు భారతీయులు పోరాడి స్వాతంత్ర్యం సంపాదించుకొనినచో రాజనీతి [illegible] 175 సంవత్సరాల అన్యాయాన్ని పొడిగించే అవసర [illegible] కాంగ్రెసు మహాసభ ఆశయమైన [illegible] సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనకు వ్యతిరేకం

కృష్ణాజిల్లా కాంగ్రెసు వాదులలో ఐక్యత రావాలి

జిల్లాబోర్డు ఎన్నికలు సమీపించుచున్నవి. కాంగ్రెసు వ్యతిరేక కక్షలు యీసారిగూడ గద్దె నెక్కుటకు తీవ్రప్రయత్నం చేయుచున్నాయి. రెండు సంవత్సరాలనాడు రాష్ట్రకాంగ్రెసుకమిటీ [illegible] అతివాదుల మితవాదులమధ్య [illegible]మైన చీలికలు ఇప్పటివరకు అంతంగా లేదు. పశ్చిమకృష్ణాలో అతివాదులు చేర్పించిన 35000 కాంగ్రెసు సభ్యులను రాష్ట్రకమిటీవారు అంగీకరించినందున [illegible] సంవత్సరాలనుండి కాంగ్రెసు యొక్కయు ప్రజాసామాన్యముయొక్కయు సేవచేయుచుండినవారు చాల మంది కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగాకూడ గాకుండా పోయినారు. కాంగ్రెసు సేవలో తమ సర్వస్వము ధారపోసిన పేట బాపయ్యగారు (ఇదివరకు పశ్చిమ కృష్ణా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు) మొదలగు వారిమీద డిసిప్లినరీ చర్య తీసికోబడినది. తూర్పు కృష్ణాలో రెండు సంవత్సరముల క్రితమే అతివాదులకూ మితవాదులకూ సంబంధమే తెగిపోయినది. కాంగ్రెసు వాదులలో చీలికలుచూచి కాంగ్రెసు వ్యతిరేక పక్షీయులు చంక లెగురవేయుచున్నారు. పోషకులైన మాకు జమీందార్ల పరిపాలన నుండి కృష్ణాజిల్లాకు ఎన్నడైన ముక్తియున్నదా అనే భయము కలుగుచున్నది.

అయితే జిల్లాప్రజలు ఎలావున్నారు? కాంగ్రెసుకంటె జమీందార్లకు ఎక్కువ పలుకుబడి యున్నదా? లేదు. గత స్థానిక శాసనసభల ఎన్నికలు నుండి ప్రజలలో పుత్సాహము, చైతన్యము లేకెత్తినవి. ముఖ్యంగా జమీందారీలలో పెద్ద ప్రాంతాలలోని ప్రజలు రైతుసంఘాల ద్వారా తమ హక్కులకొరకు పోరాడుచున్నారు. ఇదివరకు జమీందార్ల పలుకుబడిలో వున్న మునగాల, ముక్త్యాల, గంపలగూడెం, చిటలపాడు, చల్లపల్లి మొదలగు ఎస్టేట్ల ప్రజలు యిప్పుడు జమీందార్లకు వ్యతిరేకంగా మారారు. వుదాహరణకు 18000 జనాభాగల మునగాల జమీలో యేకొద్దిమందో యెస్టేటు నౌకర్లు తప్ప జమీందారు పిలిచినా పలికేవారు లేరు. జమీనురైతు సంఘము యెంతచెపితే అంతే. అదీగాక కాంగ్రెసు మంత్రి వర్గము కావించిన ఋణనివారణ చట్టము, కొత్తగా వెలువడ్డ జమీందారీ విచారణకమిటీ రిపోర్టువల్లను జిల్లాప్రజలలో కాంగ్రెసుమీద ప్రేమ యెక్కువైనది

ఇట్టి పరిస్థితులలో ఆంధ్రదేశంలో అన్ని జిల్లాలోవలెనే, కృష్ణాజిల్లాలో గూడ కాంగ్రెసు జయము పొందలేదంటే కాంగ్రెసువాదుల తప్పు గాని ప్రజలదిగాదు. ఎక్కువ రాజకీయ చైతన్యము లేని రాయలసీమలో కాంగ్రెసు జయము పొందిన, బాగుగా రాజకీయ చైతన్యము గలిగిన కృష్ణాజిల్లాలో స్థానిక జమీందారీ పార్టీలను ఓడించి కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడలేకుంటే జిల్లాలోని ప్రతి నిజమైన కాంగ్రెసువాదికీ యీ జిల్లా నివాసులైన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులకు తీరని తలవంపులు. జిల్లా కాంగ్రెసువాదులలో చీలికలు పోయి, ఐక్యతవస్తే తప్పక జిల్లాబోర్డు ఎన్నికలలో గెలుపుగలదని మా అభిప్రాయము. ఇందుకోసం (1) పశ్చిమ కృష్ణాజిల్లాలో అతివాదులు చేర్పించిన 35000 మందిని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కాంగ్రెసుసభ్యులుగా ఒప్పుకొని సక్రమమైన పద్ధతులయిందు జిల్లా కమిటీ యెన్నికలు జరపాలి.

(2) పేట బాపయ్య, కాకాని వెంకటరత్నం మొదలగు వార్లమీదనుండి డిసిప్లినరీ చర్య తొలగించాలి.

(3) ఇప్పటివరకు జిల్లా కమిటీలు ప్రజాపుద్యమము యెడల అవలంబించుచున్న వైఖరిని మార్చుకోవాలి.

ఈ సమయంలో తప్పు యెవరిదా అని విచారించుటవలన లాభము లేదు. తెలుగువారు గతమును మరచిపోవాలి. కాంగ్రెసులో ఐక్యతను చేకూర్చుటకొరకు, కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడుటకొరకు మేము ఎల్లప్పుడూ సంసిద్ధులము. మా విధి, మేము చేస్తాము కాంగ్రెసు కమిటీలలోని అధికార పక్షంవారు వారి విధిని వారు నెరవేర్చాలి వెంటనే జిల్లాలోని అతివాదులతో సమాలోచనలు జరిపి కాంగ్రెసులో ఐక్యత చేకూర్చవలెనని మా కోరిక. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు యీ జిల్లావారే అవుట వలన వారిమీద ప్రత్యేక బాధ్యత వున్నదనీ భావించుచూ వారు శ్రద్ధ వహించి జిల్లా వ్యవహారములు చక్కబెట్టెదరని జిల్లా సోషలిస్టులమైన మేము ఆశించుచున్నాము.

చంద్ర. రాజేశ్వరరావు,
ప్రధాన కార్యదర్శి,
కృష్ణాజిల్లా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ.

సంపుటం 2 **నవశక్తి** బుధవారం

సంచిక 24 31–5–39

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు), కంభంపాటి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, తుమ్మల వెంకట రామయ్య.

రాష్ట్రకాంగ్రెసు సూచనలు

ఈ నెల 28, 29 తేదీలందు సమావేశమైన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటీ గావించిన తీర్మానాలు, కాంగ్రెసు నిబంధనావళిలో సూచించిన మార్పులు వేరొకచో ప్రకటించాము. రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము తన తీర్మానాల ద్వారా మద్రాసు మంత్రివర్గానికి కొన్ని చక్కని సలహాల నిచ్చింది.

ఆంధ్రదేశములో నీటి సదుపాయము లేక వృధాగావున్న వేలకొలది ఎకరాల బంజరు భూమిని ప్రాజెక్టులు నిర్మించి సాగులోనికి తెచ్చుటకు ప్రభుత్వానికి సాయపడుటకు ఒక సబ్ కమిటీని నియమించింది. స్టాండింగు ఆర్డరుల ద్వారా రెవిన్యూ పరిపాలన సాగించుతున్న రెవిన్యూబోర్డును తొలగించి, భూమి శిస్తు విధానాన్ని రైతుల కనుకూలముగాచేయు బిల్లును తేవలసినదిగా ప్రభుత్వాన్ని కోరింది. ప్రకాశం కమిటీ రిపోర్టు ననుసరించి రాబోవు శాసనసభా సమావేశములో తప్పక శాసనము గావించాలనియు, పూర్తి యీనామ్ గ్రామాలకు, రైత్వారీ ప్రాంతాలకు సంబంధించిన శాసనాలు కూడ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తులకు, కాబూలీ వర్తకులకు నిబంధనలు ఏర్పరచుతూ శాసనము గావించాలని కోరింది. రైతులకు అనుకూలమైన యీ శాసనాలు గావించుటకు ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించినందులకు కార్య సంఘానికి మా అభివందనాలు.

మంత్రివర్గము నూతన శాసనాలు గావించునపుడు రాష్ట్రసంఘానికి, కాంగ్రెసు శాసనసభా పార్టీకి తెలియజేయాలని కోరింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఖాదీ యూనిఫారములు యివ్వాలని తీర్మానించింది. ఉద్యోగాలు యిచ్చుటలో పూర్వపు ప్రభుత్వ మార్గాన్నే అవలంబించుట తగదనియు ప్రజా సేవకులకు ఉద్యోగా లివ్వాలన్నది. ఇండియా బిల్లుకు ప్రభుత్వం తెచ్చిన మార్పులను నిరసించుతూ బ్రిటన్ గావించు యుద్ధాలలో భారత దేశము పాల్గొనజాలదని తీర్మానించింది.

పదివేలు 'శాంతి సైన్యాన్ని' తయారు చేయుటకును, అందుకై కెప్టెనులను తయారు చేయుటకు అమరావతిలో సెప్టెంబరు నెలనుండి ట్రెయినింగ్ క్యాంపు నడుపుటకు ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈతీర్మానము చాల అవసరమయినది. ఇప్పటికైనా రాష్ట్ర నాయకులు అవసరాన్ని గమనించి తీర్మానించినందులకు అభినందించుతూ వెంటనే పనికి పూనుకోవాలని కోరుతాము.

రాష్ట్ర కార్యనిర్వాహకవర్గము కార్మికుల కనీస హక్కులను నిర్వచించు శాసనము గావించబడాలని మంత్రివర్గాన్ని హెచ్చరించవలసింది. కాంగ్రెసు మంత్రులు యింతవరకు కార్మికులకెట్టి సౌకర్యము గావించలేదు. పైగా పూర్వ ప్రభుత్వాలక్రింద వలెనే కార్మిక పోరాటాలలో కాల్పులు వగైరా పోలీసు దౌర్జన్యము అధికముగా ప్రదర్శింపబడింది. రాష్ట్ర వర్కింగు కమిటీ యికనైన కార్మికులలోవున్న అలజడిని, వారి దుర్భర స్థితిని గమనించి వెంటనే ప్రభుత్వము కార్మికుల కనీసపు హక్కుల నిర్ణయించు శాసనము చేయాలని ప్రభుత్వానికి సలహా నిస్తుందని ఆశించుతాము.

ఇక మిగిలినది కాంగ్రెసు నిబంధనావళిలో సూచించిన మార్పులు. b మొ॥ d వరకు సూచనలు కాంగ్రెసు సంస్థను ఒక పార్టీగా చేయబూనుకొంటే పనికి వస్తాయి. కాంగ్రెస్ ప్రజా సంస్థ; స్వాతంత్ర్యము కోరే వారందరికి అందులో తావుండాలి సామాన్యులు తమంతటతాము కాంగ్రెసు ఆఫీసుకువెళ్ళి సభ్యులుగా జేరరు. వారివద్దకే కాంగ్రెసు ఆఫీసు, సేవకులు వెళ్ళి సభ్యులను జేర్పించాలసిన అవసరముంది. 'సభ్యత్వపు కార్డులు, ఆఫీసుకువెళ్ళి రిజిస్ట్రేషను' ప్రవేశపెట్టిన కాంగ్రెస్ సంస్థ యిప్పటివలే ప్రజా సామాన్య సంస్థగా వుండక కొలదిమంది మధ్య తరగతి వారి సంస్థగా తయారవుతుంది. మూడేండ్ల కొకసారి ఎన్నికలు కాంగ్రెసు ప్రజాస్వామిక రూపాన్ని సంకుచిత పరుస్తాయి గాన పనికిరావు. ప్రతి యేటా ఎన్నికలు ఉండాలి; నూతన శక్తులకు అవకాశముంటుంది. లేదా, 'కామింటాంగు'లో వలే తిరిగి పిలిపించు హక్కు (Right to recall) నియోజిక వర్గానికి ఉండాలి.

h సూచనలో జిల్లా కాంగ్రెసు సంఘాలనుండి పరోక్షపు ఎన్నికల ద్వారా మెజారిటీ ఓట్లతో డెలిగేట్లు ఎన్నుకోబడాలని ఉంది. దీనివలన యిపుడు జిల్లా సంఘాలలో మెజారిటీ వున్న ముఠావారే పై సంఘాలకు తమ ప్రతినిధులను పంపగలుగుతారు. అంటే కాంగ్రెసు సామాన్య సభ్యులలో ఒక భాగము పై సంఘాలలో తమ అభిప్రాయాలను ప్రతిధ్వనింపచేసే ప్రతినిధులను కలిగివుండిరన్నమాట. ఇది డిమాక్రిసీ (ప్రజా స్వామిక) సూత్రాలకు విరుద్ధము. అందుచే డెలిగేట్లు ప్రాథమిక సభ్యులచేతనే ఎన్నుకోబడాలి: లేదా జిల్లా సంఘమునుండే అయినచో ప్రపోర్షనల్ రిప్రెజెంటేషన్ (సింగిల్ ట్రాన్స్‌ఫర్ బిల్ ఓటుద్వారా) ఉండాలి.

i సూచనకు మాకెట్టి అభ్యంతరము లేదు. ఖద్దరు నిబంధన నిర్బంధము చేయగాదు. స్థానిక కాంగ్రెసు సంఘాలు వెనుకబడిన ప్రాంతాలలో నిర్మించుటకు యిది అభ్యంతరముగా వుంటుంది. ప్రజలు గాంధీజీయందెంత గౌరవముంచినా, కాంగ్రెసు ఖాదీని 20 సంవత్సరాలనుండి ఎంత ప్రోత్సహించినా ఈ పరిశ్రమ క్షీణించుటలో ఈ యంత్ర యుగములో నిలువజాలదని స్పష్టమైపోయింది.

k సూచనలోని జమీందారులు, విదేశ సరకులుఅమ్ము వర్తకులు, మత్తు పదార్థాలు అమ్మువారు, చరఖా సంఘము ఆమోదించని ఖద్దరు వర్తకులు వీరందరికి సంబంధించినవారు ఎన్నికలలో నిలబడరాదనుట ఎంతవరకు సబబో సందేహిస్తాం. ముఖ్యముగా ఆంధ్రదేశములో పట్టణ కాంగ్రెసు సంఘాలు బలహీనమవుతాయి. ఇంతేగాక సంయుక్త రాష్ట్రాలు, బెంగాలు కాంగ్రెసులోవున్న జమీందారులను నిషేదించుటకూడ మంచిది కాదు. ఈ సూచనవలన కాంగ్రెసుయొక్క జాతీయ స్వభావము కుంటుపడుతుంది. కాంగ్రెసు కార్యక్రమము ప్రజాసామాన్య క్షేమానికి అనుకూలంగా వుంది; వుంటుంది. దాన్ని బలపరుస్తూ డిసిప్లినుకు బద్ధులయినవారంతా కాంగ్రెసులో వుండవచ్చు. జాతీయతకు విరుద్ధులైన జమీందారులు, వర్తకులు ప్రజాపోరాటములో కాంగ్రెసునుండి త్రోసివేయబడతారు. అంతే గాని వారు కాంగ్రెసు సంఘాలలో సభ్యులుగానే వుండరాదని నిషేధించుట సాధ్యము కాదు; సబబూ కాదు.

కాంగ్రెసు మహాసభకు హాజరుగాని ప్రతినిధిని తగిన కారణము చూపమని సంజాయిషీ అడుగవచ్చు గాని సభ్యత్వము రద్దు చేయకూడదు. ఆయా సంఘ సభలకు 3 సార్లు వరుసగా హాజరు గాని సభ్యులు ఆయా సంఘాల అనుమతి పొందాలని నియమించవచ్చు. రాష్ట్ర సంఘాధ్యక్షుని అనుమతి పొందాలనడము సాధ్యము గాని పని.

n & o సూచనలు ఇప్పటివలే జనసంఖ్య ననుసరించి రాష్ట్రాలకు ప్రతినిధుల విభజన గాక, యావద్భారత దేశానికి సభ్యత్వ కోటా ఏర్పరచాలని కోరుతున్నాయి. బహుశా ఈ సూచన పంజాబు, బెంగాలు వగయిరాచోట్ల సభ్యత్వము తక్కువగా వున్నా జనసంఖ్యనుబట్టి ఎక్కువ ప్రతినిధు లుంటున్నారనే దృష్టితో చేసి వుండాలి. కాంగ్రెసు మంత్రులున్న రాష్ట్రాలలో ఉద్యోగాలు, అధికారము అపేక్షించేవారు చేరుటచే సభ్యత్వము పెరుగుట సహజము పంజాబు, బెంగాలులలో కాంగ్రెసు సంస్థ ప్రభుత్వానికి వ్యతిరేకముగా పోరాడు సంస్థగాన తగిన ధీరత్వముంటేగాని సభ్యులుగా జేరరు. అందుచేసభ్యత్వ కోటా అన్ని రాష్ట్రాలలో ఒకటిగావుండుట న్యాయముకాదు; సాధ్యంకాదు. p సూచనలో యిప్పటివలెనే ప్రతినిధుల విభజన ఉంటే అధ్యక్షుని ఎన్నికలో ఓటుచేసిన ప్రతినిధుల సంఖ్యను ఆయా ప్రతినిధులు 'సభ్యత్వపు కోటా' సంఖ్యను బెట్టి హెచ్చించి, ఎక్కువ మొత్తము వచ్చినవారు ఎన్నుకోబడినటుల ప్రకటించాలని కోరుతూంది. గత అధ్యక్షుని పోటీని దృష్టిలోపెట్టుకొని యిది చేసి వుండాలి. ఈ విధంగా ప్రతి పావలా సభ్యుడు తన ప్రతినిధి ద్వారా అధ్యక్షుని ఎన్నికలో తన ఓటును చెలాయించవచ్చును, గాన పైకి ప్రజా స్వామిక సూత్రంగానే ఉంటుంది. కాని పైన మేము చెప్పినటుల కాంగ్రెసు మంత్రులున్న రాష్ట్రాలలో అనేకమంది స్వలాభాపేక్షపరులు చేరుతారు. వారి ఓట్ల సంఖ్య నిజమైన కాంగ్రెసువాదుల అభిప్రాయాన్ని తలక్రిందు చేసే అవకాశం ఎక్కువౌతుంది. అందుచే అధ్యక్షుని ఎన్నిక, యిపుడు సరియైన ప్రజా స్వామిక సూత్రాలపైనే జరుగుతూంది, గాన ఇక ముందుకూడ అటులే జరగాలని మా అభిప్రాయం.

వివిధ రాజకీయాలు

జట్లండ్ ప్రభువు ధోరణి

ఈ నెల 24 వ తేదీని సామ్రాజ్య దినోత్సవపు విందులో జట్లండ్ ప్రభువు (ఇండియా కార్యదర్శి) యీవిధంగా ఉపన్యసించాడు.

"బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని ఖండిస్తూన్న భారతదేశస్థులు ఒక్కసారి తమ ప్రస్తుత స్థితిని కొత్తగా రాజ్యాధికారం కొరకు విజృంభిస్తూన్న యితర సామ్రాజ్య దేశాలక్రింద తమ స్థితితో పోల్చుకొని చూసుకొంటే, ఎంతైనా ప్రయోజనము ఉంటుంది."

సుమారు 180 సంవత్సరాల బ్రిటిషు పరిపాలన భారతీయుల్ని ఎంత అధోగతికి తీసుకువచ్చిందో యిప్పుడు రుజువుచేయ నవసరంలేదు. గ్రేట్ బ్రిటన్ ఏ విధంగా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూందో ఇండియాకుకూడా అట్టి స్వాతంత్ర్యం అనుభవించే హక్కు ఉండాలని నేడు ప్రతి భారతీయుడు వాంఛిస్తున్నాడు. అందుకై కృషి చేస్తున్నాడు. అంతేగాని, బ్రిటిషు ప్రభుత్వముపోయి ఏ జర్మనీ ప్రభుత్వమో, జపాన్ ప్రభుత్వమో మనపై స్వారీ చేయాలని కోరడములేదు. ఈ విషయాన్ని జట్లండ్ ప్రభువు ఇప్పుడు తెలుసుకొనలేకపోతే, తరువాత పశ్చాత్తాపము పొందవలసి యుంటుంది. 8 రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారములో ఉన్నదనీ, గవర్నర్లూ – గవర్నర్ జనరల్ కాంగ్రెసు మంత్రులకు తగిన ప్రోత్సాహం, సహకారం యిస్తున్నారనీ జట్లండు చెప్ప సాహసించాడు. ఇంచుమించు ప్రతి కాంగ్రెసు రాష్ట్రంలోనూ గవర్నర్లకూ—మంత్రులకూ మధ్య ఎడతెగని యుద్ధం జరుగుతూన్న విషయం మనకు తెలియకపోలేదు. అల్ప సంఖ్యాకుల (మహమ్మదీయులు, శిక్కులు వగైరా మతస్థులు) హక్కులు రక్షించబడినట్లు వారు సంతృప్తి పడితేనే ఇండియా స్వపరిపాలనకు అర్హత సంపాదించుకొంటుందనికూడా జట్లండ్ పలికాడు. ఇవన్నీ గడ్డకట్టిన సామ్రాజ్యవాదుల మామూలు ధోరణి మాటలే.

ఇండియాలో జర్మన్ ప్రచారం

జెట్లండు చెప్పినట్లు, ఇండియాపై ఇతర రాజ్యాలు కన్నువేసి చూస్తున్న విషయము కూడా యదార్థమే. కొత్తగా యేర్పడ్డ ఇండో-బ్రిటిషు వర్తకపు ఒడంబడిక ప్రకారం బ్రిటన్ ఇండియాలో తన కనుకూలమయిన టారిఫ్‌లు వదలుకున్నదనీ, అందువల్ల జర్మనీ బ్రిటనుతో సమానముగా పోటీ చెయ్యవచ్చుననీ, అనేక జర్మన్ పత్రికలలో వ్యాసాలు ప్రకటింపబడుతున్నాయి. అంతేగాక, భారతీయులు బ్రిటిషు సరకుల్ని బహిష్కరించి యితర విదేశీసరకులు కొనుక్కుంటారని జర్మన్లు ఆశిస్తున్నారు కూడా. ఇటీవల డాక్టర్ షాక్ట్ (జర్మనీ) మద్రాసు వచ్చినప్పుడు ఒక విందులో ఉపన్యసిస్తూ, ఇండియాకు పరిశ్రమల విషయములో అన్ని విధాలా సహాయము చేస్తుందనీ, బ్రిటన్‌మాదిరిగా తయారయిన పనుపుకారంతా యంత్రాలు మొదలైనవాటిని పంపించి స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహము యిస్తుందనీ, ఆశ చూపించాడు.

ఈవిధముగా గ్రేట్ బ్రిటన్‌కీ, జర్మనీకీ మధ్య గల పోటీలో భారతీయులు ఆహుతి కాకుండా తమ గమ్యస్థానము అయిన సంపూర్ణస్వాతంత్ర్యంవైపు కాంగ్రెస్ సంస్థ నడిపించాలి.

యుద్ధ సన్నాహాలు

యుద్ధము వచ్చినప్పుడు బ్రిటిషువారు ఇండియాను పూర్తిగా ఉపయోగించుకోడానికి సన్నాహాలు గావిస్తున్నారు. పార్లమెంటులో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు సివిల్ డిఫెన్సు శాఖామంత్రి జవాబిస్తూ, బ్రిటిషు ప్రభుత్వము 20 కోట్ల యిసుకబస్తాలకు ఇండియాలో ఆర్డర్లు ఇచ్చిందనీ, 5 కోట్ల బస్తాలు యిదివరకే కొనివేయబడ్డాయనీ చెప్పాడు. ఇదేవిధముగా ఇనుము, ఉక్కు సామాన్లు తయారుచేసే తాతా కంపెనీ (జంషెడ్పూర్) వారివద్ద ఇండియా ప్రభుత్వ సైనికాధికారులు యుద్ధములో 'ఆర్మర్డ్ కార్ల'కూ, 'ట్యాంక్'లకూ కావలసిన ప్లేట్లు తయారుచేయిస్తున్నారట. కలకత్తావద్దనున్న కాసీపూర్ ఫ్యాక్టరీలో మరఫిరంగులు తయారౌతున్నాయట. చాట్‌ఫీల్డు కమిటీవారి సిఫార్సు ప్రకారము బ్రిటిషు ప్రభుత్వం ఇండియా సైనికాధికారులకు 5 కోట్ల రూపాయలకు పైగా గ్రాంటు యివ్వబోతూంది.

నిర్బంధ విధానం

ఈ విధముగా ఒకవైపున భారతదేశాన్ని శాశ్వతముగా బానిసత్వములో ఉంచడానికి సామ్రాజ్యవాదులు సర్వప్రయత్నాలు చేస్తూంటే, దేశములో జాతీయ ప్రతికూల శక్తులు వారికి తాళము వేస్తున్నాయి. బొంబాయి వాస్తవ్యుడైన బాట్లీవాలాను, యు. పి. వాస్తవ్యుడైన రామమనోహర లోహియాను బెంగాల్ జాతీయ ప్రతికూల మంత్రివర్గము రాజద్రోహ నేరానికి ఎరస్టుచేయించింది. ఝూన్సీ జిల్లాకలెక్టరు 4 గురు కాంగ్రెసు ప్రచారకుల మీద దౌర్జన్యము, వర్గవైషమ్యము ప్రోత్సహించారనే కారణముచొప్పున జామీన్ నోటీసులు జారీ చేశాడు. మొన్న 21 వ తేదీని యావద్భారతదేశము రాజకీయ ఖైదీల విడుదలకై తీర్మానాలు గావిస్తే, పంజాబు—బెంగాల్ ప్రభుత్వాలు వారిని విడుదల చేయకపోవడమేగాకుండా నిర్బంధవిధానాన్ని ఎక్కువ చేస్తున్నాయి.

కలకత్తా మ్యునిసిపల్ బిల్లు, పై శాసన సభలో చర్చించబడుతూంటే, "మేము కాంగ్రెసును తుడిచి పారవేస్తాం" అని హక్ ప్రధాని నిర్భయముంగా పలికాడు.

దేశంలో మరొకవైపున హిందూ—ముస్లిం కలహాలు చెలరేగుతున్నాయి. షోలాపూర్‌లో ఆర్యన్‌లీగ్ సత్యాగ్రహుల ఊరేగింపు సందర్భములో 52 రు గాయపడ్డారు. 6 గురు మరణించారు.

కాంగ్రెస్ నాయకుల వైఖరి

పరిస్థితులీ విధంగా రోజురోజుకూ విషమిస్తూంటే కొందరు కాంగ్రెసు నాయకులు అభివృద్ధి నిరోధక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. హిట్లరుచే పంపబడిన డాక్టర్ షాక్ట్‌తో కలసి సత్యమూర్తి విందులారగించాడు. "ఇండియా జర్మనీతో మిత్రభావం గలిగియుంటుంది.... ప్రపంచ శాంతికి, మానవాభివృద్ధికి జర్మనీ ప్రయత్నించడము లేదనడం అసత్యం" అని సత్యమూర్తి ఆసందర్భములో ఉపన్యసించాడు.

గాంధీజీ సహితము సామ్రాజ్యవాదుల పన్నాగాలను ప్రతిఘటించడానికి మార్గాలు వెతకడానికి బదులు "ఫెడరల్, లేక కేంద్ర, ప్రభుత్వముకూడా భారతీయుల వశం అయితే, అప్పుడు ఇండియా ఇంగ్లెండువంటి స్వతంత్ర దేశము అవుతుం"దని గోవింద బీహారీలాల్ అనే ఒక పత్రికా విలేఖరితో చెప్పాడు. ప్రజా పోరాటము లేకుండానే రాజ్యాధికారము సంపాదించవచ్చునని మితవాద కాంగ్రెసు నాయకుల ధోరణి. జెట్లండుకు కావలసిందికూడా యిదే. నాయకులు వారి వలలో పడితే, కాంగ్రెసు నీతికి విరుద్ధముగా ప్రవర్తించినట్లే.

శుద్ధి ఉద్యమం

ప్రజా పోరాటము ద్వారానే స్వరాజ్యాన్ని పొందగలము అని విశ్వసించే అతివాదుల్ని కాంగ్రెస్‌నుండి తరిమివేసి శుద్ధి ఉద్యమాన్ని చేబట్టడము ద్వారా తమ ఆశయము నెరవేరుతుందని కొందరు నాయకుల విశ్వాసం. సరిహద్దురాష్ట్ర రైతుఉద్యమములో తీవ్రముగా పాల్గొంటూన్న ఒబీదుల్లాగారిని (వీరు సరిహద్దు కాంగ్రెసు ప్రధాని కొడుకు) ప్రభుత్వము ఎరస్టు చేయడమేగాకుండా, ఆయన సరిహద్దు రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగాగాని, కమిటీ సభ్యుడుగాగాని, ఏ యితర కాంగ్రెసు కమిటీలోగాని, ఉండకూడదని రాష్ట్రకాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానించింది. కాంగ్రెసులో సభ్యులుగా ఉన్నవారెవరూ యితర రాజకీయపక్షాలలో చేరకూడదని కొందరు నాయకులు కాంగ్రెసు నియమావళిలో మార్పు చేయాలని వాదిస్తున్నారు. త్వరలో గాంధీమహాత్ముడు అతివాదులందరినీ కాంగ్రెసులో లేకుండా శుద్ధి (పర్జి) చేస్తాడని బ్రిటిషు ప్రభుత్వానికి తాళమువేసే మాంచెస్టర్ గార్డియన్ పత్రిక జ్యోతిషం కూడా చెపుతోంది.

మంత్రుల మహాసభ

అన్ని రాష్ట్రాలలోను శాంతిభద్రతల రక్షణ, శాసన నిర్మాణం, మతవైషమ్యాల సమస్య మొదలయిన విషయాలపై చర్చలు సాగించి కొన్ని నిర్ణయాలకు రావడానికి ఇండియా ప్రభుత్వం పిలుపుమీద సిమ్లాలో ఒక సమావేశం జరుగుతోంది. దీనికి యించుమించు అన్ని రాష్ట్రాలనుండీ హోం మంత్రులు హాజరయ్యారు. ప్రపంచ యుద్ధంవంటి ఆపద సంభవించినప్పుడు దేశ తిరుగుబాట్లు జరగకుండా చేయడానికీ, జరిగే తిరుగుబాట్లను అణచడానికీ, కాంగ్రెసు మంత్రులు బ్రిటిషు ప్రభుత్వంతో సహకారం చేయడానికి పద్ధతులాలోచించడానికీ ప్రధానంగా యీ సమావేశం యేర్పరువబడింది. ఈ విషయం సర్ రైనాల్డ్సు మాక్స్‌వెల్ (ఇండియా ప్రభుత్వపు హోం మంత్రి) యిచ్చిన ఉపన్యాసములో స్పష్టముగా తెలుస్తుంది. అయితే, మతవైషమ్యాలు, శాసన నిర్మాణం మొ॥ ఇతర సమస్యలు కూడా చర్చించబడ్డాయి. కాంగ్రెసు మంత్రులు మాత్రం శాంతి భద్రతల పేరుతో స్వాతంత్ర్య పోరాటాన్ని బలహీనపరచరని ఆశిస్తున్నాం.

దక్షిణాఫ్రికా భారతీయులపై క్రొత్త నిర్బంధాలు

బ్రిటిషు సామ్రాజ్యవాదులు తాము జయించిన వెనుకబడిన ప్రదేశాలలోని ఆదిమ నివాసులను (నీగ్రోలు వగైరా) దోచుకోడానికి, ప్రకృతి సంపదను కాజేయడానికి మధ్య దళారులగు చిన్న వర్తకులు, తెలివితేటలు గల కార్మికులు కావాలి. 19 వ శతాబ్దములో వలస రాజ్యాలలోనికి బ్రిటిషుషాహుకారులు తమధనాన్ని పెట్టుబడిగా రవానా చేయుచుండిరి. వారు కాలనీలలో లాభాలు సంపాదించుటకు వేయుచున్న టీ, కాఫీ, పండ్ల తోటలు మొదలగు ఫారములలో పనిచేయుటకు కార్మికులు కావాలి. బ్రిటనునుండి దిగుమతి చేయబడిన వస్తువులను కాలనీలలోని ప్రజలకు సరఫరా చేయుటకు వారినుండి ముడిసరుకును (తోళ్లు వగైరా) కొని బ్రిటనుకు సప్లయిచేయుటకు చిన్న వర్తకులు కావాలి. ఈ పనులు చేయుటకు ఆ రోజులలో కాలనీలలోని ఆదిమనివాసులు పనికిరారు. అందుచే బ్రిటను తన పరిపాలనలో వున్న భారతదేశంనుండి యితర కాలనీలలో సామ్రాజ్యవాదులకు అచటి ఆదిమ నివాసులను దోచుకోడానికి సాయపడటానికి చిన్న వర్తకులను, తమ ఫారములలోపనిచేయడానికి కూలీలను రవాణాచేయ బూనుకొంది. ప్రత్యేక శాసనాలు గావించుకొని 'ఇండెంచర్డు లేబరు' కాంట్రాక్టు కూలీలను, ఇన్ని సంవత్సరాలు ఆ యా కాలనీలలో పనిచేస్తామను బాండుపై రవాణా చేసింది. కాంట్రాక్టు అనంతరము భారతీయులు అచటనే యిష్టమైతే వుండిపోవచ్చుననీ, ఉచితముగా వ్యవసాయం చేసికోడానికి భూములివ్వబడతాయనికూడా వాగ్దానం చేయబడింది.

కాలనీలకు చిన్న వర్తకులుగానూ, కూలీలుగాను వెళ్ళిన భారతీయులు, నేడు సుమారు 30 లక్షలు పైగా వివిధ దేశాలలో వున్నారు. వారిలో వివిధ మతాలు, తెగలు, భాషలవారున్నారు. వారితోపాటు యిచటి మత విశ్వాసాలను, మూఢనమ్మకాలను వెంట గొనిపోయినా అచట భారతీయులు మొత్తముపై ఐక్యతగానే ఉంటున్నారు. వారిలో కార్మికులు, చిన్నరైతులు, చిన్నవర్తకుల సంఖ్య చాల హెచ్చు. ఇపుడిపుడే ఉద్యోగాలలోనికి, స్వేచ్ఛావృత్తుల (లాయర్లు, డాక్టర్లు వగైరా) లోనికి ప్రాకుతున్నారు. కొలదిగా పెట్టుబడిదార్లు, పెద్ద తోట యజమాన్లు కూడ తయారయ్యారు.

కాలనీలలో బ్రిటిషు సామ్రాజ్యవాదుల పాలసీ 20వ శతాబ్దంలో, ముఖ్యంగా ప్రపంచ యుద్ధానంతరం పూర్తిగా మారిపోయింది. ఇపుడు వారు భారతీయులను తెల్లవారికి పోటీగా యెంచుతున్నారు. కాంట్రాక్టు కూలీలుగా అచటకు వెళ్ళిన భారతీయులు వర్తకం, వ్యవసాయము వగైరా వృత్తులలో ప్రవేశించుట వారికి గిట్టదు. అచటి దేశీయులలో వృద్ధి పొందుచున్న నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి. రాకపోకలు పట్టణాలు లేని రోజుల్లో అవసరమైన భారతీయ చిన్న వర్తకులు, వర్తకం 'మానోపలీ' యేర్పడి, పెద్ద విక్రయశాలలు ద్వారా అమ్మకం జరుగుతున్న యీరోజుల్లో అవసరం లేదు. అందుచే ఏదోవిధంగా భారతీయుల బెడద వదుల్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అందుల కవసరమైన శాసనాలను తయారు చేస్తున్నారు. ఈవ్యాసంలో దక్షిణాఫ్రికాలో భారతీయులకు వ్యతిరేకంగా గావించబడుతున్న శాసనాలను గురించి చర్చిస్తాను.

దక్షిణాఫ్రికా యూనియన్‌లో 1936 జనాభాలెక్కల ప్రకారం 2,19,928 మంది భారతీయు లున్నారు. ఇందులో నూటికి 80 మంది, నేటాల్ రాష్ట్రములో ఉన్నారు. ఇచటికి భారతీయుల వలస 1860 సం॥ప్రాంతాన ప్రారంభమయింది. ఈ రాష్ట్రములో 1898 'డిఫ్రాంచైజ్‌మెంటు శాసనం ద్వారా పార్లమెంటుకు ఓటింగు హక్కు రద్దు చేయబడింది. 1925 శాసనం ద్వారా భారతీయుల మ్యునిసిపాలిటీ ఓటింగుహక్కు కూడ తీసివేయబడింది.

ట్రాన్సువాల్ రాష్ట్రంలో 1885 శాసనం ద్వారా భారతీయులు కొన్ని ప్రదేశాలలో భూమికి భూస్వాములుగా ఉండరాదని నిషేధింపబడ్డారు. 1908 'గోల్డు' లా అస్థలాలలో నివసించే హక్కుకూడ తొలగించింది. 1919 'ఆసియాటిక్ అమెండుమెంటు, ఆక్టు భారతీయులు కొత్తగా వ్యాపారం ప్రారంభించరాదని నిషేధించింది. 1932 "ట్రాన్స్‌వాల్ ఆసియాటిక్ ల్యాండ్ టెన్యూర్ ఆక్టు" భారతీయులు వారికి ప్రత్యేకింపబడిన బజార్లలో తప్ప నివసించరాదనియు వ్యాపారం చేయకూడదనియు నిషేధించింది.

భారతీయులు దక్షిణాఫ్రికాలో గాంధి మహాత్ముని నాయకత్వంక్రింద తమ హక్కులకొరకు సత్యాగ్రహం ద్వారా పోరాడిన సంగతి అందరెరిగినదే. చివరకు గాంధీజీ స్వతంత్ర భారతదేశంగాని ఆఫ్రికాలోని భారతీయ హక్కులను కాపాడజాలదని తెలవిచ్చాడు. గాంధీజీ సత్యాగ్రహము నడిపిన రోజులలోనే భారతదేశంలో విదేశాలలో భారతీయుల హక్కులకొరకు ఆందోళన జరుగుట, ధన సహాయం పంపుట ప్రారంభమయింది. దక్షిణాఫ్రికా ఇండియన్‌కాంగ్రెసు శాఖలతో స్థాపించబడింది. అప్పటినుండి యీ సంస్థ భారతీయుల హక్కులను రక్షించడానికి ఆందోళన జరుపుతున్నా, క్రమంగా అవి హరించబడుతూనే వున్నాయి. యూనియన్ ప్రభుత్వం భారతీయులను పనినుండి తొలగించుతూంది. కొత్తవారికి ఉద్యోగాలివ్వడములేదు. యూనియన్ రైల్వేలలో 1928 సం॥లో 1936 భారతీయులుండే 1937 లో 506 గురే వున్నారు. 1920 సం॥లో గనుల పరిశ్రమలోవున్న 3139 భారతీయులకు 1937 సం॥లో 790 మందే వున్నారు. జీతాలు బహుస్వల్పము. యూరోపియను భారతీయునికంటే 3 రెట్లును ఆఫ్రికన్ (నీగ్రో)కంటె 4 రెట్లును సంపాదిస్తాడు.

1926 లో యూనియను ప్రభుత్వం భారతీయులుండే ప్రదేశాలను వేరుపరచాలని ఒక బిల్లు తెచ్చింది. దీనికి వ్యతిరేకంగా బయలుదేరిన ఆందోళన మూలముగా ఇండియా ప్రభుత్వం ఒక రాయబారవర్గాన్ని పంపింది. అపుడే 'కేప్ టవున్' అగ్రిమెంటు జరిగింది. పై బిల్లును యూనియన్ ప్రభుత్వం ఉపసంహరించుకొంది. ఈ అగ్రిమెంటులోని 'యూనియన్ ప్రభుత్వ సహాయముతో భారతీయులను స్వదేశానికి పంపుట, భారతీయులను విదేశ్యులుగా యెంచుటను'1933 లో ట్రాన్స్‌వాల్‌లో స్థాపించబడిన దక్షిణ ఆఫ్రికాలో జన్మించిన భారతీయుల సంఘం తీవ్రంగా నిరసించింది.

ఈ సంవత్సరము మరల యూనియన్ ప్రభుత్వము ప్రవేశపెట్టనున్న బిల్లుపై భారతీయులలో తీవ్రమయిన సంచలనము కలిగింది. ఇది 1926 సం॥ బిల్లు వంటిదే. ఒక ప్రదేశములో నివసించు యూరోపియనులలో నూటికి 75 మంది కోరిన యెడల ప్రభుత్వం భారతీయులను వేరు పెట్టవచ్చును. అంటే వారికి ప్రత్యేకించబడిన స్థలాలలో తప్ప భారతీయులు యితర చోట్ల నివసించరాదు; వర్తకం చేయరాదు. భారతీయులు—దక్షిణ ఇండియాలో హరిజనుల మాదిరి – ప్రత్యేకింపబడిన గూడాలలో వుండాలన్నమాట. ప్రస్తుతము యీ బిల్లు 'ట్రాన్స్‌వాల్ ఆసియా టిక్స్‌ల్యాండ్ అండు ట్రేడింగ్' బిల్లు అని పిలువబడుతూ ట్రాన్సువాలు రాష్ట్రానికే వర్తించినా క్రమంగా యితర రాష్ట్రాలకు వర్తింపజేస్తారు.

భారతదేశంలో కూడ యీవిషయమై ఆందోళన ప్రారంభమయింది. దక్షిణాఫ్రికా భారతీయుల కాంగ్రెస్ సత్యాగ్రహం జరిపి ఈ శాసనాన్ని ఎదిరించుటకు తీర్మానించింది. గాంధీజీ దక్షిణాఫ్రికా భారతీయులను ఆశీర్వదించుతూ, వారియెడ భారతదేశంలోని ప్రజలందరూ, యూరోపియన్లు కూడా సానుభూతి ప్రకటించాలని కోరారు. ఇండియాప్రభుత్వం తన పలుకుబడిని యూనియన్ ప్రభుత్వంపై వినియోగించాలన్నారు. సర్.రజా ఆలీ (పూర్వపు దక్షిణాఫ్రికా ఏజంటు), మహమ్మదాలీ జిన్నాగారు వైస్రాయి కలుగజేసుకొని చక్రవర్తి యీ శాసనానికి అనుమతి యివ్వకుండునట్లు చేయాలని కోరారు. మోహన్‌లాల్ శక్సెనా పైబిల్లు 1927 కేప్ టవున్ అగ్రిమెంటుకు విరుద్ధమని ప్రకటించి, అపుచేయనిచో యూనియన్‌నుండి ఇండియా ప్రభుత్వ ఏజెంటు జనరల్‌ను తిరిగి పిలిపించాలంటున్నారు. ఇంకా

1. దక్షిణాఫ్రికా, ఇండియా కూడ జాతి సమితి సభ్యత్వ దేశాలే కాన అంతర్జాతీయ న్యాయస్థానమగు 'హేగు' కోర్టుకు యీవివాదం పరిష్కారం నిమిత్తం పంపాలి, లేకపోతే ప్రీవీకౌన్సిలు ముందైనా పెట్టాలి.
2. 1924 వ సం॥రపు 3 వ ఇమిగ్రేషన్ ఇన్‌స్టూ ఇండియా ఆక్టుక్రింద దక్షిణాఫ్రికా దేశస్థులకు యిండియాలో యూనియన్‌లో భారతీయులకు ఉంచిన నిర్బంధాలే వుంచాలి.
3. 1939 విదేశ రెజిస్ట్రేషన్ చట్టంక్రింద, దక్షిణాఫ్రికా దేశస్థులను విదేశీయులలో చేర్చాలి.
4. క్రిందటి సంవత్సరం చేసికొన్న ఇండియా—దక్షిణాఫ్రికా వర్తకపు ఏర్పాటులను రద్దు గావించాలి!

వీనికొరకై ఆందోళన గావించాలిసిందేగాని, ఇంతమాత్రంచే దక్షిణాఫ్రికా భారతీయులకష్టాలు తీరతాయనుకోడం భ్రమ. వ్యాసం మొదట్లో చెప్పినటుల సామ్రాజ్యవాదుల పాలసీయే ఇది గాన ప్రీవీకౌన్సిలుకు అప్పీలులో లాభముండదు. వైస్రాయి చక్రవర్తులు కల్పించుకొని బిల్లును అపుచేయించుతారనుకోడం అందని పండ్లకు అర్రులు చాచడం. ఇక "హేగ్" కోర్టు సామ్రాజ్యాంతర్గ విషయమని జోక్యమే కల్గించుకోకపోవచ్చు.

ఇపుడు దక్షిణాఫ్రికా భారతీయులకు ఒకటే మార్గముంది. స్వశక్తిపై ఆధారపడి సత్యాగ్రహం సాగించాలి. ఇండియా నుండి ప్రజలు వారికి సహాయం యివ్వాలి. అన్నిటికంటె ప్రధానం దక్షిణాఫ్రికా ఆఫ్రికా ఆదిమ నివాసులతో అచటి భారతీయులు సోదరులవలె వర్తించాలి. దక్షిణాఫ్రికానే మాతృదేశంగా భావించాలి. న్యాయంకొరకు ఇండియా వైస్రాయివైపు, సామ్రాజ్యవాదులవైపు చూడక, ఆ దేశంలో స్థిరవాసులైన ప్రజాసామాన్యమంతా (నీగ్రోలు, భారతీయులు, యూరోపియన్ కూలీలు) కలసి సామ్రాజ్యవాదంతో పోరాడితేనే వారికి ఎప్పటికపుడు ప్రత్యక్షమౌతున్న కష్టాలు పూర్తిగా తొలగుతాయని గుర్తించాలి.

Talcher Exodus

తాల్చేర్ ప్రజా ఉద్యమం ఈనాటిది కాదు.

B. C. Panigrahi

కామ్రేడ్ బి. సి. పాణిగ్రాహి

తాల్చేర్ తూర్పు సంస్థానాలలో ఒకటి. దీని వైశాల్యం 399 మైళ్లు. జనాభా 69,702. ఇది భారతీయుల దృష్టి పథంలోకి, విద్యుత్కాంతిలా ప్రసరించింది. దీనిని ఈవెలుగులోకి తీసుకువచ్చింది దర్బార్ యొక్క కీర్తిగాదు—ప్రజల మనోనిశ్చయం. వారి యకుంఠిత సాహసం. 30 వేలమంది ప్రజలు (సుమారు సగంమంది) నిర్గమనం చరిత్ర ప్రసిద్ధమైంది. దీనిని గురించిన వార్తలు పత్రికలన్నీ ఇంచుమించు ఏకాభిప్రాయేన్నే ప్రకటించాయి.

1938 డిసెంబరునుండి తాల్చేర్ సంస్థానములోని సుమారు సగంమంది జనాభా "అన్గుల్" అరణ్యసీమల్లో వర్షకుటీరాల్లో ప్రవాసం గడుపుతున్నారు. అన్నోదకాలు కరువయాయి. జాడ్యాలు, మృత్యువు ప్రతియింట గృహదేవతలయాయి. కాని తమ హక్కులన్నీ నెరవేరేవరకూ వారు ఇంటి మొహం చూడమని నిశ్చయించుకున్నారు.

"ఇది సంభవమా?" అని కొందరు అనుమానించవచ్చు. ఇది-సత్యం. దీనికి తిరుగులేదు. ఒక్కమాటు సంస్థానము బయటికి వచ్చిన తరువాత మళ్ళీ లోపలికి వెళ్ళడం అంటే పులినోటిలో ప్రవేశించేటట్లే ఉంటుంది. ఆ సంస్థానంలోని జీవితం అంత దుర్భరం!

ఈ సంస్థానపు ఆదాయము 3 లక్షలు. అయినా కాని రాజా ఇతర రాజాలను తీసిపోకుండా ఉంటాడు. కొత్తదల్లా తెస్తాడు. దీనికయ్యే ఖర్చుకోసం, పరిపాలనా సౌకర్యాలలో ఖర్చు తగ్గించి, సంస్థానపు ఆదాయాన్ని వృద్ధిచేసేందుకు సవ్యమైనవి—అపసవ్యమైనవి—అనేక మార్గాలు అవలంబిస్తున్నాడు రాజా.

గత పోరాటాలు

1912 వ సంవత్సరంలో "బేతీ" (నిర్బంధ సేవ) రద్దు చేయబడిందని, దానికి బదులుగా భూమి శిస్తుపై రూపాయికి 5 అణాలవంతున సెస్సు అధికంగా చెల్లించబడాలని, దర్బార్ ఒకప్రకటన చేసింది. సెస్సులయితే వసూలు చేయబడ్డాయి. కాని "బేతీ" మాత్రము సాగుతూనే ఉంది. ప్రజలు తిరుగబడ్డారు. యీఆందోళనకు కారకులయిన నాయకులపై దొంగ కేసులు పెట్టి దారుణంగా శిక్షించారు. 1921 లో సంస్థానాధిపతి యొక్క అక్రమాలకు వ్యతిరేకంగా ఇంకొక ఉద్యమం సాగింది. లక్ష్మీధరరాయ్ చౌదరీ, నటాబార్ సుందరరాయ్ వగైరాలు నాయకత్వం వహించారు. అదీ అణచివేయబడినది. 1928 లో ఇంకొక ఉద్యమం వచ్చింది. దానికీ వెనుకటి వాటి గతే పట్టింది. ఈ ఉద్యమాలన్నీ పెద్ద రైతుల నాయకత్వం క్రింద నడిచాయి. నిర్బంధ విధానము ప్రారంభమౌతూఉండగానే ప్రభుత్వం "అస్త్రుల" మీద పడేది. దాంతో ఏకొద్దిమందియో తప్ప మిగతావారంతా దిగజారిపోయేవారు. ఉద్యమాలు భగ్నమయిపోయాయి.

దర్బార్ తన ధన పిపాస తీర్చుకోడానికి వ్యాపారం మీద నిర్బంధము ఏర్పరచి, సంస్థానంలో "గుత్త" పద్ధతి సాగించింది. తమలపాకులు, సున్నం, కిర్సనాయిలు, ఉప్పు మొదలగు నిత్యావసర వస్తువులకు కూడా యిది వర్తించింది—ఈ "గుత్త" అంతా రాజాగారి కుటుంబీకుల స్వాధీనంలోనే ఉంచబడింది. యితరత్రా ఎవరైనా సరుకులు కొనడం నేరం అయింది—సంస్థానంలోని వ్యాపారంలోగాని, పరిశ్రమలలోగాని పెట్టుబడి పెట్టుకొనేటందుకు యే యితర వ్యక్తికి అవకాశం లేనేలేదు. ఇక వ్యవసాయం చేసుకుందామంటే భూమిమీద పన్నులెక్కువ. అడవి జంతువులు పంటలు పాడుచేస్తాయి. వాటిని చంపేటందుకు రైతులకు హక్కులేదు. అడవి పన్ను కట్టినా అడివిలోంచి కలప తెచ్చుకొనేటందు కెవరికీ అస్కారంలేదు. యీ విధంగా బరువంతా పెద్ద రైతుల నెత్తినే పడింది. అందుచే వారనేక సార్లు ఉద్యమాలు నడిపారు. కాని వీరికి రాజకీయ దృక్పథమేమీలేదు. ఇల్లాగే ఇతర సంస్థానాలలోకూడ వెనుక ఎన్నో ఉద్యమాలు సాగాయి. కాని వీటితో సంబంధమేమీ లేకపోవడంవల్ల తాల్చేర్ ప్రజలే ఒంటరిగా పోరాడారు. ఇతర ప్రాంతాల సానుభూతి కూడ సహజంగా లేకపోయింది. దానా, దీనా, ఉద్యమాలన్నీ భగ్నమైనాయి.

ప్రస్తుత పోరాటానికి కారణాలు

గత పోరాటా లన్నిటిని నిరాఘాటంగా అణచివేసి తాల్చేర్ ప్రభువు ప్రజలపై పీడ మరింత ఎక్కువచేశాడు. దుష్పరిపాలన, అన్యాయం పెచ్చు పెరిగాయి. ఉద్యోగాలకీ సమర్థతకీ సంబంధం నశించింది. రాజా గారి కుటుంబీకులంతా స్కూల్ ఫైనల్ తప్పిన వాళ్లే. వీరే న్యాయాధికారులు—వివిధ పరిపాలనా శాఖలకు అధికారులు—అయారు. వీళ్ళ అధికారాలకు అంతులేదు. సర్వ సామ్రాట్టులే వీరు! రాజా ధర్మకోర్టు ఒకటి పెట్టాడు. మతధర్మాలు పాటించేటట్లు చేయడం దీని పని. వాటిని ఉల్లంఘించిన వారికి శిక్షలు, జరిమానాలు విధించే అధికారం కూడా దీనికి ఉంది. పెళ్ళిళ్ళ ఫీజు, విధవా వివాహాల ఫీజు విధించడం వసూలు చేయడం అదే

ఈ బాధల నివారణ విషయమై సమిష్టిగా రాజాకు చెప్పుకోడానికే ప్రజలకు అధికారం లేదు. ఒక వేళ అలాంటిదేమైనా జరిగితే తిరుగుబాటు అని పేరు పెట్టి అణచివేస్తున్నాడు రాజా.

ఇంతలో 1935 లో ఇండియా గవర్నమెంటు చట్టం అమలులోకి వచ్చింది. బ్రిటిషు ఇండియా ప్రజలకు కొంత స్వేచ్ఛ ఇచ్చినట్లు కనుపించినా సంస్థాన ప్రజల గొంతుకు మాత్రం ఉరిత్రాడు బిగించింది. ఈ తారతమ్యానికి బ్రిటిషు ఇండియాలోని కార్మిక కర్షకుల పోరాటాలు సాయపడ్డాయి. రెండూ కలసి అటు కాశ్మీరమునుండి కన్యాకుమారివరకు, ఇటు బెలూచిస్థాన్ నుండి ఒరిస్సావరకు సంస్థాన ప్రజల ఉద్యమాన్ని రగుల్కొల్పాయి. ఒకవెల్లువ ప్రవహించింది. తాల్చేర్ కూడ యీ ప్రవాహంలోకి ఉరికింది.

ఉద్యమానికి సన్నాహాలు

తాల్చేర్ సంస్థానంలోని విద్యావంతులు కొందరు ఒకచోట కూడుని రహస్యంగా ఆలోచించారు. వీరిలో పవిత్ర ప్రధాన (స్కూలు మాష్టరు) మాగునీ ప్రదాన్ (తాల్చేర్ బొగ్గుగనిలో ఇంజనీరు) దాశరధి పాణి (తాల్చేర్ కోర్టులో ప్లీడరు) ముఖ్యులు—ఈ సంగతి దర్బారుకు తెలిసింది. యీ ముగ్గురి పయినా కేసులు బనాయించింది. కాని యీ ముగ్గురు రహస్యంగా పారిపోయి "అన్గుల్"లో నివాసం ఏర్పరచుకున్నారు. తాల్చేర్ సరిహద్దులలో చాలా సభలు పెట్టారు. ప్రజలూ సిద్ధంగానే ఉన్నారు. 1938 ఆగస్టు 13 వ తేదీని కోసల గ్రామంలో సభ జరిగింది. సుమారు 52 గ్రామాలనుంచి 400 మంది ప్రతినిధులు వచ్చారు. ప్రజామండలి ఏర్పరచబడింది. మాగునీ ప్రధాన్ తాత్కాలిక ప్రెసిడెంటు అయాడు. ఆగస్టు 20 వ తేదీని మరియొక సభ జరిగింది. 10 వేలమంది ప్రజలు హాజరయారు. ప్రజామండలి ఎన్నికలు జరిగాయి. పవిత్ర ప్రధాన్ ప్రెసిడెంటయాడు - ప్రజల కనీసపు కోర్కెలనుకూడ యీ మహాసభ నిర్ణయం గావించింది—5 అణాల సెస్సులు, నిర్బంధసేవ, అడవి మృగాల వేటపై నిషేధాలు, మొదలగునవి రద్దుచేయవలసినదిగా కోరారు—ఇవి అచ్చువేయించి విరివిగా పంచిపెట్టించారు. రాజాకు ఒక కాపీని పంపారు. సెప్టెంబరు 14 వ తేదీని ప్రజామండలి నిషేధింపబడింది. 16 వ తేదీని "అన్గుల్"లో సభ జరిగింది. 25 వేలమంది ప్రజలు హాజరయారు. 21 మందితో ప్రజామండలి వర్కింగు కమిటీ ఎన్నుకోబడింది—ప్రజల కోర్కెలు పాటించవలసినదని ప్రభువును కోరుతూ రిజిష్టర్డు ఉత్తరం పంపారు. ప్రభువు నిరాకరించాడు—ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి బ్రిటిషు ప్రభుత్వపు సహాయం కోరాడు.

సెప్టెంబరు 20 వ తేదీని మిలిటరీ ఢెంకనాల్ చేరుకుంది. ఒకటి రెండురోజులపాటు తాల్చేరుకు కూడా కొందరిని పంపారు. దాని సాయంతో సంస్థానములో భీషణహత్యాకాండ ప్రారంభించాడు ప్రభువు. గ్రామాలు దోపించాడు. ప్రజలను హింసించాడు. స్త్రీలకు మానభంగము చేయించాడు. వీటిని ప్రతిఘటించినచోట్ల తుపాకులు కాల్పించాడు. ఈసందర్భములో ఒకమాటు పోలీసుల లారీ ఒకటి ఊబిలో దిగబడింది. ప్రక్కనున్న గ్రామం వెళ్ళి ప్రజలను ఆ లారీ లాగి పెట్టమన్నారు. ప్రజలు నిరాకరించారు. పోలీసులు తుపాకులు కాల్చారు. ఒకడు మరణించాడు. 5 గురు గాయపడ్డారు.

సంస్థానంలో యీ దారుణ హింస దినచర్య అయిపోయింది. ప్రజలు తట్టుకోలేకపోయారు. గ్రామాలు గ్రామాలు పాడుపెట్టి ప్రజలు పారిపోయి "అన్గుల్" చేరుకున్నారు.

అక్టోబరు 4 వ తేదీని దర్బార్ ఒక ప్రకటన చేసింది. ప్రజలమీద ప్రజామండలిమీద దుమ్మెత్తిపోసింది.

సత్యాగ్రహం

ఈలోగా ప్రజామండలి "పానియోల"లోని వలంటీర్లకు శిక్షణ ఇచ్చింది. అక్టోబరు 5 వ తేదీని సత్యాగ్రహము ప్రారంభమయింది. 6 వ నవంబరులోగా 14 వందలమంది సత్యాగ్రహం చేశారు. సంస్థానప్రభుత్వము వారిపై లాఠీచార్జీలు చేసింది. ఇనుప ఊచలు కాల్చి వాతలు పెట్టింది. కొందరికి నొసటిమీద మరి కొందరికి చేతులమీద సి. హ. (నిమక్‌హరామ్, అంటే కృతఘ్నుడు) అని పచ్చబొట్టు పొడిపించింది. సత్యాగ్రహులన్నీ సహించారు. అద్భుతంగా అహింస ప్రదర్శించారు. ఫలితం....మరింత హింస. పైగా దర్బార్ గాంధీ సిద్ధాంతాలను గురించి, అహింసను గురించి గెజిట్ లో ధర్మపన్నాలు ప్రకటించసాగింది.

తాల్చేర్ ప్రజలు పన్నులు మొదలయినవి, నిరాకరించవలసిందని, "బేతీ"ని మానివేయవలసిందని ప్రజామండలి ప్రకటించింది. ప్రజలు ఆచరించారు. ప్రభుత్వము తన హింసను మరింత హెచ్చుచేసింది. దెబ్బలు తిన్న ప్రజలు ఒడలంతా నల్లగా కదుములు కట్టిపోయింది. కొందరికి కాళ్లు పోయాయి.

(హిజరత్) నిర్గమనం

ఇంతలో తాల్చేర్ ప్రవాసితులను గూర్చి కాంగ్రెసు మంత్రుల కర్తవ్యాన్ని గురించి మహాత్ముని వ్యాసము వెలువడింది. అంతకు పూర్వము "అన్గుల్" అధికారులు యీ ప్రవాసితులకు నీడ ఇస్తున్నారని అన్గుల్ ప్రజలను బెదరించేవారు. మహాత్ముని వ్యాసము వెలువడగానే ప్రజలు తండోపతండాలుగా "అన్గుల్" చేరుకున్నారు. ఒరిస్సా మంత్రులు, తక్కర్‌బాబా, రంగా మొదలగు ప్రముఖులు స్వయముగా వెళ్ళి వాళ్ళ బాధలు విచారించారు. తినడానికి కట్టుకోడానికి, ఉండడానికి ఏమీ లేకపోయినా తాల్చేర్‌లోకంటె అన్గుల్‌లోనే ప్రజలు స్వాతంత్ర్యవాయువులుపీలుస్తూ ఉంటాన్నారు. అక్కడే ఆకలతో బడి ఒకటి వేసుకున్నారు. అక్కడికి కూడ సంస్థాన పోలీసులు వచ్చి దొంగతనము కేసులు పెట్ట ప్రజానాయకులను అరెస్టు చేయిస్తూ వచ్చారు. పురుషులు అరెస్టుకాగానే స్త్రీలు నాయకత్వం వహిస్తూ ఉద్యమాన్ని నడిపారు. ప్రవాసితుల జీవయాత్ర గడిపే పద్ధతులన్నీ నేర్పుకొచ్చారు. వీరి సహాయార్థం మార్వాడీలు ఏర్పరచిన రక్షణ సంఘం, వృద్ధులకు అంగవికలులకు సదుపాయాలు చేసింది.

ఈలోగా, ప్రజలకు, ప్రభువుకు ఏదో సమాధానము కుదర్చడానికి పెద్దమనుష్యులు పూనుకొన్నారు. పొలిటికల్ డిపార్టుమెంటుతో ఒక ఒడంబడికకు వచ్చారు. సంస్థాన ప్రభువు దీనిని తిరస్కరించాడు. తన ధోరణిలో ఏవో సంస్కరణలు ఇస్తానని తరువాత యిటీవలనే ప్రకటించాడు. సంస్థానంలోకి ప్రజలు తిరిగివస్తే ఏమీ హింసించనన్నాడు. సత్ప్రవర్తనకు హామీ ఇస్తే వారంట్లన్నీ రద్దుచేస్తానన్నాడు. "బేతీ" రద్దు చేశానన్నాడు. బీడీ, పొగాకు, సోమ, కిర్సనాయిల్ మొదలగు రెండుమూడింటిపై "గుత్త" తొలగిస్తానన్నాడు 5 అణాలు సెస్సులు పరిసర బ్రిటిషు ప్రాంతాలకన్న ఎక్కువేనని రుజువు అయితే రెసిడెంటు మాట ప్రకారము చేస్తానన్నాడు. పరిపాలన వ్యవహారంలో ప్రజలు పాల్గొనేటందుకు వీలుగా "వ్యవస్థా పరిషత్"లు ఏర్పరుస్తానన్నాడు. ప్రభువు గావించిన ప్రకటన ప్రజలకు సంతృప్తి కలిగించలేదు — మహాత్ముడిందుపై తిరిగి ఇంకొక వ్యాసం వ్రాస్తూ ప్రభువు చర్యను ఖండించాడు.

ఇటీవలనే ఒరిస్సా ప్రభుత్వం తాల్చేర్ రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేసింది. ప్రవాసంలో దుర్భర కష్టాలనుభవిస్తున్న 30 వేలమంది ప్రజలు బ్రిటిషు ఇండియాలోనే స్థిమితపడి జీవనోపాధి గడుపుకొనేటందుకు వారికి ఉపాధికి, సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నించుతున్నది. భూములుకూడా ఇవ్వాలని ఆలోచిస్తున్నది.

బండి ముందు, ఎద్దు వెనుక అంటాడు రాయ్!

కామ్రేడ్ టి. అధికారి

[గత సంచిక తరువాయి]

కామ్రేడ్ రాయి యొక్క యీ సిద్ధాంతం—కాంగ్రెసులో ప్రతిద్వంద్వ నాయకత్వము అవసరమనే సిద్ధాంతము—నేడు కొత్తగా, మొదటిపర్యాయము, తెలియజేయబడుతూన్నది కాదు. 1930 నుండీ రాయి వ్రాసిన గ్రంథా లన్నింటిలోను దీనిని గురించి తిరిగి తిరిగి వ్రాశాడు. అయితే, యీ సిద్ధాంతానికీ, మార్క్సిస్టుల వర్గపరిశీలనకూ, ఎట్టిసంబంధమూ లేదు. రాయియొక్క ఈ సిద్ధాంతం (దీనిని సిద్ధాంతం అని ఒప్పుకుంటే)లో సారాంశము యిది: భారతీయ బూర్జువావర్గం (పెట్టుబడిదారీవర్గము) ఇదివరకే "కాలనీ" దశ దాటిపోయినది; "డీ—కాలనైజు" అయింది. అంటే, కాలనీల (వలస దేశాలు)ను దోచుకోవడములో దేశీయ పెట్టుబడిదారీవర్గము సామ్రాజ్యవాదుల కంపెనీలో ఒక చిన్న భాగస్వామి అయిపోయింది. కాబట్టి యీవర్గం విప్లవ ఘాతక శక్తులతో కలిసిపోయింది. నూతన రాజ్యాంగ విధానంలో యీవర్గ కోరికలు కొంతవరకు సఫలము చేయబడ్డాయి" అంటాడు రాయి. కాంగ్రెసు యొక్క ప్రస్తుత నాయకత్వము ఛోటా బూర్జువావర్గానికి (మధ్యతరగతి ప్రజలు) చెందియున్నదట! అభివృద్ధిని వెనక్కు లాగే జమీందారీ భావపూరిత గాంధీవాదము పలుకుబడిలో యీవర్గము ఉందిట! ఈ ఛోటాబూర్జువా నాయకత్వం స్థానే, ప్రజల విప్లవ ప్రజాతంత్ర ఉత్సాహానికి ప్రాతినిధ్యం వహించే మరొక నాయకత్వం రావాలట. నాయకత్వంలో ఈమార్పు వర్గ సంబంధాల మార్పుగా రాయి గుర్తించడు. కార్మిక—కర్షక ప్రజాసామాన్యము యొక్క పోరాటాల ఒత్తిడివల్లనే కార్మిక వర్గ ప్రాబల్యము, దానితోబాటు నాయకత్వంలో మార్పు. కలుగుతుందని అతడు గుర్తించడు. ఈ మార్పు "మెకానికల్"గా, ఆందోళన—ప్రచారముల ద్వారా. సాధ్యమవుతుందని అతని వాదన. కాంగ్రెసు నిర్మాణంలో యుక్తులవల్ల సాధ్యము అయే కొన్ని మార్పుల ద్వారా నాయకత్వములో మార్పు తీసుకురావచ్చునంటాడు.

బండి ముందు, ఎద్దు వెనుక!

భారతీయ కార్మికవర్గంలో ఉన్న శక్తికంటె ఎక్కువ శక్తి ఉన్నట్టుగా మనం ఊహిస్తున్నామని రాయి అంటాడు. "కార్మికవర్గము యొక్క రాజకీయ పార్టీ సామ్రాజ్య వ్యతిరేక పోరాటానికి నాయకత్వము వహిస్తుందని మనం కలలుగంటున్నా"మట! ఇది అబద్ధం. సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కోడానికి ముందు శ్రామిక వర్గ నాయకత్వం అవసరమని మనం ఎప్పుడూ అనం. పైపెచ్చు రాయి మహాశయుడే, ఎట్టి పోరాటానికైనా పూర్వం "విప్లవయుతమైన ప్రజాతంత్ర నాయకత్వం" ఉండి తీరాలని వాదిస్తున్నాడు. ఈ కొత్తనాయకత్వమే అతని దృష్టిలో విప్లవపంథాలో ఉన్న ఛోటా బూర్జువా వర్గానికి నాయకత్వము వహిస్తుంది. ఈవాదనలో వట్టి అతివాద పదజాలం మాత్రమే కాకుండా ప్రజాసామాన్యాన్ని నాయకత్వము ముందుకు నడిపించేదిగా కూడా ఉండాలంటే, కార్మికవర్గము—రైతాంగము కలసి రాజకీయ కార్యక్రమములో పాల్గొనేటట్లు చేసితీరాలి. దీని యొక్క అర్థం, రాయియొక్క ప్రతిద్వంద్వ నాయకత్వముతోబాటు ప్రజాతంత్ర విప్లవములో కార్మికవర్గ నాయకత్వముకూడా బయల్దేరి తీరాలి. అప్పుడే విప్లవము ప్రజలకేమైనా చేయగలుగుతుంది. కాని, రాయి ఏమంటాడు? కార్మికవర్గము లేని కార్మికవర్గ నాయకత్వాన్ని తయారుచేస్తానంటాడు. చొక్కా జేబులోనుంచి తీసేటంత సులభముగా దానిని తయారు చేస్తాడు! కాంగ్రెసు సంస్థను విప్లవ కార్యక్రమంతో కూడిన ఒక ప్రజాపార్టీగా మార్చివేయాలని రాయి అభిప్రాయము. ఈ ఉపోద్ఘాతము అంతా పూర్తి అయిన తరువాతనే పోరాటం వస్తుంది. ఈ తంతు అంతా వట్టి "మెకానికల్" సూత్రాలమీద ఆధారపడియుంది. ఆచరణలో ఇది సాధ్యంకాదని పాఠకులు సులభంగా గ్రహించవచ్చును. పోరాటానికి ముందే నాయకత్వములో మార్పు రావాలని వాదించడము బండి ముందు, ఎద్దు వెనుక, ఉంచి కట్టడము. 26—2—39 వ తేదీ గల "ఇండిపెండెంటు ఇండియా" పత్రికలో రాయి ఈవిధముగా వ్రాశాడు :

"అభివృద్ధి కరమైన ఏ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడానికైనా, లేక మన ఉద్యమంయొక్క కార్యక్రమంలో ఎట్టి తీవ్రమైన మార్పును వాంఛించినా, కాంగ్రెసులో యిప్పుడున్న లోపాలను నిర్మూలించడానికి దానిని శక్తివంతమైన రాజకీయ సంస్థగా మార్చవలసి యుంటుంది. ఇది జరిగిన తర్వాతనే మనం ప్రధాన సమస్యలను ఎదుర్కొనగలం; పోరాటాన్ని అంతిమ దశకు తీసుకుపోగలం."

అసలు శత్రువు ఎవరు?

రాయి కార్మికవర్గంయొక్క శక్తిని మాత్రమేకాక, జాతీయ బూర్జువా వర్గపు పలుకుబడి, పోరాటములో దాని పాత్ర, యుక్తులు పన్నడంలో దాని చాకచక్యం,. వీటికికూడా తగిన ప్రాధాన్యత ఈయడంలేదు. బూర్జువా నాయకత్వం స్థానే మరొక నాయకత్వాన్ని సులభంగా స్థాపించవచ్చునంటాడు. గాంధీ నాయకత్వం అభివృద్ధిని వెనక్కులాగే బూజుపట్టిపోయిన జమీందారీ వర్గానికి చెందినది మాత్రమేకాదు. బూర్జువా (పెట్టుబడిదారీ) వర్గపు పునాదులపై ఏర్పడ్డ నాయకత్వం అది. ప్రజాసామాన్యంలో దానికి పలుకుబడి ఎందుకు ఉన్నదంటే, ప్రభుత్వాన్ని—సామ్రాజ్య వాదాన్ని, ఎదుర్కొనే శక్తి దానిలో యింకా నశించలేదు. పైన వివరించబడిన విధంగా, నేటి పరిస్థితులలో, యీ నాయకత్వము కాంగ్రెసు సంస్థనీ, జాతీయోద్యమాన్నీ, చీల్చడానికి పూర్వము చాలావరకు ముందుకు పోయేలాగు మనం చేయగలము. మన దృష్టిని ఎంతసేపూ నాయకత్వాన్ని కూలద్రోయడంపైపు కేంద్రీకరించకుండా, ప్రజాసామా

న్యము యొక్క నిత్య పోరాటాలను వృద్ధిచేస్తూ, వాటి ద్వారా కాంగ్రెసు కమిటీలు చేయవలసిన పనిని ఎక్కువ చేయాలి. ఇదే నేటి మన ప్రధాన కర్తవ్యం. మన అసలు శత్రువు సామ్రాజ్య వాదం. ఈ శత్రువుతో పోరాటం సల్పడానికి ముందు మన మితవాద నాయకులతో పోరాటం సాగించాలంటాడు రాయి. ఇది పూర్తిగా వినాశకరం. ఈ విధానాన్ని అవలంబిస్తే, చీలికలు కలిగించేవారి వలలో పడిపోతాం. రాయి స్థాపించిన "అతివాద కాంగ్రెసు వాదుల సమితి" అతివాదులలో చీలికలు కలిగిస్తుంది. ఇదొక అతివాద సెక్టేరియన్ పంథా. "ఒక కొత్త విప్లవ నాయకత్వానికి పునాదులు వేయడమే ఈసమితియొక్క కార్యక్రమంగా" ప్రకటించాడు. కాని, కార్మికులయొక్క, రైతులయొక్క నిత్య పోరాటాలను వృద్ధిపరచడానికి సంస్థాన ప్రజలఉద్యమాన్ని నడపడానికీ, కాంగ్రెసు సంస్థలో ఉన్న ప్రజాతంత్ర వ్యతిరేక శక్తుల్ని ఎదుర్కొనడానికి, కాంగ్రెసు కమిటీలను కలసి స్థాపించడానికి అతివాద శక్తుల ఐక్యత అవసరం. ఇతడిదేమీ సూచించలేదు.

చిత్రమైన వాదన

ప్రజా ఐక్యసంఘటన సూత్రాన్ని కమ్యూనిస్టులు సరిగా ఆచరణలో పెట్టడంలేదని రాయి వాదిస్తున్నాడు. అతని వాదన లన్నింటిలోను యిది అతి చిత్రమైనది. అతడీవిధముగా అంటాడు: "ప్రజా ఐక్య సంఘటన విధానము ఇతర దేశాల పరిస్థితులకే తగియుంది. దీన్ని భారత కమ్యూనిస్టుపార్టీవారు గుడ్డిగా అనుకరిస్తున్నారు. విప్లవ ప్రతికూలురైన మితవాద నాయకుల షరతులకు వారు పూర్తిగా లొంగిపోయి, ఐక్యసంఘటనకు దేవులాడుతున్నారు. ఈ ఐక్యసంఘటన విప్లవ పోరాటము కొరకు కాదు. దీని ద్వారా సామ్రాజ్య వ్యతిరేక పోరాటానికి ద్రోహము జరుగుతోంది."

రాయిలో ఇది అశ్చర్యకరమైన మార్పు. 7 వ అంతర్జాతీయ సమావేశములో ఆమోదించబడిన విధానాన్నే రాయి, అతని శిష్యులు మొట్టమొదట ప్రవేశపెట్టినట్టు గర్విస్తూ ఉండేవారు. కామ్రేడ్ వి.బి. కార్నిక్ యీవిధముగా వ్రాశాడు: "7 వ కమ్యూనిస్టు అంతర్జాతీయ మహాసభ తరువాత ఈ రెండు కమ్యూనిస్టు ముఠాలవారికీ (కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు, రాయిస్టులు) ప్రధానాంశాలలో సిద్ధాంతరీత్యా మాత్రము ఎట్టి భేదాలు లేవు. సిద్ధాంతములోమట్టుకు కమ్యూనిస్టులు రాయిస్టు విధానాన్నే అనుసరిస్తున్నారు." 7 వ కమ్యూనిస్టు అంతర్జాతీయ సమావేశము, మాకు తెలిసినంత వరకు, యూరప్ దేశాలలో విజృంభించే ఫేసిస్టు పెనుభూతాన్ని ఎదుర్కొనడానికి అవసరమైన "ప్రజా ఐక్య సంఘటన" ఎత్తుగడను విశదీకరించింది. ఈ యెత్తుగడనే ఇండియా, చైనాదేశాలలో ఎలా వర్తింపజేయాలో కూడా తెలియజేసింది. "సామ్రాజ్య వ్యతిరేక ప్రజాఐక్య సంఘటన"ను స్థాపించాలని చాటింది. ఈ విధానాన్ని కామ్రేడ్ వి. బి. కార్నిక్ సిద్ధాంతరీత్యానైనా అంగీకరిస్తున్నాడు. కాని, కామ్రేడ్ రాయి మాత్రము ఇప్పుడు పెద్ద అభ్యంతరం చెబుతున్నాడు.

ఆ అభ్యంతరము యేమిటో పరిశీలించువాం. అతడీ విధంగా వ్రాశాడు: "ఫ్రాన్సు, స్పెయిన్ దేశాలలో ప్రజా ఐక్య సంఘటన ఫేసిజాన్ని ఎదుర్కొనేటందుకూ, ప్రజా స్వామికాన్ని రక్షించేటందుకూ, ఏర్పడింది. కాని, ఇండియా పరిస్థితులు పూర్తిగా వేరు. ప్రజా తంత్ర ప్రభుత్వానికీ, కాంగ్రెసు సంస్థకీ, పోలిక ఏమీ లేదు. ఉన్నదని వాదించడము పొరపాటు." మరొక చోట రాయి యీ విధముగా వ్రాశాడు: "ప్రజాతంత్ర సంస్థలు యిదివరకే ఏర్పడియున్న దేశాలలో యీ యెత్తుగడ తగియుంటుంది. కాబట్టి, ఇండియాలో దానికి స్థానము లేనేలేదు. ఇక్కడ మనల నెదుర్కొంటూన్న సమస్య, ప్రజాతంత్ర సంస్థల్ని రక్షించడము కాదు; ప్రజాతంత్ర హక్కుల్ని పోరాటం ద్వారా సంపాదించుకోవడము."

ఇది వర్గ సంబంధాల సమస్య

ఈ ప్రజా ఐక్య సంఘటన వేర్వేరు వర్గ సంబంధాల సమస్య. ఉన్న హక్కుల్ని రక్షించుకొనడానికా, లేక లేనివాటికై పోరాటము సాగించడానికా, ఈ ఐక్య సంఘటన అనేది ప్రశ్నకాదు. సామ్రాజ్యవాదాన్ని ఓడించడానికి వేర్వేరు శక్తుల ఐక్యత అనుకూలిస్తుందా, అనుకూలించదా: అనేదే ఆలోచించవలసిన సమస్య. మనం ప్రజాతంత్ర హక్కుల్ని పోరాడి సంపాదించవలసియుంది. ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించుకొనవలసియుంది. ఇది నిజమే. కాని, ఈ విధముగా జరగాలంటే, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా ఉంటూ, కాంగ్రెసులో చేరి ఉన్న వర్గాలన్నింటినీ ఐక్యపరచ నవసరంలేదా? కాంగ్రెసు సంస్థకీ, ప్రజా తంత్ర ప్రభుత్వాలకూ, ఎట్టి పోలిక లేవనడము సందర్భశూన్యము. కాంగ్రెసు భారతీయులందరియొక్క ఐక్య సంఘటన అని రాయి "మన అభిప్రాయభేదాలు" అనే వ్యాసములో వ్రాస్తూ అంగీకరించాడు. ఇప్పుడు ఆ అభిప్రాయాన్ని మార్చుకొంటూ, యీ క్రింది విధముగా వ్రాశాడు:—"కాంగ్రెసు సంస్థను ఏ విప్లవ ప్రతికూల శక్తీ భగ్నముచేయజాలదు....కాంగ్రెసు ఇప్పటి నాయకత్వము క్రింద ఉన్నంతకాలం సామ్రాజ్య వ్యతిరేక శక్తులు సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి ఓడింపజాలవు."

చట్ట సమ్మత పద్ధతులు, రాజీ ధోరణి

మరొక సామ్రాజ్యవాద యుద్ధము త్వరలో రాబోతూంది. బ్రిటిష్ ప్రభుత్వము యొక్క చిక్కులు అంతకంతకు ఎక్కువౌతున్నాయి. మరొకవైపున యిండియాలో పోరాట శక్తులు అంతకంతకు విజృంభిస్తున్నాయి. కాని, అతివాదులు—అనగా కార్మిక కర్షకపోరాటాలలో పాల్గొనేవారు—ఈ పోరాట శక్తు లన్నింటినీ ఐక్యపరచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడపలేకున్నారు. కాని, కాంగ్రెసుసంస్థ అంతటినీ, దేశీయ పెట్టుబడిదారీ వర్గముతోకూడా, ఐక్యపరచి అంతిమపోరాటానికి దిగేటట్లు అతివాదులు ఒత్తిడి తీసుకు రాగలరు. ఇట్టి పరిస్థితులలో రాయి మన మిత్రులమీద దాడిని సాగించాలి అనే నినాదాన్ని లేవదీస్తున్నాడు. ఇది పైకి మాత్రము అతివాద నినాదము (అల్ట్రా లెఫ్టిస్టు నినాదము)గా కనబడుతుంది. ఈ విధానము అతివాద శక్తుల్ని చీలదీస్తుంది; జాతీయోద్యమముయొక్క ఐక్యతను భగ్నము చేస్తుంది. స్పెయిన్, చైనాదేశాలలో ప్రజాఐక్యసంఘటనానికివ్యతిరేకంగా పి.ఓ.యు.ఎం.(ట్రాట్స్కీ అనుచరులు) చేసిన వాదనలకూ, దీనికీ తేడా ఏమీ లేదు. కాంగ్రెసు సంస్థలో ఉన్నతస్థానాన్ని ఆక్రమించిన భారతీయ పెట్టుబడివారీ వర్గముయొక్క కోరికలలో కొన్ని అయినా నూతన ఇండియా రాజ్యాంగములో సఫలమవుతాయి కాబట్టి వారు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకించరని చెప్పడము యదార్థ పరిస్థితులకు విరుద్ధము.

నూతన రాజ్యాంగవిధానము, ముఖ్యముగా ఫెడరేషనుకు సంబంధించిన భాగము, అభివృద్ధిని వెనక్కులాగే స్వభావము కలిగిఉన్నదనీ, భాగ్యములలో అన్ని తెగలవారిపైనా అది దండయాత్ర సాగించేది అనీ, బూర్జువా ప్రతినిధులే అంగీకరిస్తున్నారు. ఈరాజ్యాంగ విధానము ఇండియాయొక్క పారిశ్రామికాభివృద్ధికి అరికట్టుతుంది. బ్రిటిషు ధనికవర్గానికి ఇండియా ధనసంపదపై ఉన్న అధికారాన్ని ఇంకా బిగించివేస్తుంది. రాజకీయముగా ప్రజాశక్తుల విజృంభణాన్ని అణచడానికి అభివృద్ధి నిరోధకుల్ని అది బలపరుస్తుంది. అయినప్పటికీ ఇట్టి నూతన రాజ్యాంగాన్ని ఎదుర్కొనడానికి భారతీయ పెట్టుబడిదారీవర్గం. అవర్గపు పలుకుబడిలో ఉన్న నాయకులు, ముందడుగు వేసి విప్లవయుతమైన ప్రజా పోరాటాన్నిమాత్రము నడుపరని మాకు బాగా తెలుసు. కాని, ప్రజా పోరాటము నానాటికీ హెచ్చడమువల్ల కాంగ్రెసు నాయకులందరూ ఒకేవిధముగా ఆలోచించడము లేదు. రాజీ ధోరణి కాంక్షించేవారు తమ ఇష్టం వచ్చినట్లు చేయలేరు. ఎట్టి రాజీలు జరగకుండాఉండాలి అనే శక్తులు, పోరాటముకొరకు కాంగ్రెసు ఐక్యతను కాపాడాలని కోరే శక్తులు, నేడు ఎక్కువ బలము సంపాదించుకున్నాయి; సంపాదించుకొంటున్నాయి. ఈశక్తుల్ని మనము ఇంకా బలపరచాలి. కాని, రాయి ఎత్తుగడల వల్ల అవి క్షీణిస్తాయి. ఇవే మన భేదాభిప్రాయాలు ఐక్యసంఘటనకు వ్యతిరేకముగా రాయి వేసే యెత్తుగడలు, స్పెయిన్, చైనా దేశాలలో ట్రాట్స్కీ అనుచరుల ఎత్తుగడలు ఒకటే. రాయి స్థాపింపించిన "అతివాద కాంగ్రెసు వాదుల సమితి"ఈ ఎత్తుగడలను ప్రచారముచేస్తుంది. ప్రజాశత్రువులు అతన్ని అభినందిస్తారు.

సరియైన వర్గ పరిశీలన రాయిలోలేదు. ఇదే అతనిలో పెద్ద లోపము. అకస్మాత్తుగా అతడు తన అభిప్రాయాలను మార్చివేసుకున్నాడు. గందరగోళముగా ఉన్న భారత రాజకీయాలలో ప్రవేశించి పైకి అతివాదముగా కపపడే విధానాన్ని ప్రచారం చేస్తున్నాడు. ఈ కొత్త పంథావల్ల సోషలిస్టుల్నీ, కమ్యూనిస్టుల్నీ, ఆకర్షించువాం అని అతని ఆశ. కాని, యీ విషయంలో అతనికీ ఆశాభంగం కలుగక మానదు. జాతీయైక్య సంఘటనలో ఒక భాగంగా ఉన్న రాజీవాదుల వలలో అతివాదులు పడిపోవడానికి రాయియొక్క అతివాద పదజాలము ఉపకరిస్తోంది. మన పోరాటాభివృద్ధి యొక్క ప్రస్తుత దశలో ప్రతిద్వంద్వ నాయకత్వము కావాలి అనడం అతివాదుల ఆత్మహత్యకు దారితీస్తుంది. తద్వారా ప్రభుత్వంతో రాజీలకు దిగే విధానం జయము పొందుతుంది. కాంగ్రెసు సంస్థ "డిసిప్లిన్ గలిగిన ఒక విప్లవ ప్రజా రాజకీయ పార్టీ" అయేటట్లు చూడాలని రాయి అంటాడు. గాంధీ సేవా సంఘంవారుకూడా యిదే విధంగా కాంగ్రెసు సంస్థను గాంధివాదుల కూటమిగా మార్చివేద్దాం అని చూస్తున్నారు. అట్టి వారిని రాయి ఆహ్వానిస్తున్నాడన్నమాట. సోషలిస్టులమీద, కమ్యూనిస్టులమీద, అతడు చేసే వ్యతిరేక ప్రచారం అతివాద శక్తుల ఐక్యతకు భంగం వాటిల్లజేస్తుంది. ఈ ఐక్యత కాంగ్రెసులో ప్రజా తంత్ర సూత్రాలను కాపాడడానికి, జాతీయ వాంఛా తీర్మానాన్ని ఆచరణలో పెట్టడానికి, చాలా అవసరం ముఖ్యంగా కొద్ది రోజులలోనే సమావేశం కాబోతున్న అ. భా. కాం. కమిటీకి ముందు, ఈ ఐక్యత మరీ అవసరం. రాయి ఒకప్రక్క అతివాద జెండా ఎత్తినా ఇంకోప్రక్క మితవాదుల హోమోజీనిటీని (ఒకేరకపు నాయకత్వం) సమర్థిస్తున్నాడు.

[—నేషనల్ ఫ్రంట్ నుండి]

ఆంధ్ర రాష్ట్రంలో పదివేల శాంతి సైనికులు !

రాష్ట్ర కాంగ్రెసు వారి నిర్ణయాలు

బెజవాడలో ఈ నెల 28, 29 వ తేదీలలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ ఈ క్రింది తీర్మానాలు ఆమోదించింది.

1. రాష్ట్ర స్వపరిపాలనా విధానంలో ప్రజా ప్రతినిధులైన మంత్రుల అధికారాలు యిదివరకే బహు స్వల్పమైయుండగా, ఇండియా రాజ్యాంగచట్టములో కొన్ని భాగాలు సవరిస్తూ ఇటీవల బ్రిటిషు ప్రభువుల సభలో ఇండియా కార్యదర్శిచే ప్రవేశపెట్టబడిన బిల్లు అస్వల్పాధికారాలను కూడా యుద్ధము వచ్చినప్పుడు, ఆ యుద్ధములో గ్రేట్ బ్రిటన్ పాల్గొన్నప్పుడు, ఇంకా తగ్గించివేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఆం॥రా॥కాం॥ కార్యనిర్వాహకవర్గంవారు అభిప్రాయపడుచున్నారు.

బ్రిటన్ దేశం పాల్గొనే యుద్ధాలలో ఇండియా పాల్గొనకూడదనీ, అవిధంగా పాల్గొనేటట్లు చేస్తే ప్రతిఘటించాలనీ, కాంగ్రెసు స్పష్టంగా ప్రకటించింది. దీనికి వ్యతిరేకంగా, ప్రభుత్వం మన దేశాన్ని యుద్ధంలో పాల్గొనేటట్లు చేసే ప్రయత్నానికి యీ బిల్లు ప్రాతిపదికగా వినియోగపడుతుందని యీకమిటీ అభిప్రాయపడుచున్నది.

కాబట్టి, యీ ప్రయత్నంవల్ల అతి ప్రమాదకరమైన పరిస్థితులేర్పడగలవనీ, కాంగ్రెసు సంస్థయొక్క— దేశంయొక్క శక్తినంతటినీ ఉపయోగించి అట్టి ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తాం అనీ, ఆం. రా. కాం. కమిటీ తెలియజేయుచున్నది.

శాంతి సైన్యం

2. ఆంధ్ర దేశంలో 10,000 మంది శాంతి సైనికుల్ని తయారు చేయవలసియున్నదనీ; అందుకై 100 మొదలు 150 మంది వరకు తరిఫీదు నిచ్చుట కొక తరిఫీదు కేంద్రాన్ని నిర్మించాలనీ; దానికి కె. దయానంద రాజుగారు కెప్టెన్‌గాను, యం. వెంకటరాజు, మరుపిళ్ళ చిట్టి, జి. హరిసర్వోత్తమరావుగారలు కమిటీగాను, నియమించాలని తీర్మానించడమైనది. తరిఫీదు కేంద్రము అమరావతిలో స్థాపించి, సెప్టెంబరులో తరిఫీదు యిచ్చుటకు తీర్మానించడమైనది.

జమీందారీ శాసనం

3. జమీందారీ రిపోర్టు ప్రకారము శాసనం ప్రవేశపెట్టడములో ఆలస్యం అవుతూండడమువల్ల కొందరు జమీందార్లు రాబోయే చట్టంక్రిందకి రాకుండా 'లీగల్'గాను, 'టెక్నికల్'గాను (న్యాయ శాస్త్రంలో హక్కు ఉన్నప్పటికీ అక్రమమైనట్టి) కొన్ని చర్యలకు దిగుతూ ఉండడంవల్ల యీ కమిటీవారు మిక్కిలి విచారిస్తున్నారు. కనుక, వచ్చే శాసన సభా సమావేశములో బిల్లును ప్రవేశపెట్టి త్వరలో శాసనం అయేటట్లు చూడాలనీ; హోల్ విలేజి ఈనాములకు, రైత్వారీ శిస్తులకు, కూడా సంబంధించిన బిల్లులు ఆ సమావేశములోనే ప్రవేశపెట్టి రైతుల శిస్తు భారాన్ని తగ్గించవలసినదిగాను యీ కమిటీ కోరుచున్నది.

ఋణాల శాసనం

4. ప్రయివేటు ఋణాలను గురించి మెమోరాండం ఒకటి మద్రాసు ప్రభుత్వముచే తయారు చేయబడినదని విని యీ కమిటీవారు తమ సంతసమును తెలియజేయుచు, కాబూలీల అప్పులకుకూడా వర్తించేటట్లు త్వరలో శాసనం ప్రవేశపెట్టవలెనని కోరుచున్నారు.

ల్యాండ్ రెవిన్యూ పరిపాలన

5. మద్రాసు రెవిన్యూ పరిపాలన రివెన్యూబోర్డువారిచే, తమ స్టాండింగు ఆర్డర్ల ప్రకారము, తీర్మానాల ప్రకారము, నడుపబడుతూండడమువల్ల ప్రజలలో అసంతృప్తి వ్యాపించియున్నది కాబట్టి, రైతులు నేడు అనుభవించే యిబ్బందులను తొలగించడానికి ల్యాండు రివెన్యూ పరిపాలనకు సంబంధించిన బిల్లుఒకటి ప్రవేశపెట్టి ప్యాసుచేయించవలెనని ఈకమిటీవారు మద్రాసు ప్రభుత్వాన్ని కోరుచున్నారు. ఈ విషయమై సాకల్యమయిన రిపోర్టు ఒకటి యివ్వడానికి శ్రీ కళా వెంకట్రావు, హెచ్. సీతారామిరెడ్డి, యన్.రంగారెడ్డిగార్లను ఉపసంఘముగా నియమించడమైనది. రిపోర్టు జూలై 31 లోగా అందజేయాలి.

నెలవారీ రిపోర్టులు

6. శాసనసభలకు, స్థానిక సంస్థలకు, ఎన్నుకొనబడిన సభ్యులు తమ తమ నియోజకవర్గాలలో ఏపని లేక ప్రచారము చేసినదీ రిపోర్టులు పంపకపోవడము విచారకరము. మ్యునిసిపల్ కౌన్సిలర్లు నగరకాంగ్రెస్ కమిటీలకు, జిల్లాబోర్డు మెంబర్లు జిల్లా కాంగ్రెసు కమిటీలకు, శాసనసభా సభ్యులు రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తాము చేసిన పనినిగురించి ప్రతినెల రిపోర్టులు పంపించాలి. ఈవిషయమై యిదివరలో వారికి ఎన్ని హెచ్చరికలు, వార్నింగులు ఇచ్చినప్పటికీ ప్రయోజనం కలుగకుండుట విచారకరము. కాబట్టి, పార్లమెంటరీ సబ్ కమిటీవారు యీ విషయములో తగిన చర్య తీసుకోవలసినదిగా యీకమిటీవారు కోరుచున్నారు.

నిబంధనావళిలో మార్పులు

ఈ క్రింది మార్పులు, కాంగ్రెస్ నిబంధనావళిలో గావించాలని సూచించారు.

7. a ప్రతి గ్రామ, పట్టణ, పట్టణ కంపోజిట్, కమిటీలు ప్రాథమిక సభ్యుల రిజిస్టరు ఒకటి ఉంచుకోవాలి.

b ప్రాత కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు కమిటీ కార్యాలయానికివెళ్ళి రిజిస్టరులో సంతకం చేయడంగాని, వేలుముద్ర వేయడముగాని, చేసి సకాలంలో 4 అణాలు రుసుము చెల్లిస్తే కాంగ్రెసు సభ్యులౌతారు.

c ప్రాథమిక సభ్యులు సభ్యత్వం సంపాదించుకొన్న తరువాత ఏ కాంగ్రెసు కమిటీ తమ్ము సభ్యులుగా చేర్చిందో ఆ కమిటీయొక్క కార్యాలయానికి స్వయముగా వెళ్ళి, తమ పేర్లను రిజిస్టరు చేయించుకోవాలి. స్త్రీలు మాత్రం కార్యాలయానికి వెళ్ళ నవసరములేదు. ఇతరుల ద్వారా తమ పేరు రిజిస్టరు చేయించుకొనవచ్చు.

d ఈ విధంగా రిజిస్టరు చేయించుకొన్నవారే ఎన్నికకు అర్హులు. రిజిస్ట్రేషన్ అయాక వారికొక వోటింగు కార్డు యిస్తారు. ఎన్నిక సమయంలో యిట్టి వోటింగు కార్డులు ఉన్నవారికే వోటుచేయడానికి అర్హత ఉంటుంది.

e ఒకసారి సభ్యుడుగా చేసిన ప్రాథమిక కాంగ్రెసు సభ్యుడు ఎల్ల కాలం సభ్యుడుగానే ఉంటాడు. ప్రతి సంవత్సరము మాత్రం సభ్యత్వ రుసుము చెల్లించి, రిజిస్టరు చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ అయాకనే అతనికి వోటు హక్కు ఏర్పడుతుంది.

f అన్ని కాంగ్రెసుకమిటీలకు ఎన్నిక 3 సంవత్సరాలకొకసారి జరగాలి.

g కాంగ్రెసు డెలిగేట్లే రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులు.

h జిల్లా కాంగ్రెసుకమిటీలకు ఎన్నిక ప్రత్యక్షపద్ధతిని జరగాలి (ప్రాథమిక సభ్యు లందరూ వోట్లు యిచ్చి). జిల్లా కాంగ్రెసు కమిటీలు మెజారిటీ వోటింగు పద్ధతి ప్రకారము డెలిగేట్లను ఎన్నుకోవాలి.

i పల్లెటూళ్ళ సీట్లకు, పట్టణాల సీట్లకు మధ్యగల పరిమాణము (రేషియో) యిప్పటిమాదిరిగా 4 : 1 వంతున గాక, 6 : 1 వంతున ఉండాలి.

j అన్ని కాంగ్రెసు కమిటీల సభ్యులు అలవాటుగా ఖద్దరు ధరించేవారై యుండాలి.

k జమీందారులు, అ॥ భా॥ చ॥సం॥వారి ధృవపత్రాలు పొందని ఖద్దరు వ్యాపారస్తులు, స్వదేశీవస్తువులుండగా విదేశ వస్తువులలో వ్యాపారము చేసేవారు, కల్లు— సారాయిలకు లైసెన్సు ఉన్నవారు, యీ వృత్తులతో సంబంధము ఉన్నవారు, ఏ కాంగ్రెసు కమిటీలో గాని, లేక కాంగ్రెసుచే ఎన్నికలు నడుపబడు ఏసంస్థలోగాని, సభ్యులుగా ఉండకూడదు.

l కాంగ్రెసు డెలిగేట్లు కాంగ్రెసు మహాసభకు వెళ్ళకపోతే, రా॥ కాం॥ కమిటీ సభ్యత్వము పోతుంది. ఆ సంవత్సరము యిక రా॥ కాం॥ కమిటీ ఎన్నికలలో పోటీ చేయకూడదు.

m ఏ కాంగ్రెసు కమిటీ సభ్యుడైనా వరుసగా 3 సభలకు హాజరు కాకపోతే, అతడు సభ్యత్వమునుండి తొలగించబడుతాడు. కాని, ముందుగా రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని యెదుట తగిన కారణాలు చూపి, ఆయన వద్ద వ్రాతమూలకమైన అనుమతి పత్రాన్ని పొందవచ్చును.

n ఒక రాష్ట్రమునుంచి డెలిగేట్లుగా వెళ్ళదగ్గ గరిష్ఠ సంఖ్య దేశము యొక్క జనాభాను బట్టి కాకుండా మొత్తము సభ్యుల సంఖ్యను బట్టి నిర్ణయించబడే కోటాపై ఆధారపడి యుండాలి.

o ఒక్కొక్క డెలిగేట్‌ను ఎన్నుకొనవలసిన ప్రాథమిక సభ్యుల కోటా ప్రతి రాష్ట్రంలోనూ సమానంగా ఉండాలి. ఒక్కొక రాష్ట్రానికి వేర్వేరు కోటాలు ఉండకూడదు.

p పైరెండు వేరాలయందలి మార్పులు అంగీకరించబడని పక్షాన, అధ్యక్షుని ఎన్నిక విషయంలో ఈ క్రింది విధానం అవలంబించబడాలి. పోల్ చేయబడిన వోట్ల సంఖ్యను రాష్ట్రంయొక్క వోటర్ల కోటాచే గుణించి, ఒక్కొక్క వోటు ఎన్ని వోట్లతో సమానమో లెక్కకట్టాలి.

శ్వేతపత్రంలో స్వాతంత్ర్యం సున్న

పాలస్టయిన్‌లో ఎవరికీ ఇది సంతృప్తి కల్గించలేదు

బ్రిటిషు ప్రభుత్వం మే 17 వ తేదీన ఒక శ్వేతపత్రం ప్రకటించింది. పాలస్టయిన్ స్వాతంత్ర్యం ఈ శ్వేత పత్రంవల్ల ఎంతవరకు నెరవేరింది? ఈ ప్రకటన ఎవరికి లాభం? యూదులకా? అరబ్బులకా? ఈ ప్రశ్నలన్నిటిని విచారించుదాం, శ్వేతపత్రంలోని ముఖ్యవిషయాలివి.

శ్వేత పత్రిం.

1. పదేండ్లలో పాలస్టయిన్‌కు స్వాతంత్ర్యం:

2 ఆర్థికంగాను, రాజకీయంగాను బ్రిటిషు సామ్రాజ్యంతో ఈ క్రొత్తరాజ్యం సంతృప్తికరమైన సంధి కలిగి ఉంటుంది.

3. ప్రస్తుతమున్న 'మాండేటరీ' పరిపాలన రద్దు చేయడానికి నానాజాతి సమితిని సంప్రదించాలి.

4. అరబ్బులు, యూదులు క్రొత్తరాజ్యంలో తమ జాతులకు రక్షణ గల్గించుకొంటూ పరిపాలనాభారం వహించుతారు.

5. స్వతంత్ర్యం ఏర్పడేముందు పరివర్తనా కాలం ఉంటుంది. ఈకాలంలో పరిపాలనలో ప్రజలకు భాగం ఉంటుంది.

శాంతి నెలకొల్పబడగానే పాలస్టయిన్ వాసులకు ప్రభుత్వ కార్యనిర్వహణను ఇచ్చేందుకోసం క్రమంగా ప్రభుత్వ శాఖలన్నిటిలో ఉద్యోగాలిస్తారు. ఈ పాలస్టయిన్‌వాసుల పరిపాలనకు బ్రిటిషు ప్రభుత్వ సలహాదారులుంటారు. వీరందరూ హైకమీషనర్ (మనకు వైస్రాయిలాంటి వారు) కు లోబడి ఉండాలి. హైకమీషనరుకు సలహాదార్లుగా ఆ యాశాఖల అధిపతులు కార్యనిర్వాహకవర్గ సభ్యులౌతారు. జనాభా ననుసరించి, అరబ్బుల, యూదుల ప్రతినిధులు ఈసలహా సంఘంలో ఉంటారు.

ఈ కార్యనిర్వాహక సభ్యులనే మంత్రులుగా మార్చే విషయాన్ని గురించి తర్వాత ఆలోచింపబడుతుంది.

ప్రస్తుతం ఎన్నికలతోగూడిన శాసనసభల విషయం తలపెట్టదు. ప్రజాభిప్రాయం అలా వృద్ధిపొందితే అవసరమైనట్లు కావించడానికి మాత్రం సమ్మతించుతుంది ఈవిషయంలో.

6. శాంతి నెలకొల్పబడిన 5 ఏండ్లతర్వాత పాలస్టయిన్ ప్రతినిధులూ, ప్రభుత్వ ప్రతినిధులూ కలిసి రౌండ్‌టేబిల్ సమావేశానికి హాజరయి, గతకాలంలో జరిగిన పనిని సింహావలోకనం గావించి, నూతన శాసనం (పాలస్టయిన్ స్వాతంత్ర్యానికి) ఎలా ఉండాలో సూచనలు గావించుతారు.

7. పవిత్రస్థలాల రక్షణ. పాలస్టయిన్‌లో వివిధ మతస్థులకు రక్షణ, మతసంస్థల ఆస్తికి రక్షణ, చేయబడినట్లు ప్రభుత్వము సంతృప్తి పొందాలి. బ్రిటిషు ప్రభుత్వానికి స్ట్రాటిజిక్ పరిస్థితులను పరిష్కరించుకొనేందుకు అవసరమైనవాటికి రక్షణ; పాలస్టయిన్‌లో ఇతరదేశాల హక్కులకు రక్షణ తగినట్లుండాలి.

8. పదేండ్లలో స్వతంత్ర్యంవచ్చే పరిస్థితులను కలిగించుతుంది బ్రిటిషు ప్రభుత్వం. కాని ఇంకా వాయిదా వేయవలసివస్తే, నానాజాతి కోసు, పొరుగు అరబ్బు రాజ్యాలతోను, పాలస్టయిన్‌వారితోను సంప్రదించుతుంది. వాయిదా వేయడం తప్పనిసరి అయితే పైపార్టీల సహకారం తీసుకొంటుంది. వారు ఆశయసిద్ధికి అవసరమైన కార్యక్రమానికి సూచనలు చేయాలి.

9. యూదులసంఖ్య వచ్చే 5 ఏండ్లలో, పాలస్టయిన్ ప్రజలలో మూడవవంతు ఉండేటట్లు గావించబడుతుంది. ఈ సంవత్సరము ఏప్రిల్ నుండి 5 ఏండ్లలోను 75 వేలమందిని మాత్రం యూదులను పాలస్టయిన్ పోనిస్తుంది. ఇప్పుడు 25 వేల మందిని. ప్రతి సంవత్సరము 10 వేలమంది చొప్పున ఈ 5 ఏండ్లలోనూ పోనిస్తారు. ఈ 5 ఏండ్లయాక అరబ్బుల సమ్మతిలేనిదే యూదులను పాలస్టయిన్‌కు రానీయరు.

10. భూములను మార్పుచేసే అధికారం హైకమీషనర్‌కు ఈయబడింది.

11. మెక్‌మహన్ ఉత్తర ప్రత్యుత్తరాలను ఆధారంచేసికొని, అరబ్బులు కోరుతున్న అరబ్బు స్టేట్‌గాని, అరబ్బుల కిచ్చిన వాగ్దానానికి విరుద్ధమయ్యే జ్యూయిష్ స్టేటుగానీ ఏర్పరచరు

12. ఈ ప్రణాళికనంతా నానాజాతి సమితి అంగీకరించాలి. పర్మెనెంట్ మాండేట్ కమీషన్ జూన్‌లో విచారించి దీనిని నానాజాతికి ఇస్తుంది.

గత చరిత్ర

శ్వేతపత్రాన్ని గురించి చర్చించేముందు గత చరిత్ర సంగ్రహముగా చూద్దాం.

నేటి ప్రపంచం

ప్రపంచ యుద్ధానికి పూర్వము పాలస్టయిన్ టర్కీ సామ్రాజ్యము క్రింద ఉండేది. ప్రపంచ యుద్ధములో స్వాతంత్ర్యపిపాసులై యున్న అరబ్బులను రెచ్చగొట్టి,వారి సహకారము సంపాదించుకోడం, తమ వర్తక మార్గాలను మధ్యధరా సముద్రంలో కాపాడుకోడం, బ్రిటిషువారి కవసరమైంది. 1915 లో మెక్‌మహన్–హుస్సేన్‌లకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలో అరబ్బులకు స్వాతంత్ర్య మిస్తామని బ్రిటిషువారు ప్రకటించారు.

మరొకప్రక్క బ్రిటన్ యూదులపెట్టుబడినీ, సహకారాన్నీ పొందింది.యుద్ధములో,యూదులు పాల్గొని బ్రిటిషువారికి సహాయపడ్డారు. 1917లో "బాల్ఫర్" ప్రకటన గావించింది. దీనిలో యూదులకు "నేషనల్ హోం" స్థాపించుతామని చెప్పారు. ఈప్రకటనతో యూదులు సహాయం చేశారు.

యుద్ధానంతరము. ఫ్రెంచివారికి సిరియా' బ్రిటిషువారికి పాలస్టయిన్. ట్రాన్స్ జోర్డానాలు వచ్చినాయి. ఈ రెండు దేశాలకు స్వాతంత్ర్యము ఈయక, స్వతంత్రం సంపాదించుకొనే స్థితి వచ్చేవరకు రక్షణగా పాలస్టయిన్‌కు బ్రిటన్ ఉండాలని. అంటే "బ్రిటిషు మాండేట్" క్రింద పాలస్టయిన్ ఉండాలని నిశ్చయించారు. మాండేటరీ పరిపాలన క్రింద ఉన్న దేశాలపై సూపర్‌వైజు చేయడానికి ఒక "మాండేట్ కమీషను" కూడా జాతి సమితి తరఫున ఏర్పరచారు.

స్వాతంత్ర్యం ఇస్తామన్న వాగ్దానాన్ని భగ్నపరచడమే గాక, అరబ్బులకు, యూదులకు పరస్పర విరుద్ధ వాగ్దానాలు గావించారు. యూదులు పాలస్టయిన్ తమ పవిత్ర భూమియనీ, ప్రపంచంలో తమ కొక దేశం లేకపోవడం వలననే జాతి ద్వేషానికి గురి యయ్యామనీ, పాలస్టయిన్‌ను తమ మాతృదేశంగా చేసుకోవాలనీ తలచారు. బహిరంగంగానూ, రహస్యంగాను ప్రతి సంవత్సరము వేలకొలది పాలస్టయిన్ వచ్చి, వారి భూముల్ని కొని, పరిశ్రమలు పెట్టసాగారు తమ స్వాతంత్ర్యం లేకపోవడానికి, తమ భూములు పోవడానికి యూదులే కారణమని అరబ్బులు భావింపసాగారు. అరబ్బుల, యూదుల మధ్య ద్వేషాన్ని ఆధారంగా తీసుకొని బ్రిటిషువారు తమ పరిపాలన నిర్విఘ్నంగా సాగింప జూచారు.

కాని, స్వాతంత్ర్యప్రియులగు అరబ్బులు ఊరుకోలేదు. అనేకసార్లు తిరగబడ్డారు. అన్నిటిలోకి 1936 వ తిరుగుబాటు పెద్దది. అది ఇంకా కొనసాగుతున్నది, సాయుధులైన అరబ్బుల తిరుగుబాటు నణచడానికి, విమానాలు కూడ ఉపయోగించుతున్నారు.

ఈ మధ్య పాలస్టయిన్ సమస్య పరిష్కరించడానికని సమావేశ పరచిన పాలస్టయిన్ సమావేశం (లండన్) కూడ భగ్నమయింది, కారణం బ్రిటిషువారు హృదయపూర్వకంగా గాక కాలయాపన చెయ్యడానికని గావించిన కృత్రిమ విధానంవల్లే. అరబ్బులు, యూదులు ఒక పరిష్కారానికి (లండన్ పాలస్టయిన్ సమావేశంలో) రాలేకపోయారు కాబట్టి, తామే ఒక పరిష్కారాన్ని సూచిస్తామన్నారు. ఆ పరిష్కార సూచనలే ఇవి.

స్వాతంత్ర్యం సున్న.

పైసూచనలు అరబ్బులకుగాని యూదులకుగాని సంతృప్తి కల్గించవు. కాని ఒక విషయాన్ని తెలియజేస్తాయి. బ్రిటిషు ప్రభుత్వం కొంతవరకు లొంగిందని చెప్పవచ్చు. ఈ లొంగుబాటు, తాత్కాలికంగా రానున్న ప్రపంచ సంగ్రామంలో తప్పించుకోడానికి కావచ్చు. అయినా బ్రిటిషు ప్రభుత్వాన్ని ఈమాత్రపు లొంగుబాటును తీసుకవచ్చింది అరబ్బులు ఎడతెగని సాహసంతో కావించుతున్న పోరాటం. ప్రక్కనున్న అరబ్బురాజ్యాల ఒత్తిడి. ఈ సూచనల వల్ల

1. మొట్టమొదటి సారిగా యూదుల 'నేషనల్ హోం' అంటే. యూదుల రాజ్యాన్ని స్థాపించడంగాదని ఒప్పుకొంది.

2. పదేండ్లకైనా పాలస్టయిన్‌కు (బ్రిటన్ మీద ఆర్థికంగా, రాజకీయంగా ఆధారపడే) స్వాతంత్ర్యం ఇస్తానన్నది.

3. యూదుల దిగుమతి అవధికి నిశ్చయించింది.

ఇవన్నీ సంతోషింపదగిన విషయాలైనా (కొంత వరకు) అపాయకరమైన సూచనలు అనేకంఉన్నాయి.

1. స్వతంత్రత 10 ఏండ్లదాకా పొడిగించడం. ఈవాగ్దానం నమ్మితుంటే. ఇదివరకు వాగ్దానాలలాగానే, యుద్ధంలో తమ అవసరాలు తీరేవరకూ ఆగి, మళ్లా వాగ్దానభంగం కావించవచ్చు. అదీగాక, 1918 నాటికే స్వాతంత్ర్యానికి తగిఉన్న అరబ్బులకు ఇంకా 10 ఏండ్లవరకు పొడిగించవలసిన అవసరం ఏమిటి?

2. రెండవది 5 ఏండ్లవరకూ పాలస్టయిన్ ప్రతినిధులతో హైకమీషనరు పరిపాలన. ప్రస్తుతం హైకమీషనర్ (మన రాజప్రతినిధివలె) ఒకడున్నాడు. ఇతడు తన సలహాదార్లను ఎన్నుకొని పరిపాలిస్తున్నాడు. ఇకముందు, అరబ్బులు, యూదులూ ప్రభుత్వోద్యోగ సలహాదార్లుగా ఉంటారు. 5 ఏండ్లవరకు కాని ఈ సలహాదార్లను ఎన్నుకొనేదెవరు? ఎన్నుకొనేందుకు శాసనసభలు లేవు. అరబ్బులు కోరుచున్న ప్రజాప్రతినిధి పరిషత్తులేదు. అంటే ఈ ప్రతినిధులుకూడ ప్రభుత్వమే ఎన్నుకోవచ్చు అన్నమాట. ఒకవేళ ప్రజలే ఎన్నుకొని పంపినా వీరిసలహాలను త్రోసిపుచ్చడానికి హైకమీషనరుకు అధికారం ఉండనే ఉన్నది.

3. ఇలా 5 ఏండ్లూ గడిచాక అప్పుడు మళ్ళా రౌండుటేబిల్ సమావేశమట! అప్పుడు మాత్రం ఒక పరిష్కారం కుదురుతుందని-బ్రిటిషుప్రభుత్వం కుదర నిస్తుందని-నమ్మక-ఏమిటి? ఇంతా చేస్తే అరబ్బులు, యూదులు, ఒకరి నొకరు కౌగలించుకొని ముద్దిడుకొని, అల్లరి పిల్లకాయలు గాకుండా ఉంటే, అపుడే ఈ ప్రణాళిక కొనసాగుతుంది. అంటే ఏమాత్రం అరబ్బుల, యూదులమధ్య అల్లర్లు బ్రిటన్ రెచ్చగొట్టినా, తాము ఈ ప్రణాళికను ఆచరణలో పెట్టనక్కరలేదు.

4. యూదుల భూముల్ని అమ్మడం పూర్తిగ నిషేధించక, హై కమిషనర్ చేతిలో పెట్టడం.

5. యూదుల్ని ఇంకా 75 వేలమందిని పంపాలన్నారు. ఇప్పటికే లెక్కలు తీస్తే ప్రజలలో మూడవ వంతు లున్నారని అరబ్బుల వాదన.

కాబట్టి బ్రిటిషు ప్రణాళిక అరబ్బులకు పూర్ణ స్వాతంత్ర్యం ఈయకపోవడమేగాక, మరొక ద్రోహం చేయడానికి అవకాశ మిస్తున్నది. బ్రిటన్‌మీద ఆధారపడటానికి, బ్రిటన్‌అధికారం పోగొట్టుకొనకుండా, అవసరమయితే మరింత ఈ నామమాత్ర బూటక స్వాతంత్ర్యం కూడా వాయిదా వేయడానికి అవకాశం ఉంది. నానాజాతి సమితిగాని. మాండేటరీ కమీషన్ గాని బ్రిటన్‌ను ధిక్కరించదుగదా! పోతే అరబ్బుల సహకారం ఏ వక్రిబే నాషషిబీవంటి మితవాదులనో ఒప్పించి, సహకారం లభించిందని చెప్పవచ్చు.

అసమ్మతి

దీనికి ఈజిప్టు, ఇరాక్ ప్రభుత్వాలు అసమ్మతి చూపాయి. పాలస్టయిన్‌లో నాషషిబీ పార్టీ తప్ప అరబ్బులంతా అసమ్మతి చూపుతున్నారు.

ఇక యూదుల ఆగ్రహానికి అంతే లేదు, 1500 మంది యూదులు టెల్‌ఎవివ్‌లో ప్రభుత్వ కార్యాలయాలపై దాడివెడలారు. నిప్పుపెట్టారు. జెరూసలంలో బాంబులు ప్రేలాయి. శ్వేతపత్రాన్ని మూడు భాషలలో రేడియోద్వారా వినిపింపనిశ్చయించుకొంటే. బ్రాడ్‌కాస్టు స్టూడియోలకు

ట్రాన్స్‌మిషన్ స్టేషనులకు మధ్య తీగెలు నరికివేశారు అరబ్బులు. యూదులు జనరల్ స్ట్రయికు చేశారు.

కామన్సుసభ చర్చలలో ప్రభుత్వానికి వ్యతిరేకత హెచ్చింది. ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిలో చాలమంది యూదుల కన్యాయం జరుగుతున్నదని, లేబర్‌పార్టీకూడా యూదుల పక్షాన్నే వహించుతూ రావడం మరింత విషాదకరం

బూటకపు వాగ్దానాలద్వారా, హైకమీషనర్ అధికారానికి అరబ్బులను, యూదులను దాసులుగా చేసే, ఈ ప్రభుత్వ సూచనలు స్వతంత్రతను తేలేవని గ్రహించాలి. స్వాతంత్ర్య ప్రియులంతా, అరబ్బు స్వాతంత్ర్య పోరాటాన్ని, బలపరచాలి.

ఆంగ్లో - సోవియట్ సంప్రదింపులు

రెండునెలలనుంచి సాగుతున్న సంభాషణల ఫలితాలు ఇంకా తేలలేదు. కాని త్వరలోనే ఒడంబడికకు వస్తాయని పత్రికలన్నీ వ్రాస్తున్నాయి.

బ్రిటను, ఫ్రాంసు, సోవియటుల ఒడంబడికలనుగురించి మీ అభిప్రాయం ఏమిటని, తూర్పు యూరపుదేశాలను బ్రిటను అడిగిందట. దీనికి రుమేనియా పోలండులు ఇచ్చిన జవాబును గూర్చి ఒక ప్రకటన వెలువడింది. "పూర్వము సోవియటు దాడి సల్పుతుందను వంకతో, పోలండ్–రుమేనియాలు ఒక ఒడంబడిక గావించుకొన్నాయి. ఆ ఒడంబడికను ఇంకా కొనసాగించుతూ మరొక సంధి చేసుకొన్నవనీ. ప్రస్తుతము సోవియట్, బ్రిటన్, ఫ్రాంసులు గావించుకొనే సంధి, జర్మనీకి వ్యతిరేకముగా ఉండరాదనీ చెప్పాయట." కాని ఈ వార్త అబద్ధము అంటూ మరుచటిదినమే వార్త వచ్చింది. ఇలాంటి వదంతికి కొంత కారణం లేకపోలేదు, ఈరెండు దేశాలు ఫేసిస్టు అనుకూల దేశాలు. అయినా జర్మన్ల ఫేసిజంతో ఐక్యం గావడానికి ఇష్టం లేదు. (పూర్వం డాల్ఫస్, షూష్నిగ్‌ల వలె) ఇపుడు జర్మనీ భయంవల్ల, బ్రిటన్ ఎలా చెబితే అలా నడుచుకొంటా యనడానికి సందేహము లేదు మరొక వార్త, ఈ మూడు దేశాల సంధికి రుమేనియా పోలండులు అంగీకరించినవని, రుమేనియా సోవియటు సైన్యాలను కూడ తన దేశములో యుద్ధ సమయములో రానివ్వడానికి ఒక సంధి సోవియటుతో చేసుకుంటుందని అనధికార రీత్యా వార్తలు వస్తున్నాయి. కాబట్టి, జర్మనీ దాడి సరికట్టడానికి ఈరెండు దేశాలకు తప్పనిసరి అయిందన్న మాట.

సోవియట్‌తో సంధి త్వరలో కుదురుతుందని ఛాంబర్లేను ప్రకటించాడు. సోవియట్‌కు బ్రిటన్ లొంగిపోయిందని నాజీ పత్రికలు ఆగ్రహాన్ని వెల్లడించుతున్నాయి. అవసరమయితే స్పెయిన్, జపానులతో మిలటరీ సంధి గావించుకొంటామని కూడా జర్మనులు బెదరించుతున్నారు. కాని ఈ బెదరింపులకు జవాబుగా తాము గావించే సంప్రదింపులు ఆత్మరక్షణార్థమే గాని ఇతరులపై బడటానికికాదని బ్రిటను ఫ్రాంసులు ప్రకటించాయి.

సోవియటు బ్రిటిషు సంప్రదింపులు ఎలా ఉంటాయి? అధికారరీత్యా ప్రకటన వెలువడలేదు. బ్రిటిషు సూచనలు మాస్కోకు పంపబడినాయి. ఒక ఫ్రెంచి పత్రిక జినీవా విలేఖరి సూచనలు ఇలా ఉంటాయని ప్రకటించాడు.

1. మూడుదేశాలలో ఏదేశం దాడికి గురికి ఆయినా పరస్పర సహాయం,

2. బ్రిటన్, ఫ్రాంసులు, పోలండ్ రుమేనియాలకు హామీ ఇచ్చినట్లే, సోవియట్ కూడా హామీ ఈయడం

3. బ్రిటన్, రుమేనియా పోలండులతో సంప్రదించి, ఎలాంటి హామీ వాటికివ్వాలో నిర్ణయిస్తుంది,

4. తమ సహాయాన్ని అమలు జరుపడం వలన సోవియట్ దాడికి గురియైతే ఫ్రాంసు బ్రిటనులు, సోవియటుకు సహాయంచేస్తాయి.

ఈసూచనల ప్రకారంకూడ బాల్టిక్ దేశాల రక్షణలేదు.

రూటర్ విలేఖరి మరికొన్ని విషయాలు తెల్పుచున్నాడు. అతనికి తెలిసిన ప్రకారము ఈ సూచనలు

1. యూరప్‌లో మూడుదేశాల యొక్క ఏభాగాన్నిగాని శత్రువులుకొడితే, పరస్పర సహాయం చేసుకోడం. ఒడంబడిక వ్రాసికొనే ముందు, పైభావాలు తెలియజేసే ఒక ప్రకటన ఈ మూడుదేశాలు కావిస్తాయి.

2. ఈ మూడు దేశాలు హామీ యిచ్చిన దేశాలపై ఇతరులు దాడి సల్పినపుడు, ఈ మూడు దేశాలు సంప్రదించి, కార్యాచరణకు పూనుకోవడం ఏదైనా దేశం దాడికి గురియైనపుడు పైనుంచి సహాయం వచ్చేదాకా, లొంగిపోకుండా దాడిని ఎదుర్కోవాలి.

3. విమానబలం, నౌకాబలం, సైనికబలం సరిగా సహకారంతో పనిచేయడానికిగాను ఈ మూడుదేశాల మిలిటరీ అధికారులమధ్య సంప్రదింపులు జరగాలి.

అంగ్లో-ఫ్రెంచి సూచనలు మాస్కోలో పరిశీలించుతున్నారు. దానినిగురించి లండన్ టైమ్సు పత్రిక ఇలా వ్రాసింది. దాని ప్రకారం సంధి ఇలా ఉంటుంది.

1. దాడికి గురియైతే ఆత్మరక్షణకోసం మూడు దేశాలు సహకారం చేసికొంటాయి.

2. యూరప్‌లో ఇతరదేశాలకు సహాయం చేసే వాగ్దానాన్ని అమలు జరుపుటలో ఏదైనా దేశం యుద్ధానికి గురియైతే వెంటనే మూడు దేశాలు అన్యోన్య సహకారం చేసుకొంటాయి.

3. దాడి జరిగే సూచన యున్నపుడుగాని. జరుగునపుడు గాని, ఎలాంటి కార్యాచరణ కావాలో మూడు దేశాలు సంప్రదించుతాయి

మొత్తంమీద సోవియట్ కోరినంత సంతృప్తికరంగా లేకపోయినా, ఫేసిస్టులను ధిక్కరించాలనే భావం ఏర్పడింది. సోవియట్ సైనికాధికారియగు వార్షిలావ్‌ను, బ్రిటిషు సైనిక ప్రదర్శనాలకు ఆహ్వానించుతారనికూడా ఒక వార్త.

అంగ్లో-సోవియటు ఒడంబడిక పూర్తికాగానే ఫ్రాంకో-టర్కిష్ (ఫ్రాంసు-టర్కీ) సంప్రదింపులు పూర్తి అయి ఒక ఒడంబడికకు వస్తారనీ తెలుస్తుంది. ఈ రెండు ఒడంబడికలయాక బ్రిటన్ ఒక శాంతి సభను పిలచి ఇటలీ, జర్మనీలను పిలుస్తుందని ఒక పారిస్ వార్త. కాని, ఇది అధికార రీత్యా ప్రకటింపబడలేదు, ఒకవేళ ఇది నిజమయితే, జర్మనీ. ఇటలీలను బెదరించడానికే జరగవచ్చు.

సవరణ

3 వ పేజీ 2వ కాలమ్ నాల్గవ పంక్తిలో కొన్ని ప్రతులలో, "కల్గియుండ్రిరన్న మాట" అని అచ్చుపడింది. దీనికి బదులు, "కల్గియుండ్రన్న మాట" అని ఉండాలి.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్

పై యూనియన్‌యొక్క జనరల్ కౌన్సిల్ బెజవాడ ప్రెస్‌వర్కర్సు యూనియన్ ఆఫీసులో 28-5-39 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కామ్రేడ్ ఇల్లూరి శాతయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమై, యీ క్రింది తీర్మానములు ఆమోదించెను.

1. భారత కేంద్ర ప్రభుత్వము హిందూదేశమున కంతకూ ఒకేరకపు కార్మికవిధానం ఉంచుటకు అన్నిరాష్ట్రములకు కార్మిక శాఖ మంత్రులను సమావేశ పరచాలని ఉద్దేశించి కార్మిక శాఖామంత్రులకు ఆహ్వానములు పంపినట్లు తెలియుచున్నది కేంద్ర ప్రభుత్వం కాంగ్రెసు మంత్రివర్గములను కూడా కార్మికులకు ప్రతికూలమగు కార్మిక విధానమునకు అంగీకరించునట్లుచేసి, కార్మిక వర్గమును కాంగ్రెసు సంస్థనుండి చీలదీసి, కార్మికుల హక్కులను భంగపరచి, జాతీయైక్యతను ఛేదించుటకు ప్రయత్నించుచున్నట్లు అగపడుచున్నది. ఇందుకు బొంబాయి మంత్రివర్గపు కార్మిక విధానం కూడ కేంద్ర ప్రభుత్వపు ఉద్దేశము నెరవేరుటకు వినియోగపడుచున్నటి కాన, అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఎన్నికలయందు గావించిన తీర్మానాల ననుసరించి, లేబరు సబ్‌కమిటీ సూచించిన విధానం ప్రకారము, శాసనములు కాంగ్రెసు మంత్రులు చేయునట్లు ఒత్తిడికల్గించి, కేంద్ర ప్రభుత్వము జరుపనున్న సమావేశమునందుకూడ యీ విధానమును బలపరచునట్లు చేయవలెనని కోరుచున్నాము.

2. ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ తృతీయ మహాసభ తీర్మానము ననుసరించి డిమిట్రాఫ్ జన్మ దినోత్సవం "ప్రెస్ వర్కర్సు డే"గా ఆంధ్రరాష్ట్రమంతటా జరుపవలెను గాన, జూన్ 18 వ తేదీ (డిమిట్రాఫ్ పుట్టిన దినం) ప్రదర్శనాలు. సభలు జరిపి ప్రెస్‌వర్కర్సు కనీసపు కోర్కెలను బలపరచవలెనని స్థానిక సంఘములను కోరుచున్నాము.

3. సుమారు 50 రోజులు ఐకమత్యముతో సమ్మెచేసి, జయమొందిన తెనాలి లక్ష్మీప్రెస్ కార్మికులను అభినందించు చున్నాము.

4. నెల్లిక్కుప్పం రాణీపేట, పంచవార ఫ్యాక్టరీలలో సమ్మెను ప్రారంభించి, రాజాజీ సలహాపై తిరిగి పనులకు వెళ్ళిన ప్యారీకంపెనీ కార్మికులను యజమాని శిక్షించుచూ కొందరిని పనిలో ప్రవేశ పెట్టుకొనకుండుటను నిరశించుచూ; సమ్మెను సాగించుచున్న సామర్లకోట పనివారలను అభినందించుచూ; ప్యారీ కంపెనీ కార్మికుల కోర్కెలను గురించి విచారణ చేయుటకు ఒక కమిటీని నియమించవలసినదని మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నాము.

5 లక్కరాజు వెంకటావుగారు తమ అధ్యక్షస్థానమునకు యిచ్చిన రాజీనామాను ఉపసంహరించుకొనమని కోరు

ఇప్పటివరకు స్థానికసంఘములు నెరవేర్చిన కార్యక్రమమును గూర్చి కార్యదర్శి విపులమైన రిపోర్టు యివ్వగా ఆమోదించబడెను.

నవశక్తి

పార్టీ సభ్యులు ముఖ్యంగా గమనించాలి

	మే నెల కోటా	చేర్పించినది.
విశాఖపట్టణం	10	0
తూ. గోదావరి	30	6
ప. గోదావరి	30	8
కృష్ణా జిల్లా	50	18
గుంటూరు	30	5
నెల్లూరు	25	5
రాయలసీమ	10	4
చిత్తూరు	5	2
కర్నూలు	5	1
ఇతర స్థలాలు	15	2
	200	51

* * *

ఈ నెలలో 51 చందాదార్లనే చేర్పించారు. **పార్టీసభ్యులు తమ విధిని నిర్వర్తించడం లేదు.** పత్రిక పరిస్థితులందరు సభ్యులు ఎరిగినదే. పార్టీసభ్యులు తమ విధిని నిర్వర్తిస్తేనే, పత్రికను మరింత అభివృద్ధి చేయగలం. ఇది గమనించ కోరతాం. — సంపాదక వర్గం.

* *

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్ధ సంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

బర్మా రేట్లు

సంవత్సర చందా	రు 5—0—0
విడి ప్రతి	0—1—6

* * *

నిర్మాణ సమస్యలు

ఫెడరేషన్‌కు వ్యతిరేకంగా పోరాటము సాగించడానికి దేశములో సన్నాహాలు జరుగుతున్న సమయములో నిర్మాణావశ్యకతనుగూర్చి ప్రత్యేకముగా తెలుపనవసరములేదు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారిచే ప్రకటించబడిన ఈ పుస్తకము, స్వాతంత్ర్య యోధులకు ఈ నిర్మాణ సమస్యను పరిష్కరించడానికి అనేక సూచనల నిస్తుంది. వెల అణా. వెంటనే నవశక్తి [illegible] వ్రాయండి.

వివిధ రాష్ట్రాలలో రైతు సత్యాగ్రహాలు

ఏప్రిల్ 27 వ తేదీని మధ్యపరగణాలలో ఉమ్రేర్ తాలూకా రైతుమహాసభ మంధా గ్రామంలో సమావేశమయి, ప్రభుత్వానికి రైతులు చెల్లించవలసిన పన్నులు: జమీందారీ రైతులు జమీందార్లకు చెల్లించవలసిన మగతాః ప్రభుత్వం రైతులకిచ్చిన "తక్కావీ అప్పులు" ప్రభుత్వానికి చెల్లించవలసిన యితర బాకీలు—యివి వసూలుచేయడములో జరిగే అనేక నిర్బంధవిధానాలను వెంటనే ప్రభుత్వము నిర్మూలించవలసిందనీ: రైతుల్ని జమీందార్లు వారివారి భూములనుండి వెళ్ళగొట్టకుండా తగిన రక్షణ ఇవ్వవలసిందనీ కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరుతూ తీర్మానాలు చేయబడ్డాయి. ప్రభుత్వము యెట్టి చర్య తీసుకొనకపోతే, మే 22 వ తేదీనుండి రైతులు సత్యాగ్రహం ప్రారంభిస్తారనికూడా తీర్మానించబడింది.

ఈతీర్మానికి జవాబుగా ప్రభుత్వము ప్రకటన ఒకటి చేసింది. ఈ సంవత్సరము ప్రభుత్వానికి రావలసిన రూ॥ 95,000 లలో రూ॥ 50,000 ల పన్నుకు సస్పెన్షన్లు యివ్వబడినవనీ; పాత బాకీలలో రూ॥ 4,464 లు కొట్టివేయబడ్డవనీ; జమీందార్లు రైతుల్ని భూములనుండి వెళ్ళగొట్టే విషయములో ప్రస్తుతపు న్యాయశాస్త్ర నిబంధనలవల్ల ప్రభుత్వము ఏమీ చేయజాలదనీ: కొత్త ట్యాండ్ రెవిన్యూచట్టము ప్రవేశపెట్టడానికి పూనుకొనగలదనీ—ఆ ప్రకటనలో ఉంది.

ఈ ప్రభుత్వ ప్రకటన రైతులకే విధంగానూ సంతృప్తికరంగా లేకపోవడమువల్ల 22 వ తేదీని ఉమ్రేర్ తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడయిన జి. యల్. తంబేకర్‌గారి నాయకత్వాన్ని అయిదుగురు ఊరేగింపుగావెళ్ళి తాలూకా యెదుట పికెటింగుచేస్తూ సత్యాగ్రహం ప్రారంభించారు. అనేకమంది పురజనులు రైతుల కోర్కెలు తెలుసుకొని సానుభూతిని ప్రకటించారు. కాని, 25 వ తేదీని 6 గురు పురుష సత్యాగ్రహుల్ని, 5 గురు స్త్రీ సత్యాగ్రహుల్ని (శిశువులతో సహా) పోలీసులు ఎరస్టు చేశారు.

సరిహద్దు

సరిహద్దు రాష్ట్రములో, ఛర్సద్దా అనే జిల్లా ఉంది. ఆ జిల్లాలో ముప్తియాబాదు గ్రామస్థులైన రైతులకూ జమీందారుకూ తగాదా యేర్పడింది. రైతుల భూమిని జమీందారు అన్యాయంగాను, దౌర్జన్యంగాను స్వాధీనం చేసుకొని, రైతుల్ని వెళ్ళగొట్టడానికి పోలీసుల సహాయము కోరాడు. పోలీసులువచ్చి రైతుల్ని బలవంతముగా తోసివేశారు. ఈ సంఘర్షణలో, సరిహద్దు రాష్ట్ర ప్రధాన మంత్రి ఖాన్‌సాహెబుగారి కుమారుడు ఒబీదుల్లాగారు పోలీసుల్ని ఆటంకపరచారనే ఆరోపణపై ఈ నెల 20 వ తేదీని ఎరస్టు చేయబడ్డారు. వీరితోబాటు యింకా కొందరు ఎర్ర చొక్కాల వాలంటీర్లనుకూడా పోలీసులు ఎరస్టు చేశారు.

కాని, ముప్తియాబాదు రైతులు నిరుత్సాహము చెందక, 29 మంది చొప్పున జట్లుగావెళ్ళి సత్యాగ్రహం చేస్తున్నారు. ఇంతవరకూ 200 మంది సత్యాగ్రహులు ఎరస్టు చేయబడ్డారు. రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశమై, ఒబీదుల్లాగారు సత్యాగ్రహానికి నాయకత్వం వహించడం తప్పు అనీ, అందుకై ఆయన రాష్ట్ర కాంగ్రెసు కమిటీలోను, ఏ యితర కాంగ్రెసు కమిటీలలోను, సభ్యుడుగా ఉండడానికి తగడనీ తీర్మానించింది. జైలులో ఉన్న ఒబీదుల్లాగారి వద్దకు యీ తీర్మానాన్ని తీసుకువెళ్ళి, చూపించారు. ఒబీదుల్లాగారు సరిహద్దు రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి సహాయ కార్యదర్శి.

పంజాబులో 1500 ఎరస్టులు

పంజాబులో కాంగ్రెసు ప్రతికూల మంత్రివర్గము అధికారములో ఉండడమువల్ల అక్కడి రైతు ఉద్యమాన్ని అణచడానికి నిర్బంధవిధానము ఇంకా యెక్కువగా ఉంది. లాహోరులో ఉన్న శాసనసభా భవనము ఎదుటకు రైతులు ఊరేగింపుగా వెళ్ళడాన్ని నిషేధిస్తూ 4 నెలల క్రితమే 144 వ సెక్షన్ జారీ చేశారు. దాన్ని ధిక్కరిస్తూ ఇప్పటికి సుమారు 1500 మంది రైతులు సత్యాగ్రహంచేసి జైళ్ళకువెళ్ళారు. వారిలో 200 మంది స్త్రీలు కూడా. మే 7 వ తేదీని సమావేశమైన జనరల్ బాడీ సభలో, యీ సమస్యను రాష్ట్రసమస్యగా చేయాలని తీర్మానించబడింది. తీర్మానానుసారము ప్రతిజిల్లాలోను ఉపసంఘాలు, సత్యాగ్రహ కమిటీలు, స్థాపించబడ్డాయి. రైతుల 21 కనీసపు కోర్కెలు తెలియజేస్తూ పత్రిక ఒకటి ప్రకటించబడింది. లాహోరు రైతు సత్యాగ్రహులయెడ సానుభూతిని ప్రకటిస్తూ జూన్ 4వ తేదీని పంజాబు అంతటా కాంగ్రెసువాదులు బహిరంగ సభలు జరిపి తీర్మానాలు ప్యాసు చేయవలసినదిగా పంజాబు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ సోహన్‌సింగు జోష్ సర్క్యులర్లు పంపాడు. రాష్ట్రకాంగ్రెసు వర్కింగుకమిటీ సత్యాగ్రహుల యెడ సానుభూతిని ప్రకటిస్తూ తీర్మానము ఇదివరకే ఆమోదించింది.

బెజవాడ ప్రెస్‌వర్కర్సు యూనియన్

పై యూనియన్ యొక్క సాంవత్సరిక మహాసభ 28 వతేదీని బెజవాడ రామమోహన్ లైబ్రరీలో కామ్రేడ్ యిల్లూరి తాతయ్యగారి అధ్యక్షత క్రింద జరిగెను. కార్యదర్శి చదివిన రిపోర్టులో, ఆంధ్రవాణి ప్రెస్, కన్యకా ప్రెస్, స్వరాజ్య ప్రెస్, కామేశ్వర్ అండ్ కో. లలో జరిగిన సమ్మెలను ఏవిధంగా జయప్రదం అయేటట్లు చూచిందో, కామేశ్వర్ అండ్ కో. సమ్మె సందర్భంలో జరిపిన జనరల్ స్ట్రయిక్ (13-7-38) దిగ్విజయంగా సాగడంవల్ల ప్రభుత్వం ఒక కమిటీని నియమించిన విషయము. మొదలైన వివరాలుగలవు. జనరల్ స్ట్రయిక్ తరువాత కార్మికుల కనీసపు కోర్కెల విషయంలో తగిన ఆందోళన చేయకపోవుట లోపం అని కార్యదర్శి పలికినాడు. 100 కి 80 మంది చొప్పున కార్మికులు యూనియన్‌లో సభ్యులు.

తరువాత ప్రెస్‌వర్కర్ల కనీసపు కోర్కెలను గురించి సభాధ్యక్షుడు విపులంగా ఉపన్యసించెను.

పనివారలకు రోజురోజు కష్టాలను గురించి ముఖ్యముగా ఆదివారం పండుగ దినాలకు ప్రెస్సులు నాగాచేసినయెడల నెలవుదినాల జీతము మినహాయించకూడదనీ, రోజుకు 8 గంటలపని. సంవత్సరములో 15 రోజులు క్యాజువల్ లీవు, 7 వ తేదీలోపు జీతాలు, కావాలని యూనియన్ తీవ్రముగా కృషి చెయ్యాలని కోరుచూ తీర్మానించబడెను జూన్ నెలాఖరులోగా కేంద్ర వాలంటీర్ దళమును యేర్పాటుచేయవలెననీ, మద్రాసు ప్రెస్‌యూనియన్ కాంగ్రెసువారి మెమోరాండం ననుసరించి మద్రాసు ప్రభుత్వం కార్మికశాసనము చేయవలెననీ, సామర్లకోట కార్మికుల సమ్మెను పరిష్కరించుటకు విచారణ కమిటీని నియమించాలనీ. తీర్మానించబడెను.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ

పైపార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశము జూన్ 5 వ తేదీ సోమవారం ఉదయం బెజవాడలో పార్టీ ఆఫీసందు జరుగును. చాల ముఖ్యమగు విషయములు చర్చించ బడును గాన కార్యనిర్వాహకవర్గ సభ్యులందరు తప్పక హాజరుకావలెనని కోరుచున్నాను. దూరప్రదేశముల నుండి వచ్చువారు డబ్బు ఖర్చునకు వెరచిరాకుండ మానవద్దు. అట్టివారికి రాకపోక ఖర్చులు పార్టీయే భరించును.

ఇట్లు.
పుచ్చలపల్లి సుందరయ్య.
కార్యదర్శి.

వివాహ కట్నాలు.

'నవశక్తి'కి దయతోపంపిన ఈ క్రిందతెలుపబడిన వివాహ కట్నాలు అందాయి. వారందరికి మా కృతజ్ఞతాభివందనములు సమర్పించుచున్నాము.

—సంపాదక వర్గం.

శ్రీమతి పై. కమలాంబగారు	భోనేపూడి	10—0—0
ఒక మిత్రుడు (భీమవరంతాలూకా కాంగ్రెసుసంఘ కార్యదర్శి ద్వారా)		30—0—0
కామ్రేడ్ అప్పిరెడ్డిగారు	తేలప్రోలు	15—0—0
శ్రీ నీరుకొండ రామారావుగారు	రాజమండ్రి	8—0—0
శ్రీ కలిదిండి వెంకటనరసింహ రాజుగారు	పొలమూరు	4—0—0
శ్రీ అల్లూరి రాఘవరాజు (లంకలకోడేరు) పెన్మెత్స సత్యనారాయణరాజు (రామచంద్రపురం)గార్లు		20—0—0
శ్రీ వ్యాసపావయ్యగారు	బెజవాడ	51—0—0
		138—0—0

* * *

ప॥ గో॥ జిల్లా కాం॥ సోషలిస్టుపార్టీ.

పై పార్టీ కార్యవర్గసమావేశం 16-5-39 వ తేదీని పేరేటి వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమై యీ క్రింది తీర్మానము లామోదించెను:

1. కామ్రేడ్ పుచ్చలపల్లి గోవిందమ్మగారి అకాలమరణమునకు యీ సభవారు తమ విచారమును తెలియజేయుచున్నారు.

2. అబ్దుల్ మజీద్ ఖాన్ (జిల్లాబోర్డు సభ్యులు) గారు యిదివరకు శిక్షణకు వ్యతిరేకముగా ప్రవర్తించినందున సస్పెండులో యుంచి తిరిగి తాలూకా కాంగ్రెస్ కమిటీ ఎన్నికలో పార్టీ నిర్ణయమునకు వ్యతిరేకముగా పోటీ చేసినందున పార్టీనుండి తొలగించబడెను.

గ్రంథ స్వీకారం

1. దనతరఙ్గిణి
రచయిత: ఎ. నరసింహంగుప్త, బి. కాం
2. కమాల్‌పాషా జీవితము (2 భాగాలు)
రచయిత: ఖండవల్లి బాలేందు శేఖరము బి. ఏ. (ఆనర్సు)
3. కమ్యూనిస్టులు : కాంగ్రెస్
రచయిత: "తాంతియా"
4. భారత స్వాతంత్ర్య పోరాటం
రచయిత: ప్రతాప రామసుబ్బయ్య
5. ఆడమళయాళం
రచయితలు: గోపీచంద్. క్రిష్ణారావు. సుబ్బారావు.
6. హిందూదేశము రాజకీయాలు
రచయిత: కామ్రేడ్ కామేశ్వరశాస్త్రి

★ కథ

క్షమార్పణ

కామ్రేడ్ కొసరాజు శేషయ్య

పూజా సెలవులకు ప్రసాదరావు యింటికి వస్తున్నాడు. రైలువేళకు ముందే జానికమ్మ నాయుడుగార్ని తొందరపెట్టి స్టేషనుకు పంపించింది. ఇల్లు వాకిలి శుభ్రంచేసి ప్రసాదరావు వేసిన క్రోటన్లు, పూల మొక్కలు బాగు చేయించి కుదుళ్ళలో నీరుపోయించింది అతనికి ప్రియమైన కుక్కను తెల్లగాకడిగి మెడలో పట్టెడ తగిలించింది. రైలు ప్రయాణపు బడలికతో రానున్న ప్రసాదరావు స్నానానికి కావలసిన యేర్పాట్లుచేసి వాకిట్లో నిరీక్షిస్తూనిలుచుంది. కుక్క హుషారుగా గంతులు వేస్తోంది. బజారులో వచ్చే పోయేవారిని జానికమ్మ పిలిచి 'అబ్బాయి రైలు దిగివచ్చే వేళ కాలే' అని అడుగుతూంది.

జానికమ్మగారికి వయస్సు యాభైకి పైగా వుంటాయి. దొడ్డ శరీరం, చామనచాయరంగు. తల యింకా పూర్తిగా తెల్లబడలేదు. వీరాస్వామినాయుడుగారు 30 సంవత్సరములు సర్వీసు చేసి రెవిన్యూ ఇనెస్పెక్టరు పదవివరకు వచ్చి ప్రస్తుతం పెన్షను తీసుకొంటున్నారు. ప్రసాదరావువారి యేకైక సంతానం. కలకత్తాలో బి. యస్. సి. చదువుతున్నాడు. స్టేషనుకు వెళ్ళిన నాయుడుగారొక్కరే తిరిగి రావడం చూచి జానికమ్మగారు నిరుత్సాహంతో లోపలికి పోయింది. నాయుడుగారు వస్తూనే అబ్బాయి యీ బండిలో రాలేదన్నారు. జానికమ్మ ప్రసాదరావు వ్రాసిన జాబును నాయుడుగారికిచ్చి మళ్ళీ ఒకసారి సరిగా చదివిచూడండి అంది. నాయుడుగారు కళ్ళకు అద్దాలు తగిలించుకొని జాబు రెండు చదివి "అవును సోమవారం అక్కడ బయలుదేరి బుధవారం ఉదయమే యింటికి వస్తానని స్పష్టంగా వ్రాసాడు. ఒకవేళ మధ్యలో యెక్కడనైనా ఆగాడేమో" అన్నారు.

జానికమ్మగారు గడపలో కూచుని ఆలోచిస్తూ "సోమవారం ప్రయాణం తూర్పుకు వారశూల, ఆవేళ అమావాస్య కూడాను. ప్రయాణానికి చెడురోజు. ఒకవేళ ఆరోజు బయలుదేరలేదేమో! నాకు ముందుగా తెలిస్తే ఆ రోజున బయలుదేరవద్దని వ్రాయించేదాన్ని. అయినా యీ కాలపు కుర్రవాళ్ళకు వారం, వర్జాలతో లెఖ్ఖ లేదు." అంది.

ఆరోజు టపాలో వుత్తరం వస్తుందేమోనని చూచారు, రెండు, మూడు, నాలుగు దినాలు గడిచేయి కాని ఒక్కజాబుకూడా రాలేదు. నాయుడుగారు ఒకటి, రెండు జాబులు వ్రాశారు. వారంరోజులు గడిచేయి. ప్రత్యుత్తరమేలేదు. నాయుడుగారు ఒక టెలిగ్రాము, జానికమ్మగారు రెండు అర్జంటు టెలిగ్రాములు యిప్పించేరు. జవాబులేదు. జానికమ్మగారు ఆందోళన పడసాగి జాబులకొరకు స్వయంగా పోస్టాఫీసుకు పోయేది. దారిలో యెవరైనా విద్యార్థి లగుపిస్తే 'యిదిగో అబ్బాయి నీవు కలకత్తాలోనేనా చదివేది. మా ప్రసాదరావు నెరుగుదువా' అని అడుగుతూ వుండేది.

నాయుడుగారికి కూడా విచారం లేకపోలేదు. పైకి ధైర్యముగావుండి జానికమ్మగారిని విచారపడవద్దని మందలించు తున్నప్పటికి ఆయన కూడా లోలోన చాల దుఃఖించేవారు. ఒంటరిగా వున్నపుడు "ఓ పాండురంగ ప్రభూ! నా బిడ్డను కాపాడు. వాడు సుఖంగా యిల్లుచేరేట్టు జూడు" అని ప్రార్థనలు చేసేవాడు. ప్రసాదరావురాగానే దుర్గకు మొక్కుబడులు చెల్లిస్తాననీ, వెంకటేశ్వర్లును సేవించడానికి తిరుపతి కొండకు వస్తామని జానికమ్మగారు ముడుపులుకట్టి దణ్ణాలు పెట్టింది.

దాదాపు నెల కావచ్చినా ప్రసాదరావుజాడ యేమీ తెలియలేదు. రెండుమైళ్ల దూరంలో కలకత్తా విద్యార్థి ఒకడు సెలవులకు యింటికి వచ్చేడని తెలిసి జానికమ్మగారు బండి చేయించుకొని వెళ్లింది. అతన్ని కలసికొని యీవిధముగా అడిగిందామె. "నాయనా, మాప్రసాదరావు రాలేదేమి. వాడి నెరుగవూ? వాడూ కలకత్తాలోనే చదువుతూన్నాడు. యెర్రగా బక్కపలచగా వుంటాడు, సన్నని ముక్కు, నొక్కు వెంట్రుకలక్రాపు, యెప్పుడూ లాగూలే తొడుగుతాడు, యిదిగో చూడు యింతయెత్తు వుంటాడు" అని తనచేయి పైకి యెత్తి చూపెట్టింది. అతనికి ఆనవాళ్లేమీ గుర్తురాక, యేమి చదువుతున్నాడు, యే కాలేజీలో చదువుతూన్నాడు అని అడిగితే అదేదో బి. యస్. సి. అట అని చెప్పి ప్రసాదరావు వ్రాసిన జాబు అతని చేతికిచ్చింది. ఆవిద్యార్థి ఆజాబు చదివి ఆలోచిస్తూ కలకత్తాలో విద్యార్థులు చాలమంది వున్నారని ప్రసాదరావును గురించి తనకేమి తెలియదని చెప్పేడు.

జానికమ్మగారు తిరిగి యింటికి వచ్చుసరికి వారి యింటిముందు కారొకటి నిలబడివుంది. ప్రసాదరావువచ్చి వుంటాడనే వుద్దేశ్యంతో జానికమ్మగారు తొందరగా లోపలికి వెళ్ళింది. కాని అక్కడ నాయుడుగారు యెవరో పోలీసు ఆఫీసర్లతో మాట్లాడుతున్నారు. ఆఫీసర్లు వెళ్లిన తరువాత నాయుడుగారు జానికమ్మను పిలిచి ప్రసాదరావుకు విప్లవకారులతో సంబంధమున్నదనే అనుమానంమీద యేదో ఒక కేసు సందర్భంలో కలకత్తాలో అరెస్టు చేశారనీ అతని ప్రవర్తనను గురించి విచారించడానికి కలకత్తానుండి ఒక సి. ఐ. డి. ఆఫీసరు వచ్చేడనీ తెలియజేశాడు. విప్లవకారులంటే ఎవరో తెలియని జానికమ్మ తనకొడుకు కాంగ్రెసు వుద్యమంలో జైలుకెళ్లేడనే అభిప్రాయంతో "అయ్యో మనవాడికి యీ గాంధీగారి మేళం యెందుకు కావలసివచ్చింది. శిక్ష చెప్పేరా! జైల్లో యింకా యెంతకాలముండాలో, ఆవచ్చిన వారితో మీరు మాట్లాడేరా, మన అబ్బాయిని చూచేదేమో! ఆయన యెక్కడ వున్నారు నేను పోయి మాట్లాడివస్తాను" అని యెంతో ఆతురతతో అడిగింది నాయుడుగారేదో ఆలోచిస్తూ జానికమ్మ అడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పకుండానే పాపారావు నాయుడుగార్ని తీసికొని రాత్రికే కలకత్తాకు బయలుదేరి పోతామని తెలియజేశాడు.

పాపారావునాయుడు నాయుడుగారికి చాల దగ్గర బంధువు. ఆయన ప్రారంభంలో సాధారణ కానస్టబులు వుద్యోగములో ప్రవేశించి క్రమంగా డిప్యూటీ సూపరిన్‌టెండు ఆఫ్ పోలీసు పనిని సంపాదించిన మేధావి. రిటైరయి పెన్షను తీసికోవలసి యున్నప్పటికి నవశక్తి సహాయకుడగుటచేత వుద్యోగంలో వుండి ప్రభుత్వానికి సేవజేస్తున్నారు, రానున్న నూతన సంవత్సర బిరుదులలో పాపారావు నాయుడుగారికి కూడా రావుబహదూరు బిరుదము చక్రవర్తిగారు ప్రసాదింపనున్నారని వాడుక. జానికమ్మ పాపారావు నాయుడుగారితో మాట్లాడేందుకు వారి యింటికి వెళ్ళింది. పాపారావు నాయుడుగారు పడకకుర్చీలో పరుండి చుట్టకాలుస్తున్నారు జానికమ్మ తలుపువాటున నిలబడి "యీ పెద్దవయస్సులో తమకుకూడా శ్రమ కలిగించేడు ప్రసాదరావు. యేవిధంగానైనా యీ విపత్తునుండి మీరే కాపాడాలి. వారు పూర్తిగా అధైర్యపడి కూర్చున్నారు" అంటూ కళ్లవెంట నీరుపెట్టింది. పాపారావు నాయుడు నోట్లోవున్న చుట్టతీసి పారవేసి "అట్టే వాడికొచ్చిన భయమేమీ లేదు. ఆకేసు వివరాలు మనకింకా పూర్తిగా తెలియుటలేదు, యేదో చిన్నతనపు సహవాసముచేసి తెలివి తక్కువగా ప్రవర్తించి వుంటాడు సాధ్యమైనంతవరకు వాడిని మావెంట తీసుకురావడానికే ప్రయత్నిస్తాము. మీరేమీ అధైర్యపడకండి" అన్నాడు.

జానికమ్మ తన జాబులను యింటికి యెదురుగావున్న ఫ్యాక్టరీ గుమాస్తా రామయ్య పంతులుచేత చదివించడమూ, జవాబులు వ్రాయించడమూ మామూలు. ఆయన ఒకరోజున జానికమ్మగారిని పిలిచి "మేమమ్మా యీ విప్లవకారులంటే యెవరో తెలియునా భగత్‌సింగు పార్టీ వాళ్ళు, బాంబులు అవి చేస్తారు. నీకు తెలియదేమోగాని బాంబులు వేసినందుకే భగత్‌సింగును మరికొందరిని వురితీశారు. చాలమందిని ద్వీపాంతరవాస శిక్షవేసి అండమాను జైళ్ళకు పంపేరు. అయినా మీ అబ్బాయి అదృష్టమెలా వుందో" అని చెప్పేడు.

ఈ కబుర్లు వింటూన్న జానికమ్మ హతాశురాలై కూర్చోబడి పదినిమిషాల తరువాత "అయ్యో మా నాయనకి ఆబాంబుల గొడవేమి తెలియదు. యెన్నడూ పదిమందిలో మాట్లాడి యెరుగడు వాడి చదువేమిటో వాడుయేమిటో గాని యితర విషయాలలో జోక్యము కల్పించుకొని యెరుగడు. మాబాబుకు చివరకు బీడీ కాల్చే అలవాటుకూడా లేదు. నిండా యిరువై సంవత్సరాలులేవు. అట్లాంటి పసిగాయి బాంబులు వేస్తాడంటే యెవరు నమ్ముతారు! యీ పాడు కలకత్తా చదువు యిందుకే వచ్చింది, కాబోలు" అంటూ లేచి లోపలికిపోయి పెద్దపెట్టున రోదనంచేస్తే యిరుగుపొరుగు అంతా పోగై ఓదార్చారు.

* * *

నాయుడు, పాపారావునాయుడుగార్లు కలకత్తాచేరి కేసు విషయాలన్నీ తెలుసుకున్నారు, ప్రసాదరావు కమ్యూనిస్టుకుట్ర కేసు సందర్భంలో అరెస్టు చేయబడ్డాడు. అతని స్వాధీనములో కొన్ని కమ్యూనిస్టు గ్రంథాలు, కరపత్రాలు దొరికేయి. అరెస్టు చేసినవారినందరినీ విడివిడిగా వుంచేరు. యింకా కేసు బనాయించలేదు.

ఒక రోజు సాయంకాలం పోలీసులు ప్రసాదరావును బయటికి తీసి యింటర్‌వ్యూ వున్నదని తెలియజేశారు, ప్రసాదరావు ఇప్పటివరకు యింటికి ఉత్తరము వ్రాయలేదు. ఆ వచ్చిన వారెవరై వుంటారో అతడు వూహించలేకపోయాడు. ఆలోచిస్తూ పోలీసుల వెనుక యింటర్‌వ్యూ హాలులోకి వెళ్ళేడు. తండ్రిని, పాపారావు నాయుడుగార్ని చూచి తెల్లబోయి యేమీ మాట్లాడ లేకపోయాడు. నాయుడుగారే ముందు పలకరించి ప్రసాదరావును దగ్గరకు తీసుకొని "నీ కీ దుర్బుద్ధి యెందుకు పుట్టింది. మీ అమ్మ అన్నహారాలు మాని రాత్రింబవళ్లు యేడుస్తోంది. నాకు యేమీ తోచక పాపారావునాయుడుగార్ని బ్రతిమాలి తీసుకవచ్చేను" అన్నాడు. ప్రసాదరావేమీ మాట్లాడలేదు. మొఖము ప్రక్కకు త్రిప్పి ఒకసారి కళ్లు తుడుచుకున్నాడు.

పాపారావునాయుడు అతన్ని వీపుమీదతట్టి యిదిగో అబ్బాయీ నేను చెప్పేది కొంచెము శ్రద్ధగా విను. నాకు తెలిసినంతవరకు మనకులంలో యెవ్వరు యిలాంటి పనులలో దిగలేదు. ఒకవేళ నీవు దురదృష్టవశాత్తు దిగినప్పటికి వున్న యదార్థ మేమిటో చెపితే శృతిమించకుండా చూద్దాము. పాపం మీ అమ్మ చాలా గోలచేస్తోంది" అన్నాడు.

ప్రసాదరావు తలవంచుకొని క్రిందికి చూస్తూ తనకేమీ తెలియదనీ, తోటి విద్యార్థి పుస్తకాలు తన దగ్గర వుంటే అవే పోలీసులు సెర్చిలో తీసుకుపోయారని సమాధానం చెప్పేడు.

"అంతేకాదు యీ అరెస్టయిన వారితో నీకు బాగా సంబంధ మున్నదనీ, చదువు సంధ్యల మాని రాత్రింబవళ్లు వారితో కలసి తిరుగుతున్నావనీ సి. ఐ. డి. రిపోర్టు లున్నాయి. అవెన్నీ వట్టివే నంటావా?" అని అడిగేడు పాపారావునాయుడు.

ప్రసాదరావు కొంచెం గుక్కి త్రిప్పుకొని "అవును నాతోటి విద్యార్థులతో నాకు బాగా పరిచయమున్నమాట వాస్తవము, గాని నేను చదువుమాని తిరుగుతున్నాననుట వట్టి అబద్ధం. పరీక్షలలో నాకు మంచి మార్కులే వస్తున్నాయి." అని సమాధానం చెప్పేడు.

ప్రాసిక్యూషన్‌వాళ్లు, పాపారావునాయుడు కలసి తమ శక్తినంతటిని వినియోగించి ప్రసాదరావును యీ కేసులో సాక్షి (అప్రూవర్)గా ఉపయోగించుకొనేందుకు ప్రయత్నించారు. గాని ప్రసాదరావు లోబడలేదు చివరకు ప్రసాదరావుచేత క్షమాపణ యిప్పించి తీసుకుపోవడానికి కావలసిన యేర్పాట్లు చేశారు.

ఒకటిరెండు రోజులలో చార్జిషీటు పెట్టబోతున్నారు. పాపారావునాయుడు క్షమార్పణ పత్రమొకటి తీసికొని ప్రసాదరావును ప్రత్యేకంగా పిలిపించి, "ఇదిగో అబ్బాయి నిన్ను వృద్ధిలోకి తీసుకు రావాలనే మేమన్ని విధాల ప్రయత్నిస్తున్నాం. కాని నీవు మాసలహాలను నిరాకరించి నీభవిష్యత్తును వృధాగా పాడుజేసుకుంటున్నావు. యిప్పుడు నిన్ను కేసులో నుంచి తప్పించడానికి ఒకే మార్గమున్నది. యీ కుట్రదారులతో యేమీ సంబంధము లేదనీ, నీదగ్గర దొరికిన పుస్తకాలు నీవికావనీ, నీవే చెపుతూన్నావు. యీకాగిత మొకసారి చదివి దీనిమీద సంతకముచేయి." అని కాగితమిచ్చేడు. ప్రసాదరావు కాగితము నెమ్మదిగా చదివి వుద్రేకంతో మాట తడబడుతూ "నన్ను యీకేసులోనుంచి తప్పించడానికి మీరేమి (తరువాయి 10 వ పేజీలో)

ఏజెన్సీలో జరిగే హృదయ విదారక కృత్యాలు

కామ్రేడ్ పార్థసారథి

మన్యపు ప్రదేశమంతా కోయ, రెడ్డి, అభోరి జన, తెగలచే నిండివున్నది. వారికి విద్యా జ్ఞానముసున్న, మూఢభక్తి అపరిమితము' ఈ కారణాలచే అటవిక సంపదనే వారు భోగు చేసికోలేక పోతున్నారు. అదునుకనిపెట్టి చుట్టు పట్ల మైదానవాసులు కలప వెదురు కంట్రాక్టర్లు గాను, మైకా,గ్రానైట్ వగైరా గనుల గుత్త దార్లగాను, టీ కాఫీతోటల యజమానులుగాను. యేజన్సీలో ప్రవేశించి కొంత మనుష్యుల సహాయంతోనే వారిని ఎన్నోవిధాల పీడించి వేస్తున్నారు.

గ్రానైట్ మైకా గుత్తదార్లు రోజురోజుకూ క్రొత్త భవనాలు నిర్మిస్తున్నారంటే, మైకా కింగ్ కోటికి పడగయెత్తేడంటే, వర్తకులు పూర్తిగా లక్ష్మీపుత్రులయ్యేరంటే కలప వెదురు కంట్రాక్టర్లకు భూమ్యాకాశాలు కనిపించనంత బేదంటే,అంతా యేజన్సీ వాసుల శ్రమఫలితమే. కాని యెంతచేసినా యేజన్సీ వాసులకు నోట మట్టి. వీరిని ధనికవర్గమే కాకుండా, వారి యేజంట్లుగా వెళ్ళిన గుమాస్తాలుకూడ పీడించడములో వెనదీయడంలేదు.

తారక మంత్రోపదేశము.

షాహుకార్లు దిక్కు మొక్కులేని నిర్భాగ్య విద్యావంతులను చేరదీసి, వారికి క్రమక్రమంగా జీతము వృద్ధిచేస్తామనీ, కంపెనీ లాభాన్నిబట్టి బోనస్ యిస్తామనీ, స్వంత పరివారములో ఒక వ్యక్తిలా గౌరవిస్తామనీ, యెన్నో తీయని కబుర్లుచెప్పి చాల తక్కువ వేతనం నిర్ణయిస్తారు. ఆ తక్కువ జీవితంతో అసంతుష్టి పొంది కూలీలతో ఏకముకాకుండా కూలీంతో ఎప్పుడూ ఏకముకాదు: యజమాని సౌఖ్యంగా వుంటే ఎంతో మంది కూలీలను పెంచుతాడు. గుమాస్తాలను సంరక్షిస్తాడు. కూలీలతో ఏం కావడం పరువుతక్కువ పని.ఎప్పుడూ నీదర్జాకు తగ్గ స్నేహంచేస్తూ యజమానుల మేలుకోరు. అని తారకమంత్రోపదేశము చేస్తారు ఈ ధనిక వాదులు ఏజన్సీ వెళ్ళితే తమ ఆరోగ్యం భంగమగునన్న భయంతో తమస్థానే గుమాస్తాలను అడవిలోనికి పంపి నిర్ణీత కార్యక్రమము ఏర్పాటుచేసి, వారంపు రిపోర్టులు తెప్పించుకొంటూ వున్నారు. గుమాస్తాల అనారోగ్యమునకై ఔషధపు ఖర్చులు వగైరా యిచ్చి సంరక్షిస్తామన్న వాగ్దానం వాగ్దానంగానే ఉండిపోతుంది. గుమాస్తాలు రోగపీడితులైతే తక్షణం ఉద్యోగానికి స్వస్తిచెప్పిస్తారు. తారక మంత్రంవల్ల ఆకర్షింపబడి చిక్కులపాలైన యిట్టి అభాగ్యు లెందరున్నారో?

కనీసపు వేతనాలపై మన్యప్రాంతాల్లోనికి గుమాస్తాలుగా వెళ్ళినవారు ఎప్పుడూ యజమానుల పక్షమే వహిస్తారు. ఉద్యోగము పోవునన్న భయమే ముఖ్య కారణము. కాని తనకు, తన యజమానికీ కూలీలే దిక్కని ఎప్పుడూ అనుకోరు. కూలీలతో సహవాసంగా ఉండడం పరువుతక్కువ యన్న భ్రాంతితో ఎంతో అతిశయంగా నడుచుకొంటూ యజమాని కృపాకాంక్షితు లౌతారు. యజమాని నిర్ణయించిన గంటలకంటె యెక్కువ సమయం పనిచేయించి, యజమాని యేర్పాటుచేసిన కనీస భత్యాన్ని కోత కోయుచూ, యజమాని కోరినకంటె యెక్కువ పని కనబరుస్తూ, యజమాని దయలో తేలిపోతారు. కాని తానున్నది యేజన్సీయని యెప్పుడు గుర్తులేదు. కాని, మలేరియా, బ్లాక్ ఫీవర్లు అంటిన తరువాత ఎందరో యువకులు తమ పాపాలకు తగిన శాస్తి జరిగిందని పశ్చాత్తాప పడుతున్నారు. కాని యేమి లాభం?

కలప, వెదురు కూలీల అవస్థ.

కలప, వెదురు కొట్టడములు కొందరు నాగరికులు గుత్తకు తీసుకొంటున్నారు. వచ్చిన చెట్లపై గుత్తదార్లకు అధికారము లేదు. నెత్తి మోపులుగా కట్టి, గృహోపయోగములకు యేజన్సీ వాసులు తెచ్చుకోవచ్చు. కాని కంట్రాక్టర్లు కూలీలు దొరకని కారణంచేత ఎండు పుల్లలు తెచ్చుకొన్నందుకే అటవికులను బెదరించి, అక్రమ జరిమానాలువిధించి పుల్లరి సౌకర్యం చేస్తారన్న ఆశ కనబరచి, వారిని బలవంతంగా కూలికి ఒప్పించుకొంటున్నారు. కంట్రాక్టర్ల పనివుంటే స్వంతపని మానవలసినదే. పది వెదుళ్ళు కొట్టి కొండమీద నుంచి క్రిందకు దించినందుకు 0-8-0 యిస్తారు. ఎంతో శ్రమపడి కొండలపై నున్న వెదుళ్ళు కొట్టి, ముస్తాబుచేసి, కావడి కట్టి, ఎత్తుపల్లాల ప్రమాదాల మధ్యనుంచి, లోయలలోనుంచి, కొండ క్రిందకు దింపాలి. ఈ పని నిత్యం చేసేవారికి పూర్ణాయుర్దాయం వుందని ఏ దైవజ్ఞుడు చెప్పలేడు. నలుగురైదుగురు కలిసి శ్రమ పడాలి. ప్రమాదాలకు పూచీ లేదు. ఈ కష్టార్జితంలోనే గుమాస్తాల జనరల్ మానేజర్ల, మామూళ్లుకూడా!

గని పనివాళ్ళ కష్టాలు

మైకా, గ్రానైట్, రాగి వగైరాగనులు ఏజన్సీలలో విపరీతంగా వున్నాయి. వాటిని గవర్నమెంటు లేక ముఠాదార్లనుంచి షాహుకార్లు కంట్రాక్టుకు తీసుకుంటారు. (తూర్పు గోదావరి జిల్లాలో మైకా పంజాబీలున్నూ, గ్రానైట్ గుజరాతీలు గుత్తకు తీసుకున్నారు.) నాలుగైదు మైళ్ళకు పైగా రోజూ నడిచి పనికి వెళ్ళాలి. కొండ ఎక్కేసరికి చాల ప్రయాస. నిత్యమూ కష్టపడి పనిచెయ్యాలి రోజు జీతాలు చాల తక్కువ (స్త్రీకి 0-2-0, 0-2-6, 0-3-0, పురుషునికి 0-4-0, మొదలు 0-8-0 వరకూ) పని రోజులకే జీతాలు. వర్షాలలో పని లేనట్లైతే, గనివరకూ నడచి పనిలేకపోయినా, కొంతసేపు పనిచేసిన తర్వాత వర్షం కురిసినా, శ్రమకు ఫలంలేదు. కంపెనీ పనికి నిర్ణయింపబడ్డ కూలీలుపై పనికి వెళ్ళనే కూడదు. నెల జీతాలు ఏర్పాటు చేయుమని మొత్తుకున్నా ప్రతిఫలం యివ్వవలని వుంటుందేమోనని భయంతో ఆ యేర్పాట్లు చేయడంలేదు. సొరంగాలు త్రవ్వి పని చేయవలసి వచ్చినప్పుడు దీప సహాయం సున్న. అకస్మిక ప్రమాదాలకు పరిహారం శూన్యం. చచ్చినా జాడలే తెలియవు. యజమానులు గని పనుల విషయంలో యెప్పుడూ పరస్పర విరోధాలు కల్పించి, విడగొట్టిన రెండు జట్లను నియోగించి, పోటీలద్వారా తమ పనికాన్ని సాగిస్తున్నారు. ఎప్పుడూ కూలీలలో పొత్తు కలియ నివ్వరు. యీ అమాయక కార్మిక వర్గము కూడా పరస్పర విరోధాలు అభివృద్ధికి అటంకమని తెలిసికోలేక, పూంజీపతుల మాయాజాలంలో బంధింప బడుతున్నారు.

సూపర్వైజరుగారి తాఖీదు

మధ్య ఏజన్సీలోవున్న యిండియా గ్రానైట్ కంపెనీను పరీక్ష చేయడానికి బొంబాయినుంచి ఒక సూపర్వైజరుగారు విచ్చేసి అయ్యేరు. వారు తమ అధీనంలో ఉన్న గనులను పరీక్ష చేయడానికి మంచితిథివారం, నక్షత్రం చూచుకుని బయలుదేరేరు. పాపం! కొంత నగంవరకూ ఎక్కేసరికే కళ్ళుతిరిగి కాళ్లు చల్లబడ్డాయి.ఇద్దరు కోయవాండ్లు జాలితో అవ్యక్తిని పని జరుగుతూన్న పైకొండమీదికి సాయంపట్టి ఒక గంట సేపు సేద తీర్చారు. ఇంత అవస్థ ఆ ఒక్క రోజుకే పడిన సూపర్వైజరు రోజూ అవస్థపడే పనివాళ్లపై అగ్రహిస్తూ కొండయెక్కిన వెంటనే కూలీలు మామూలుగా తీసుకొనే విశ్రాంతి అనవసరమనిన్నీ, మధ్యాహ్నపు భోజనం వేళ తీసుకొనే విశ్రాంతి $1\frac{1}{2}$ గంట లుండరాదనీ రిమార్కువ్రాసి తాఖీదు యిచ్చేరు. మూర్తీభవించిన మానవ హృదయం!

బళ్లవాళ్ల దురవస్థలు.

కొందరు కొండవాళ్ళు గౌరవ కాలక్షేపమని తలచి ఏజన్సీ రాకపోకలకై బళ్లు తోలుకొని జీవిస్తూ ఉన్నారు. షాహుకార్లు తాము ప్రోగుచేసిన అక్రమ సంపదను బయటికి పంపడానికి బళ్ళ అవసరం యెంతోవుంది. కొండలపై నుంచి సామగ్రులు దింపడానికి బళ్ళు విరిగిపోవునన్న భయంతో ఏబండి మనిషీ ఒప్పుకోడు. ఎండకాలంలో విపరీతమైన ఎండలవల్ల బళ్ళచక్రాలు, యిరుసులు కొండనుంచి దిగడములో ఊడిపోతాయి. వర్షకాలంలో బళ్ళు కొండదిగవు. అకస్మికంగా పొంగిపోయే నెలయేళ్ళ ప్రమాదం విపరీతం. అయినా యీ షాహుకార్లు బళ్ల విరిగిపోతే క్రొత్తసామాన్లు వేయించి ఉచితంగా బళ్ల బాగుచేయించే హామీ యిచ్చి, చల్లచల్లని మాటలవల్ల వారిని వలలో వేసికొని తమ అర్థసను అడవి దాటిస్తారు. ఒకసారి బాధపడిన బళ్ళజట్టు మళ్ళీ పనికి రాదేమోనని, కూలి త్రొక్కిపెట్టి క్రొత్తపని ప్రారంభమైనప్పుడు పాతరేటు యిస్తూవుంటారు. బళ్లపోతే తమకేమీ సంబంధము లేనట్లుగా "నీవు పొగరెక్కి బండి విరుగగొట్టుకుంటే మాకేం పని. ఏదో ప్రమాదవశాత్తు అయితే తప్పక బాగుచేయించి వుందుము" అని కసిరేస్తారు. ఈ అధ్వాన్నపు చాకిరీలో ఎందరో తమ బళ్ల పోగొట్టుకొని విలపిస్తున్నారు.

ఒక గౌరవ నాగరికవ్యక్తి జంగారెడ్డి గూడెములో ఒక సారా డిపోను, మధ్య ఏజన్సీలో కలప కంట్రాక్టును యేజన్సీ మధ్య చాలచోట్ల దొంగ సారాదుకాణాలు సాగిస్తూ వున్నారు. ఒకసారి జంగారెడ్డి గూడెంనుంచి ఒక బండిపైనుంచి సారా తెప్పిస్తూ, మందు సెంటలో సీల తీయడంవల్ల పీపాలో సారా పూర్తిగా కారిపోయింది. ఈ పొరపాటు డిపో గుమస్తాలవల్ల జరిగినా, బండి మనిషిపై బాధ్యత కల్పించి బండి ఎడ్లూ తమ అధీనంలో వుంచుకొని రెండు నెలలు ఆబండి వానివల్ల ఉచితంగా నౌకరి చేయించుకున్నాడు. పీపా సారాకు పరిహారంగా షాహుకార్ల చూపిన నాగరికతకు యిది మచ్చు.ఇల్లాంటి ఘటనలు రోజుకు ఎన్ని జరుగుచున్నాయో?

దిక్కు మొక్కులేని నిర్భాగ్యులమరణాలు.

అస్సామ్, డార్జిలింగ్, సిమ్లా, నీలగిరి కొండప్రాంతాల్లో కాఫీ, టీ తోటల్లో రోజూ సంభవించే ప్రమాదాలకు లెక్కలేదు. ఎన్ని ప్రమాదాలు జరిగినా టీ ప్లాంటర్స్ దయవల్ల బయటికి రానేరావు. చూచాయగా తెలిసిన విషయమైనా నమ్మదగ్గదే. ఆ మధ్య అస్సామ్ టీ తోటల్లో ఎర్రని యెండలో పని చేసి చేసి. అలసి విశ్రమిస్తూన్న ఒక కూలీకి సూపర్వైజరుగా ఉన్న దొర ఏదో పని ఆజ్ఞాపించేడు. కొద్ది సేపట్లోనే పని నెరవేరుస్తానని ఆ కూలీ చెప్పిన సమాధానానికే దొరగారు అగ్రహించి బూట్ దెబ్బలతో ఆ కూలీని సన్మానించేరు. ఆ దెబ్బలకు మరణించాడు. దొరగారు నిర్దోషిగానే పరిగణింపబడ్డారు. ఆ నిర్భాగ్య కూలీ మరణానికి సానుభూతి చెప్పుకోవాలంటే పేరూ వూరూకూడా తెలియదు. రోజూ యిల్లాంటి సంఘటనలు ఆ టీ తోటలమధ్య ఎన్ని జరుగుతున్నాయో?

ఎన్ని విధాల చూచినా ఏజన్సీలో రోజూ పైకి వెల్లడి కాని హృదయ విదారక దారుణాలెన్నో జరుగుతున్నాయి. ఎందరో విద్యావంతులు, కూలీలు, పూంజీపతుల సౌభాగ్య సంపదలకు బలియై పోతున్నారు. కట్టుబాట్లతో సంఘాలు ఏర్పాటు చేసికొని ధనిక వాదాన్ని ఎదిర్చే జ్ఞానం ఆ అమాయకులకు లేనేలేదు. సరియైన నాయకత్వమూ లేదు. కూలీలకు మంచిరోజు లెన్నాళ్ళకో!

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ తీర్మానములు

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ సాధారణ సమావేశము 21-5-39 వ తేదీని నిడుబ్రోలులో కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఈక్రింది తీర్మానములు చేయుటమైనది.

తీర్మానములు

1. జిల్లా సంఘములు, రాష్ట్రసంఘమునకు యివ్వవలసిన కోటా ధనమును జిల్లా సంఘములనుండి వసూలు చేయుటకు, అవసరమైన చర్యలు గైకొనుటకు అధ్యక్ష కార్యదర్శులకు అధికార మివ్వబడమైనది.

2. ఆంధ్రరాష్ట్ర సంఘమునకు ఈ క్రింది ఉపసంఘములు ఏర్పడి ఆయా శాఖావ్యవహారములను చూచుటకును, అవసర కార్యక్రమము నిర్ణయించి కార్యనిర్వహణ మొనర్చుటయు అవసరమని యీ సభవారు అభిప్రాయపడుచు రాష్ట్రసంఘము కావించిన తీర్మానములకు లోబడి వ్యవహరించులాగున ఈ క్రింది వారితో ఆయా శాఖోపసంఘములను ఏర్పాటు చేయడమైనది. ఉపసంఘ సభ్యులు జూన్ 25-వ తేదీ లోగా ప్రతి ఒక ఉపసంఘమునకు 7 గురు మించని సభ్యులను నిర్ణయించుకొని వారి కార్యక్రమ ప్రణాళికను యీ సంఘము వారికి అందజేయవలయునని యీ సంఘము వారు ఆయా ఉపసంఘ సభ్యులను కోరుచున్నారు.

జమీందారీ ఉపసంఘము.

1 పుల్లెల శ్యామసుందరరావుగారు.

(ప్రెసిడెంటు)

2. నెల్లూరి వెంకట్రామానాయుడుగారు.

(సెక్రటరీ)

ఈనాందారీ రైతు ఉపసంఘము.

1. గోగినేని లక్ష్మీనారాయణగారు.

(ప్రెసిడెంటు)

అటవీ రైతు ఉపసంఘము.

1. చేగిరెడ్డి బాలిరెడ్డిగారు.

(సెక్రటరీ)

రైతు వాలంటీర్ల ఉపసంఘము.

1. చంద్ర రాజేశ్వరరావుగారు.

(సెక్రటరీ)

జూన్ నెలాఖరులోగా సభ్యులను ఏర్పాటు చేసుకొని వారి కార్యక్రమ ప్రణాళికను రాష్ట్ర రైతు సంఘమువారి అంగీకారము నిమిత్తము పంపవలెను.

3. ది 27-3-38 లగాయతు 22-3-39 వరకు గల కార్యదర్శిచే నివేదించబడిన జమా ఖర్చులను అంగీకరించడమైనది.

కిసాన్ మహాసభ


4 (a) రాబోవు అఖిలభారత కిసాన్ సభను, 4 వ క్రిష్ణాజిల్లా రైతు మహాసభవారు తమ జిల్లాకు ఆహ్వానించుచు గావించిన తీర్మానానికి ఈసభవారు వారిని అభినందించుచు ఆంధ్రదేశమునమధ్య ప్రదేశమనదగు బెజవాడ చేరువనుగల మొగల్‌రాజపురం గ్రామములో మహాసభను జరపాలని ఈసభవారు తీర్మానించుచున్నారు.

(b) ఆంధ్రదేశములో (1940 ఏప్రిల్లో జరగనున్న 5 వ అఖిలభారత కిసాన్ సభ ఏర్పాటులు గావించుటకు 25 మందిని ఉపసంఘముగా నియమించుచు సదరు ఉపసంఘమునకు, కొ॥ సత్యనారాయణమూర్తి చ॥ వాసుదేవరావు గార్లకు అధ్యక్ష కార్యదర్శులుగా, పనిచేయుటకు అధికార మివ్వబడినది.

(c) అఖిలభారత కిసాన్ మహాసభతో పాటు అఖిలభారతవ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనమును ఏర్పాటు చేయుటకు ఈసభవారు తీర్మానించు చున్నారు. సదరు ప్రదర్శనము ఏర్పాటు చేయుటకు ఈ దిగువవారిని అనగా పు॥ శ్యామసుందరరావు, కాట్రగడ్డ నారాయణరావు, బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, పి. నాగేశ్వరరావుగార్లను కోరుచు ఈ ఉపసంఘమునకు పండిత పి. నాగేశ్వరరావుగారిని కార్యదర్శిగా ఏర్పరచడ మయినది.

(d) ఈ మహాసభకు అవసరమగు వాలంటీర్లను చేర్చుటకును, వాలంటీరు శిక్షణఏర్పాట్లు గావించుటకును, చంద్ర రాజేశ్వరరావుగారిని 5 గురకు మించని సహాయసభ్యులను ఏర్పాటు చేసుకొని సదరు కమిటీకి రాజేశ్వరరావుగారు కార్యదర్శిగనుండి వ్యవహరించుటకు తీర్మానించుచున్నారు.





శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి. చలసాని వాసుదేవరావు గార్లు. తిరిగి ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ అధ్యక్ష కార్యదర్శులుగ ఎన్నుకొనబడిరి.

ఆహ్వానసంఘ సభ్యత్వ రుసుము 5 రూలకు తక్కువగాకుండా ఉండవలెనని ఈ స॥ వారు తీర్మానించుచున్నారు.

ఆహ్వానసంఘ రుసుమును విరాళములును వసూలుచేయుటకు అధ్యక్షుని సంతకముతో రశీదు పుస్తకములను అచ్చొత్తించి జారీచేయుటకు తీర్మానించుచున్నాము.

5 మద్రాసు ప్రభుత్వమువారు దేశీయ ఆయుర్వేద వైద్యముపట్ల చూపుచున్న ఉదాసీన భావమును ఈ సభవారు ఖండించుచు. వెంటనే ఆయుర్వేద వైద్యమునకు సంపూర్ణ ఆదరణ చూపవలసినదిగా మద్రాసు ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

6 భారతదేశమున దాదాపు 200 కోట్ల ఆదాయము నిచ్చుచున్న పశుగణపు అభివృద్ధి రక్షణ గురించి ప్రభుత్వంవారు తగినంత శ్రద్ధ జూపకుండుట విచారకరము.

7. అభివృద్ధి కార్యాలకు, ప్రోహిబిషను కొరకై ధనం కావలసిందే. వ్యవసాయపు పెద్ద ఆదాయాలమీద ఆదాయపు పన్ను వేసియు అన్నిరకాల ఉద్యోగాలు చేసే వారందరి మీద ఎంప్లాయిమెంటు పన్ను వేసియు, వారసత్వపు టాక్సులు లేక చావుశిస్తులను కేంద్ర ప్రభుత్వము చేత వేయించియు, ఇన్‌కంటాక్సును వెయ్యికంటే అధిక సంవత్సర ఆదాయము కలవారిపైమీద ఇన్‌కంటాక్సు కమిటీకే వచ్చునట్లు కేంద్ర ప్రభుత్వముచేత వేయించో, మద్రాసు ప్రభుత్వము అధిక ఆదాయమును పొందవలసియుండును. పైనా ప్రభుత్వోద్యోగస్తుల జీత భత్యాలను సెక్రటరీ ఆఫ్ స్టేట్ అనుమతి అవసరమైతే తగిన ఆందోళనమీద తగ్గించుకొని కొంత ఆదాయమును పొందవలసియుండును. అట్లు యేప్రయత్నాలు చేయకయే విద్యుచ్ఛక్తి, పెట్రోలు పన్నులమీద ఎంత ఆదాయము వచ్చునో తుదకు అంచనా అయినా లేకయే బీదలైన కార్మికులు అనాధులైన రైతులమీదనే మినిమించినట్లు సేల్సుటాక్సును పొగాకు టాక్సును యిప్పుడు మద్రాసు ప్రభుత్వమువారు వేయుచుండుట కాంగ్రెసువారికి తగిన పని కాదు.

అందు ప్రత్తిపంటను ఏ న్యాయ కారణాలకై ఈ నిస్తునుండి తప్పించినారో అటులనే రైతాంగానికి అధారభూతమైన బీదల భోజనాని కవసరమైన వడ్లు, బియ్యం, పప్పు, ధాన్యాలు, నూనె, గింజలను సహకార క్రయ విక్రయ సంఘాలను, స్టోర్సును, యీ పన్ను నుండి తప్పించమని కోరగా రైతుల కెలాటిసౌకర్యాలు కల్గించక ప్రజాభిప్రాయాల మన్నించక చట్టమును త్వరత్వరగాచేయుట సమంజసముగా లేదని అభిప్రాయపడుచు, పై సూచనల ననుసరించి పై సరకులను, సంఘాలను యీ చట్టము నుండి మినహాయించవలెనని సవరణ త్వరలో ప్రజాభిప్రాయము ననుసరించి ప్రభుత్వము గైకొనివావలెననియు. అందులకై శాసన సభ్యులు, రైతులు తగిన కృషి చేయాలనియు యీ సంఘమువారు తీర్మానించుచున్నారు.

8. ఈ రాష్ట్రపు రైత్వారీ హక్కులకు నూర్లీభ్యాంకు సూచించినంతవరకే 75 లక్షల రీ సెటిల్మెంటులో అదనపు పన్నుల తగ్గింపు మాత్రమే యిచ్చి రెండు సంవత్సరాల నుండి వూరుకొనుట కాంగ్రెసు ప్రభుత్వమునకు తగవు కాదు. శ్రీ రివెన్యూ మంత్రిగారు ప్రకటించినట్లు ల్యాండు రెవిన్యూ శాసనాన్ని చేసి అన్యాయమౌ రైత్వారీ శిస్తుభారమును అట్లే యుంచుట ధర్మముకాదు.

ఈ నాటి రైత్వారీ శిస్తునకు ఆధారమైన "సగపు నికరాదాయపు శిస్తును" ప్రభుత్వము తీసుకోవచ్చుననే సూత్రము కఠినంగాను బీదలైన రైతులకు బహునష్టదాయకమైనది గనుక అసలీ శిస్తు విధానాన్ని రద్దుచేయవలెను. వ్యవసాయేతర ఆదాయములతో సంవత్సరానికి 2 వేల రూపాలకు తక్కువైన వాటినన్నిటిని యిన్‌కంటాక్సు నుండి తొలగించుచున్నదో అటులనే వ్యవసాయపు అదాయములో కూడా రైతుల జీవనాధారమునకు అగత్యమగు 250 రూ॥ నికరాదాయమును తొలగించి పైపెచ్చుగా నున్నవ్యవసాయపు ఆదాయముమీదనే ప్రభుత్వము యిన్‌కంటాక్సు వేయడము ధర్మము. అటుల కనీసపు నికరాదాయము మాత్రం శిస్తుభారము నుండిన్నీ తొలగించుటకు పూనుకొని, వ్యవసాయపు ఆదాయముల శిస్తునే రైతాంగం విధాయించుటకు, చెల్లించుటకు తయారుకాగలదు. అట్టి వ్యవసాయ భూమిశిస్తు పునర్నిర్మాణమే కాంగ్రెసు మంత్రివర్గమునకు తగిన కార్యమగునని యీ సంఘమువారు ప్రకటించుచున్నారు.

9. 8-వ ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభను యీ సంవత్సరము రాయలసీమ వారి ఆహ్వానమును అంగీకరించుచు సభ యేర్పాటుల స్థలకాల నిర్ణయములు గావించుటకు యీ దిగువ వారి కధికార మివ్వడ మయినది.

డి. యస్. వల్లభరావు

పి. తిమ్మారెడ్డి

ఆర్. నరసింహారెడ్డి

10. మదరాసు జమీందారీ విచారణసంఘ రిపోర్టు ఆరుమాసముల క్రిందట ప్రచురించి యుండియు యింతవరకు బిల్లు ప్రకటించకుండుట రైతులకు మిక్కిలి ఆశాభంగము కలిగించుచున్నది. కాంగ్రెసు ప్రభుత్వం కాళీపట్నం మునగాల మొదలగు జమీందారీ, ఇనాందారీ ప్రాంతాల్లోనే రైతుల దుస్థితిని తొలగించుటకు తగిన యేర్పాటులు చేయకపోవడమువల్ల జమీందారీ, అగ్రహారందార్లు స్థానిక పోలీసు మద్దతు నుపయోగించుకొని రైతులపై దౌర్జన్యము సాగించుచు, ప్రస్తుత చట్ట లాభమునైనను పొందకుండ చేయుచున్నారు. ఇట్టి దౌర్జన్యమును అపుటకును రైతులకు కనీస రక్షణ ఏర్పరచుటకును అవసర ఏర్పాటులు చేయుటకును బిల్లును వెంటనే ప్రకటించకున్న రైతుల హక్కులకు భంగము కలుగుతున్నదని యీ సంఘమువారు ప్రభుత్వ దృష్టికి తెచ్చుచున్నారు. బిల్లు ప్రకటించునపుడు అగ్రహారం రైతులు ప్రస్తుతం అనుభవించుచున్న జిరాయితీ హక్కులను గుర్తించి శిస్తుభారము తగ్గునట్లు ఇనాంరైతుల బిల్లును ప్రకటించాలని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

ఇవిగాక,గ్రామపంచాయితీలకు శిస్తువసూలు, న్యాయ విచారణాధికారము లిచ్చుటవల్ల మైనారిటీ పక్షాలకు నష్టముగాన ఇవ్వరాదనియు, చేనేత పరిశ్రమకు రైతులందరు తోడ్పడవలెనని కూడ తీర్మానించిరి.

రాజకీయ నిర్బంధితుల దినోత్సవం.

అఖిలభారత కాంగ్రెసు మహాసభాధ్యక్షుని ఆదేశానుసారం ఆంధ్ర దేశంలో అనేకచోట్ల "రాజకీయ నిర్బంధితుల దినోత్సవం" జయప్రదంగా జరిగెను. ఉత్తర విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు కమిటీవారి యాజమాన్యమున అనకాపల్లిలోను; పట్టణ కాంగ్రెసుకమిటీ, సోషలిస్టుపార్టీవారి యాజమాన్యమున ఒంగోలులోను; కాంగ్రెసు, యువజన సంఘముల తరపున కొత్తపట్నంలోను; భీమవరం తాలూకాలో తాలూకా, గ్రామ కాంగ్రెసు కమిటీల యాజమాన్యమున భీమవరం, చిలుకూరు, వాండ్రం, మహాదేవపట్నం, కోపల్లె, రాయలం, భీమవరం, గ్రామాలలోను, నర్సాపురం తాలూకాలో చిన్నామిరాం, పల్లూరు, జగన్నాథపురం, ఆచంట, వేమవరం, కొడమంచిలి, చినమల్లము, లంకలకోడేరు కొంతేరు, మల్లవరం, సంజీవి వల్లూరు, బూరుగుపల్లి, గ్రామాలలోను; తణుకుతాలూకా నెలమూరు గ్రామంలోను; కోలవెన్ను (వ్యవసాయకూలీ ప్రేమ సంఘం యాజమాన్యమున) లోను, కాటిపర్తిలోను-బహిరంగ సభలు జరిగెను. ఇంచుమించు అన్ని సభలలోను అ. భా. కాం. కమిటీలో ప్యాసయిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడెను. సోషలిస్టులు, యువజనసంఘాలు, కాంగ్రెసు కమిటీలతో పూర్తి సహకారంచేసి రాజకీయ నిర్బంధితుల దినోత్సవాన్ని జయప్రదంగా జరిపిరి.

* * *

కమ్యూనిస్టుపార్టీపై నిషేధంతొలగించాలి.

ఒంగోలు పట్టణ కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక వర్గం యీ నెల 22 వ తేదీన కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై, ఆమోదించిన తీర్మానాలలో యీ క్రిందిది ఏకగ్రీవంగా ప్యాసుచేయబడెను.

"సంయుక్త రాష్ట్రమంత్రివర్గంవారు భారత కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించాలని నిషాయి చేసినందుకు వారి నెంతయు అభినందించుచూ, యితర కాంగ్రెసు మంత్రివర్గములు కూడా తమతమరాష్ట్రములలో సదరు పార్టీపై నిషేధం తొలగించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు"

గమనించండి

నర్సాపురం తాలూకాలో జాతీయవాంఛా తీర్మాన ప్రచారం.

నర్సాపురం తాలూకా కాంగ్రెసు కమిటీ, తాలూకా సోషలిస్టుపార్టీల యాజమాన్యమున సంచారం చేయుచున్న వాలంటీయరు సభ్యులు త్రిపురి కాంగ్రెసులో ఆమోదించబడిన "జాతీయ వాంఛా తీర్మానా"న్ని ప్రచారంచేస్తూ, చినమామిడిపాలెం, పల్లవానిపాలెం, వాలమర్రు, కొమ్ముచిక్కాల, పెన్మరాజు పోలవరం, జగన్నాధపురం, పోడూరు, మొదలైన గ్రామాలలో నగర సంకీర్తనలు, బహిరంగ సభలు జరిపిరి. కామ్రేడ్సు ఉద్దరాజు సూరపరాజు, అల్లూరి సత్యనారాయణ, పెన్మెత్స రామరాజు, భూపతిరాజు బాపిరాజు, నెక్కలపూడి రామారావు, సి.మృత్యుంజయుడు గారలు ఫెడరేషన్ను గురించి, రాబోయే ప్రపంచ సంగ్రామాన్ని గురించి, ఉపన్యసిస్తూ, భారతీయుల కర్తవ్యాన్ని విశదపరచిరి.

* * *

తూ. గో. జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ

పైపార్టీ కార్యదర్శి కామ్రేడ్ పి. అనంతంగారు యీక్రింది ప్రకటన గావించుచున్నారు:

పార్టీ సభ్యులు తమ సంవత్సర సభ్యత్వరుసుమును మార్చి నెలాఖరుకే చెల్లించవలసియున్నను, అప్పటినుండి ఎన్ని సర్క్యూలర్లు పంపియుండినను ఇంతవరకు చాలామంది తమ సభ్యత్వ రుసుమును చెల్లించకపోవుట విచారకరము. గనుక అట్టి సభ్యులందరు జూన్ నెల 5 వ తేదీ సాయంకాలంలోగా తమ సభ్యత్వరుసుమును చెల్లించి, క్రమమైన రశీదులు పొందనిచో తమ సభ్యత్వమును కోల్పోవుదురు.

* * *

తునికిపాడు రైతాంగ విద్యాలయం.

ఈనెల 25 వ తారీఖున కృష్ణాజిల్లా తునికిపాడులో రైతాంగ విద్యాలయ ప్రారంభోత్సవం జరిగెను. సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఆచ్. నరసింహాంగారు బానిసత్వం అనుభవిస్తున్న భారతదేశంలో ప్రజలకు సరియైన విద్యను యిచ్చేవి ఇట్టి వేసవి, రైతాంగ, పాఠశాలలేగాని విశ్వవిద్యాలయములుకావని ఉపన్యసించారు. పేట బాపయ్యగారు పతాకోత్సవము జరుపుతూ, కాంగ్రెసు పతాకంయొక్క, కార్మిక కర్షక పతాకంయొక్క, ప్రాముఖ్యతను విశదీకరించారు. ప్రారంభోత్సవం జరిపిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు నేటి అంతర్జాతీయ రాజకీయాలలో ఏర్పడిన విషమస్థితిని గురించి, ప్రపంచ శాంతికై రష్యా గావిస్తున్న కృషిని గురించి, వివరించారు. ఆచార్య రంగాగారు ప్రస్తుత జాతీయ-అంతర్జాతీయ పరిస్థితులలో సంపూర్ణ స్వాతంత్ర్యంకొరకు అంతిమ పోరాటాన్ని సాగించవలసినదనీ, అందుకు నాయకులపై ప్రజలు తగిన ఒత్తిడి కలిగించవలసియుంటుందనీ, ఉపన్యసించారు. కామ్రేడ్ శెట్టిపల్లి, రాబోవు పోరాటాన్ని గురించీ, సుందరంగారు, పైడిపల్లి హనుమయ్యగారు విద్యాలయంయొక్క ఆశయాలను గురించి వివరించారు.

* * *

కాకినాడ స్టీవడోరు కూలీల సమావేశం.

20—5—39 వ తేదీని కామ్రేడ్ సి. వి. కృష్ణారావుగారి అధ్యక్షత క్రింద కాకినాడ, రేచర్లపేటలో సమావేశమైన స్టీవ్‌డోర్ కూలీల సాధారణ సమావేశంలో యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి:

1. ఇదివరకు సమ్మె పరిష్కారంలో శ్రీ మల్లిపూడి పళ్లంరాజుగారు స్టీవ్‌డోర్ కార్మికులకు ఒప్పిన ప్రకారమైనది మొదలు మరల ఒడ్డుకు చేరేవరకు పట్టుకాలమునకు పూర్తికూలి ముట్టేలాగున్నూ; రాత్రి స్టీమరుకు రాత్రికూలి యిచ్చేటట్టనీ, తెడేలుకు అదనపు కూలిన్నీ ముట్టేలాగు ఏర్పాట్లు చేసినప్పటికీ యిప్పుడు స్టీవ్‌డోర్ కంపెనీలు అమలు పరచనందున వాటిని అమలుపరచుటకుగాను శ్రీ పళ్లంరాజుగారు కంపెనీలకు కబురుచేసి త్వరగా పరిష్కారం చేయవలసినదిగాను, స్టీవ్‌డోరు కంపెనీలు అట్లు ఆచరణలో పెట్టనియెడల తగు చర్య తీసుకొనబడునని కంపెనీలను హెచ్చరిస్తూ తీర్మానింపబడెను. ఈ విషయమై శ్రీ పళ్లంరాజుగారు వెంటనే తగు ప్రయత్నంచేసి పరిష్కారం చేయవలసినదని హెచ్చరించబడింది.

2. సమ్మె పరిష్కార సందర్భంలో ముఠాకు రోజుకు 0—4—0 గాని, దానితో సమానమైన భోజనం గాని యిచ్చుటకు ఏర్పాటైనప్పటికీ, తగు భోజన సదుపాయం సీల్లు, భోజనానికి 1 గంట పైము, యివ్వకపోవుటచే కంపెనీలు తగు శ్రద్ధతీసుకోవలసిందని సభవారు హెచ్చరించారు.

3. బోటులో రాత్రివేళ కార్మికులను తీసుకువెళ్లినప్పుడు లెక్కకు వ్యతిరేకంగా యిరికించి తీసుకువెళ్ళుటను యీ సభవారు పూర్తిగా నిరసిస్తున్నారు.

తరువాత, కార్మిక సభలలో సి. ఐ. డీ. లు వచ్చి రిపోర్టులు వ్రాసుకోకుండా తగిన చర్యగైకొనవలసినదనీ; కూలీలనుండి ఎట్టి అక్రమ వసూళ్ళు చేయబడకుండా ఒక చట్టం ప్రవేశపెట్టవలసిందనీ; పీచు పనివారల సమ్మె సందర్భంలో శిక్షలు విధించబడిన కార్మికులనూ, వారి నాయకులనూ రాజమండ్రి జైలులో కాంగ్రెసు హయాంలోనే పెట్టిన బాధలకు విచారం తెల్పుచూ, అట్టివి జరుగకుండా తగుశ్రద్ధ గైకొనవలసినదనీ—కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరుచూ తీర్మానింపబడెను.

* * *

కాకినాడ సమ్మెనాయకుల విడుదల.

కాకినాడ పీచుకూలీల సమ్మె సందర్భంలో అరస్టు చేయబడి జైలుశిక్ష విధింపబడిన పలువురు నాయకులు యీనెల 25 వ తేదీని, శిక్షలు పూర్తికాకముందే విడుదల చేయబడ్డారు కామ్రేడ్సు 1. రావు వెంకట జగ్గారావు (పిఠాపురం తాలూకా కాం. సో. పార్టీ కార్యదర్శి), 2. చిన్న, 3. మహాలక్ష్మి (తూ. గో. జిల్లా బోర్డుమెంబరు), 4 సత్యనారాయణ (కాకినాడ ముఠాపనివారల సంఘ కార్యదర్శి), 5. నంబూరి శ్రీనివాసరావు (జిలా వ్యవసాయ కూలీల సంఘ కార్యదర్శి) మొదలైన 10 మందిని రాజమండ్రి సెంట్రల్ జైలునుండి విడుదలచేశారు. మిగతా శ్రీ ఎమ్మెదార్లు రాయవేలూరు శ్రీల జైలునుండి విడుదల అయి వస్తున్నారు.

సామర్లకోట సమ్మె ఎందుకు ఆపలేదు?

కామ్రేడ్ అన్నపూర్ణయ్యగారి మెమొరాండం

అఖిలభారత కాంగ్రెసు సభ్యులైన శ్రీయుత మద్దూరి అన్నపూర్ణయ్యగారు మదరాసుకార్మిక పారిశ్రామిక మంత్రిగారికి సమర్పించిన మెమోరాండములో ఈదిగువ భాగములు ప్రచురిస్తున్నాము.

నెల్లికుప్పం, రాణీపేట, సామర్లకోట ఫ్యాక్టరీలలో పనిచేయుచున్న కూలీలు యేకమై మూడుసంఘాల ప్రతినిధులతో ఒక జాయింటు కమిటీవారి నాయకత్వమున సమ్మె చేయుటకు నిశ్చయించిరి. ఈ సంవత్సరము యేకష్టాల నివారణకై సామర్లకోట కార్మికులు సమ్మె సాగించుచున్నారో చాలావరకు ఆ కష్టాల కొరకే గత సంవత్సరం సామర్లకోట కార్మికులు విడిగా సమ్మెకట్టి ముగించినప్పటికి ఆకష్టాలు నివారింపబడక పోవడము మూలాన్ని ప్రస్తుతము సమ్మె చేయవలసివచ్చిందని యీ సందర్భములో గుర్తించవలసి యుంటుంది.

1938 వ సంవత్సరం జూలై నెలలో సామర్లకోట షుగర్ అండు అబ్కారీ కంపెనీ కూలీలు యీక్రింది కోర్కెలకై సమ్మెచేసిరి.

పనిచేసిన ప్రతి సంవత్సరమునకు యేడాదికి ఒకనెల జీతము గ్రాట్యూటీ ప్రతి కార్మికునికి యివ్వాలి. జబ్బుచేసినపుడు సెలవులు. సిరుద్యోగ కాలములో కొంతకాలమే పనిలోనుండే కూలీలకుఅలవెన్సులు యివ్వాలి కంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలి. జనరల్ యింక్రిమెంటు. కార్మిక సంఘాన్ని యజమానులు గుర్తించాలి. కంపెనీ కూలీల పిల్లలకు మూడునెలల ప్రొబేషనరీ కాలము తరువాత వుద్యోగాన్ని ఖాయము చేయాలి.

ఇవి సబబైన న్యాయసమ్మతమైన కోర్కెలని వేరే నిర్ధారించ నవసరములేదు.

మదరాసు కాంగ్రెసు ప్రభుత్వాన్ని తమ సబబైన కోర్కెలను మంజూరు చేయునట్లు చూడవలసిందిగా కోరిరి.

ప్రభుత్వం తరఫున శ్రీయుత వి. యస్. మూర్తిగారు చాల శ్రమపడి కంపెనీ అధికార్ల వద్దనుండి అవసరమైన వాగ్దానము తీసుకొని కార్మికులను సమ్మెముగించవలసినదని కోరేరు. కంపెనీవారు ప్రభుత్వానికి యిచ్చిన వాగ్దానాలను పైకి వెల్లడి పర్చేందుకు కొన్ని కారణముల చేత సాహసించక కాంగ్రెసు ప్రభుత్వమునందు నిరుపమానమైన విశ్వాసము వుంచవలసిందని కార్మికుల కెట్టి ద్రోహము కాంగ్రెసు హయాములో జరగదని నమ్మబల్కేరు.

కార్మికుల విశ్వాసము.

జయప్రదంగా సాగుతూయుండే సమ్మెను వారి కోర్కెలు పూర్తిగా మంజూరు చేయబడకుండగనే ముగింపు చేసిరంటే, కూలీలకు ఆ ప్రభుత్వమందు గల అకుంఠితమైన విశ్వాసము, భక్తి అపారమని తెలియపరుస్తుంది.

స్పష్టమైన వాగ్దానపు షరతులు వెల్లడి పర్చక పోయినప్పటికి కార్మికులు సమ్మె ముగించి కాంగ్రెసు ప్రభుత్వమందు తమకుగల విశ్వాసాన్ని వెల్లడించారు. అనుభవశాలియైన గిరిగారివంటి కార్మిక నాయకుని చేతులలో తమకు చాల మేలుకలుగునని కార్మికు లెంచి మెట్టి షరతులు లేకుండా సమ్మెనాపి పనులలోనికి వెళ్ళేరు.

కాని యజమానులు కంట్రాక్టు పద్ధతిలో కొంత భాగాన్ని రద్దుచేయడం, రోజుకు ఒక కాణీ చొప్పున 300 కూలీలకు కూలి హెచ్చు చేయడం మాత్రమే చేశారు.

ముఖ్యమైన పెద్ద కోర్కెలుమాత్రము కంపెనీవారిచేత మంజూరు చేయబడలేదు. పై సదుపాయములుకూడా పూర్తిగా యీ సంవత్సరం ఆపుచేయబడ్డాయి. బొగ్గుమోసే పనులలో కంట్రాక్టు పద్ధతి రద్దు చేయబడక 12 మంది కార్మికులు పనులలో నుంచి తీసివేయబడ్డారు. వాళ్లు యీ రోజువరకు వుద్యోగము లేక అల్లాడిపోతున్నారు. జనరల్ ఇంక్రిమెంటు పూర్తిగా ఆపివేయబడింది.

ఈ విధంగా నిరుడు మంజూరు చేయబడ్డ కొద్ది సౌకర్యాలుకూడా యీ యేడాది యజమానులచేత తీసివేయబడ్డాయి

గవర్నమెంటు ప్రకటన.

ఈ పరిస్థితులలో వాస్తవిక విషయాలను గమనించకుండా కంపెనీవారు కలుగ జేసిన "అనేక సౌకర్యాల"ను కూలీలు పొందికూడా యీ సంవత్సరం "అకాలములో" సమ్మెచేయడం మంచిది కాదని లేబరుకమీషనరుగా రిచ్చిన తప్పుడు రిపోర్టు ఆధారముగా చేసుకొని 1939 ఏప్రిల్ 6 వ తేదీని పత్రికలలో ప్రభుత్వమువారు గావించిన ప్రకటన చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

వాస్తవానికి కలుగజేయబడిన సౌకర్యాలు "బహు కొద్ది". గవర్నమెంటు ప్రకటనలో వ్రాయబడినట్లు "అనేకము" గాదు. ఆ కొద్ది సౌకర్యాలుకూడా ఈ సంవత్సరము రద్దు చేయబడ్డాయి. కంపెనీ మేనేజర్లు ఈ ప్రభుత్వ ప్రకటనలో నున్న తప్పు విషయాలనే వుదహరించి 1939 ఏప్రిల్ 30 వ తేదీని వేరొక ప్రకటన గావించి సదరు ప్రభుత్వ ప్రకటనను స్వలాభమునకై పూర్తిగా నుపయోగించుకొన్నారు.

మరొక భ్రమకూడా ప్రభుత్వ ప్రకటనలోకి దొర్లుకువచ్చింది. "మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీవారు కార్మిక సంఘాలతో రాయబారము చేసేందుకు సిద్ధముగ నున్నారని గవర్నమెంటువారు నమ్ముచున్నారు." యని ప్రభుత్వం ప్రకటించింది.

కాని మదరాసులో కార్మిక మంత్రి, లేబరు కమిషనరుగార్ల సలహాపైన పంపబడిన సామర్లకోట అధ్యక్ష కార్యదర్శులకు ప్యారీకంపెనీ యజమానులు దర్శనంకూడా యివ్వ నిరాకరించినారు. కార్మిక మంత్రిగారిచే పంపబడిన కార్మిక సంఘమువారికి కంపెనీవారిచే యీ విధమైన సన్మానము జరిగినది.

గత్యంతరం లేకపోయింది.

అందుచేత సామర్లకోట కార్మికసంఘ ప్రతినిధులు మానవశక్తికి మించనంతవరకు అనేక విధాల కంపెనీ యజమానులతో యేదో విధముగా రాజీ చేసుకునేందుకు, సంప్రదింపులు చేసేందుకు ప్రయత్నించినట్లు స్పష్టమగుచున్నది. కాని కంపెనీవారు నిరాకరించడం మూలాన్ని వారు విఫలులయ్యారు.

గత సంవత్సరం కంపెనీవారిచ్చిన వాగ్దానాలు అమలులోనికి వచ్చేటట్లు చూడలేకపోవడమే గాకుండ, సంఘ ప్రతినిధులకూ కంపెనీ యజమానులకూ ముఖాముఖిని మాట్లాడుకునేందుకు వీలుండేటట్లుగా సమావేశాన్ని కూడా స్థానిక ప్రభుత్వంవారు చేయలేకపోయేరు, ఇచ్చిన వాగ్దానాలని అమలు పర్చేటట్లు చెయ్యక పోవడమే గాకుండా అన్యాయంగా పనులనుంచి తీసివేయబడిన 12 మంది పనివాండ్లను పనిలో పెట్టుకొనేటట్లు గవర్నమెంటు చూడలేకపోవడం చాలా శోచనీయమైన విషయం.

ఈ పరిస్థితులలో కార్మిక సంఘం సబబైన నోటీసు యిచ్చి సమ్మెచెయ్యడంకంటే గత్యంతరం లేకపోయింది. నెల్లికుప్పం, సామర్లకోట రాణీపేట కార్మికులు తాత్కాలికంగా ఐకమత్యంగలిగి అందరూ ఒకేసారి సమ్మెచేయాలనే నిర్ణయానికి రావడం చాలా సంతోషించదగిన విషయం.

ప్రధాన మంత్రి విన్నపం.

గౌరవనీయులైన ప్రధాన మంత్రిగారి విన్నపాన్ని మన్నించి నెల్లికుప్పం, రాణీపేట కూలీలు సమ్మె మానేశారని తెలుస్తోంది. ప్రధానిగారి మనవి పత్రాలు అరవంలో వ్రాయబడి అప్పటి కార్మికులు మాత్రం ప్రధానిగారి కరపత్రాన్ని అందుకో గలిగారు. నెల్లికుప్పం, రాణీపేటల్లో సమ్మె ఆపివేయబడిన ఏడురోజులు తర్వాత,గాని సామర్లకోట కూలీలకు సి. రాజగోపాలాచారిగారి సంతకముతో వ్రాయబడిన తెలుగు కరపత్రాలు పంచిపెట్టబడలేదు.

ఆ ప్రకటన బెదిరింపులతో నిండియుంది దానినిండా, సమ్మె నాయకులు "ఆలోచనలేని మనుష్యులు" "బాధ్యతా రహితులైన వ్యక్తు" లనీ మొదలైన నింద. ఆరోపణలతో నిండి వుంది అన్నిటికంటె ముఖ్యంగా "నామీవా గిరిగారిమీద యీ సమ్మె చేయబడుచున్నది" అనే ఒక ఆధార రహితమైన నింద మోపబడింది. కాంగ్రెసు ప్రభుత్వంమీద గిరి, ప్రధాన మంత్రి గార్ల మీద కార్మికులకు అపరిమితమైన గౌరవం వుండబట్టి వారికీ నింద చాలా కష్టాన్ని కలిగించింది.

వారుసల్పే యీ సమ్మె కంపెనీ అధికార్ల మీదనేగాని గవర్నమెంటుమీద యెంతమాత్రం కాదు.

అత్యమితమైన త్యాగముచేసి, సమ్మెను శాంతియుతంగా నడుపుచున్న వారి నాయకులందు సంపూర్ణ విశ్వాసం వారికికలదని తెలుపుచున్నారు. వారి నాయకులు వారిని "తప్పుడు మార్గాల్లో నడిపించడం"లేదని వారు భావిస్తున్నారు.

రాజగోపాలాచారిగారు కార్మికులు పనిలో ప్రవేశించినపుడు కూలీల నెవ్వరినీ తీసివేయనియ్యకుండా హామీనిపొంది వుంటారని అందరూ యెంచారు.

కాని, నెల్లికుప్పం రాణీపేటల్లో మనము యేమిచూస్తూన్నాం? మొత్తంగా కూలీలను తీసివేశారు. ప్రధానిగారి విన్నపాన్ని మన్నించి పనిలోకి వెళ్లిన రాణీపేట, నెల్లికుప్పం కూలీల దురదృష్ట వార్తలు రాజగోపాలాచారిగారి సలహా చేరేముందే సామర్లకోట కూలీలకు తెలిసేయి.

సమ్మెను మానివేయడం మూలాన్ని కలిగే కష్టనష్టాలు తెలియకుండా పనులలోకి వెళ్లి నెల్లికుప్పం, రాణీపేట కూలీలు దురదృష్టానికి బలిఅవడం కళ్ళారా చూస్తూ సామర్లకోట కూలీలు యేవిధంగా గోతిలో దిగగలుగుతారు?

కార్మికులు కాంగ్రెసు ప్రభుత్వాజ్ఞను మన్నించేందుకు సిద్ధంగానున్నారు. ఆజ్ఞకుమన్నించక పోవడం వారికి సంతోషాన్ని కలిగించే విషయంగాదు. కాని గత సంవత్సరం వారికి కలిగిన అనుభవంమూలాన్ని రాణీపేటనెల్లి కుప్పంల కార్మికులకు కలిగిననష్టాల్ని చూచి ఒక్క కార్మికుడుకూడా తీసివేయబడని పద్ధతిని సబబైన వారికోర్కెలను మంజూరుచేసే యెడలను పనిలోనికి వెళ్ళుటకు సిద్ధముగా నున్నారు.

ఒక రాజీసంఘాన్నిగాని విచారణసంఘాన్నిగాని నియోగించమనివారు ప్రార్థిస్తున్నారు. ఈకోర్కె సబబైనది కాదని తుడిచిపెట్టి పారవేసేందుకు వీలైనదికాదు. న్యాయాన్ని ధర్మాన్నికార్మికులు అర్థిస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వాన్ని తప్ప మరెవరిని వారు కోరగలుగుతారు?

ప్రస్తుతపు కోర్కెలు

అయితే, వారికోర్కెలు సబబైనవి అవునా కావా? వాటిని క్రింద పేర్కొంటాను.

ప్రతికార్మికుడూ పనిచేసే కాలములో యేడాదికి ఒకనెల చొప్పున గ్రాట్యూటీ.

1938 వ సంవత్సరం అక్టోబరునెల 11 వ తేదీని గవర్నమెంటు సర్క్యూలరులో జారీచేయబడినట్టుగా అధికకాలం పనులులేని సమయంలో జీవితాల్ని నిలబెట్టుకొనేందుకు మామూలు జీతాల్లో సగంజీతం యివ్వడం.

జబ్బుచేసిన సమయాల్లో జీతం యిస్తూ సెలవులు యివ్వడమూ.

యేడాదికి 10 రోజులు ప్రివిలేజి సెలవులూ, 8 రోజుల ఫ్యాక్టరీ సెలవులకు అదనంగా క్రైస్తవులకు మహమ్మదీయులకు మరియైదు రోజులు సెలవులివ్వడం.

కంట్రాక్టర్లను నియమించే పద్ధతిని రద్దుచేసి. కంట్రాక్టు కూలీలను కంపెనీ పనుల్లోకి కంపెనీ కూలీలక్రింద నియమించడం.

కంపెనీ పుట్టిన 150 వ వార్షికోత్సవ సందర్భములో ప్రతికూలీకి యేదాది కొక నెలజీతం బోనసు యివ్వడం.

ఈకోర్కెలు సబబైనవి గావని "అసమయం"లో కోరబడ్డాయనీ యెవరైనా అనగలరా?

కడపటి వార్త

ది 29-5-39 తేదీని సామర్లకోట సమ్మె ముగిసినదని, కార్మికులంతా పనిలోనికి వెళ్ళుచున్నారని, కార్మికసంఘ కార్యదర్శిగారైన శ్రీ దుద్దుంపూడి సత్యనారాయణగారు వ్రాయుచున్నారు.

కాళీపట్టణ భూమి తగాదా : ప్రభుత్వ విచారణ

[స్వకీయ విలేఖరి]

2-5-39 వ తేదీని నిజాంపట్నంలో సబుకలెక్టరుగారి ఆఫీసునందు విచారణ ప్రారంభమయ్యెను. విచారణకు రైతుల తరఫున శ్రీ సుబ్రహ్మణ్యంగారు (బి. ఏ. బి. యల్) వాదించిరి.

విచారణ అంశములు.

1. కాళీపట్నం పాతపాడు గ్రామస్థులకు ప్రాజెక్టు ఏరియాలోయున్న హక్కులేమిటి? వారి హక్కులకు ప్రాజెక్టువలన భంగం కల్గిందా? అందుకు వారికి నష్టపరిహారము ఇవ్వవలసి యున్నదా? ఏమి ఇవ్వవలయును?

2. ఎస్టేటు ల్యాండుయాక్టు 11 వ అధ్యాయం ప్రకారం ప్రస్తుత గ్రామస్థులకున్నూ, జమీందారు గారికిన్నీ యున్న క్లిష్ట పరిస్థితులనుబట్టి రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేయవలసి యున్నదా?

3. జమీందారుగారు 5-5-28 తేదీన రెవిన్యూ కమీషనరుగారికి ఇచ్చిన పిటీషనులోని పొమ్మిదవ పేరాలో ఉదహరించిన ఏర్పాటు ప్రకారం అయినట్టు పరిగణాలో ఏ ఏ ఎంతభూమి గ్రామస్థులకు ఇవ్వవలసి వలెనా?

4. జమీందారుకు తనకు యున్న పట్టా ప్రకారం 7592 ఎకరములకు హక్కు యున్నదా?

పై విషయములపై 2-5-39 వ తేదీని విచారణ ప్రారంభమయ్యెను. రైతులను ముందుగా విచారించినారు. రైతుల తరఫున కులమునకు ఇద్దరు ముగ్గురు చొప్పున విచారించబడిరి.

గ్రామస్థులు తమ హక్కులనుగూర్చి యీ క్రింది విషయమును చెప్పిరి

తాము చిరకాలమునుండి అయికట్టు. కాళీపట్నం బి. యస్. నెం. 5310 ఎకరములలోను గట్లువేసి. నీరు నిలవబెట్టి, గట్లలో కంతలు కొట్టి, గరులు కట్టుకొని చేపలను పట్టి వాటి ద్వారా జీవనోపాధి గడుపుచుండిరి. ప్రతి కుటుంబము నిర్దిష్టమైన ప్రదేశమందు చేపలు పట్టుకొనుచుండిరి. ఇట్లు కొన్ని వందల సంవత్సరములనుండి జరుగుచున్నది. 1858 వ సంవత్సరములో గవర్నమెంటువారు చేపలు వట్టే రైతు-వద్దనుండి పన్నులు వసూలుచేసినారు. చేపలు పట్టుకొనుటకు పట్టాలు యిచ్చినారు యీ గ్రామములో సుమారు 300 కుటుంబము-శెట్టి బల్జీలు 360 కుటుంబములు పల్లెలున్నూ, 40 కుటుంబములు హరిజనులును 50 కుటుంబములు కాపులున్నూ ఇంకా ఇతర వృత్తులవలన జీవించే కుటుంబములవారు యున్నారు. ఇంచుమించు వీరందరూ చేపలు పట్టుకొని జీవిస్తారు. యీ గ్రామములో వరిపంటకు పనికి వచ్చే భూమిలేదు. ఇసుక గరువు సుమారు 250 ఎకరములు యున్నది. ఆ భూమిలో చోళ్లు వగైరా మెట్టపంటతప్ప ఇంకేమీ పండదు. కొద్ది భూమిలో కొబ్బరితోట యున్నది దామాషాని కుటుంబమునకు 15 సెంట్లుకన్న మెట్టభూమిలేదు.

ఆ మెట్టభూమిలో ఏదైనా పండించవలసి వచ్చిన యెడల ప్రతిదినము నీరు బొరువులలో తోడి పోయవలెను. సంవత్సరమునకు 3 నెలల పంట మాత్రమే పండును. సంవత్సరమునకు ఎటులుబడినను ఆదాయం చెప్పలా చూచే నుసల వాళ్ళుపడిన కష్టమునకు రోజుకు 0-1-0 మాత్రా గిట్టును. యీ భూమితప్ప వేరే జీవనోపాధిలేదు. గ్రామస్థులు కుటుంబ సంరక్షణ నిమిత్తంగాని వ్యవసాయం నిమిత్తముగాని వివాహాదుల నిమిత్తంగాని వారు ఎందు నిమిత్తమైనను అప్పు చేసేయెడల ఆ అప్పు తీర్చుకొనుటకు మార్గము వేరేలేదు. ఇట్టి పరిస్థితులలో 1913 సంవత్సరములో జమీందారుగారు మొదట చేపలు పట్టుకొనే హక్కు వేలము వేసినారు. అప్పుడు యితర గ్రామమైన నాయుడుపాలెం, కాపురస్థులు యిజారా పాడి, శెట్టిబలిజీలు చేపలు పట్టుకొనే ప్రదేశమునకు వచ్చి, చేపలు పట్టుకొనుటకు ప్రయత్నించగా వారిని ఆటంకపర్చిరి పెద్ద హామ్మీ జరిగెను. ఒకరు చనిపోయినారు. వుభయపార్టీలలో చాలమందికి దెబ్బలు తగిలినవి. క్రిమినలు కేసులు పెట్టుకొన్నారు. కొందరికి శిక్షలు పడినవి. జమీందారుగారి యిజారాదారుని చేపలు పట్టనివ్వలేదు. 1914 సంవత్సరంలో జమీందారుగారు తిరిగి యింకొకరికి యిజారా యిచ్చిరి. మరల గ్రామస్థులు ఆటంకపర్చిరి అప్పటినుంచి గ్రామస్థులు యిప్పటివరకు స్వేచ్ఛగా చేపలు పట్టుకొని జీవించుచుండిరి. ప్రతి కుటుంబము వారు 100 రూపాయలకు తక్కువలేకుండా కుటుంబమును పట్టిన్నీ, భూములనుపట్టిన్నీ, సుమారు 5 లేక 6 వందల రూపాయల వరకున్నూ సంపాదించుచుండేవారు. యీ వర్రలో చాలభాగం దొరికే సరకు రొయ్యలు. వాటిని పప్పుగాచేసి రంగూను రవానాచేయుట కలదు. ప్రతి సంవత్సరం సుమారు 50, 60 వేలు రూపాయలవరకు రొయ్యపప్పు, యీ గ్రామం నుంచి రవానా అగుచున్నది. యీ గ్రామంలోని పై చెప్పబడిన 7, 8 వందల కుటుంబములలో 5, 6 గురికి తప్ప మిగతా అందరికిన్నీ తాటియాకు యిండ్లేవున్నవి. వారి అందరికిన్నీ సుమారు 4000 పశువులు కలవు. యిండ్లు కట్టుకొనుటకు కావలసిన వాసములు, దూలములు కట్టుకొనుటకు కర్రలు, ఆకలు మంచములు గృహసామాగ్రి యావత్తు గ్రామమును అంటియున్న వర్రభూమికోవున్న అడవిలో నుండి తెచ్చుకొనుట చిరకాలమునుండి మామూలు అయివున్నది. వీరి పశువులకు కావలసిన మేత యావత్తున్నూ అడవిలోనుండి తెచ్చుకొనుట. పశువులను అడవిలో మేపుకొనుట అలవాటయి వున్నది.

1923 వ సంవత్సరంలో జమీందారుగారు అడవిని యితరులకు అమ్మకొనుటకున్నూ కొంతభూమి బారిష్టరుగారికి కవులు కిచ్చుటకున్నూ ప్రయత్నం చేయగా రైతులు అభ్యంతరపెట్టుటయే గాక పై అధికార్లకు తెలియపర్చుకొన్నారు. అందుపైన జమీందారుగారు రైతులకు ఎట్టి నష్టము లేకుండ చేయుదుననియు, అడవి కొట్టగా వచ్చిన సొమ్ము తనవద్ద డిపాజిటుగా యుంచవలసినదిగాను. ఆ సొమ్ముతో భూములను వల్లపు సాగుకులాయకుగా యుండే నిమిత్తం కాను ప్రయత్నం చేయుదుననియు. ఎవరు స్వాధీనంలో గట్లువేసుకొని భుక్తపర్చుకొనిన భూమి వారు సాగుచేసుకొని అనుభవించవచ్చుననీ. చేపల లబ్ధికంటె ఎక్కువ లాభం వచ్చునని చెప్పి బుజ్జగించి నమ్మించినారు. అందుపైన జమీందారుగారున్నూ రైతులున్నూ కలిసి అడవిని కొట్టి అమ్మిరి. 60,000 రూపాయలు జమీందారుగారివద్ద డిపాజిటు యుంచినారు. అందుకు జమీందారుచే ఎక్కౌంటు వుంచినారు. ఆ సొమ్ము ఖర్చుపర్చి జమీందారుగారు నీరు తీసుకొనివచ్చినారు. యిప్పుడు మేము భూమిని సాగుచేసుకొనుటకు అభ్యంతరము పెట్టుచున్నారు. గ్రామస్థులకున్న జీవనోపాధి చెడిపోయినవి. ఈ పై సంగతులను గ్రామస్థుల తరఫున 27 గురు సాక్షులు చెప్పిరి.

వీరిలో రొయ్యపప్పు వర్తకం చేసేవారు కూడా వున్నారు. వారు లెక్కల పుస్తకములను, రంగూను రవానా చేసిన వుత్తరములను, పట్టీలు యిన్సూరెన్సు చేసిన కవర్లు కనబరచినారు. వీరికి చదువు రానందువల్లను, పేదవాళ్లు అగుటచే తమ ఎక్కౌంట్లు గాని వుత్తరముల పట్టీలుగాని సరిగా వుంచుకోలేరు. చాలవరకు పోయినవి. వెదుకగా దొరికిన కొద్ది ఎక్కౌంటు పట్టీలు మాత్రమే దాఖలుచేసినారు. రొయ్యపప్పు వర్తకం చేసిన నర్సాపురం నివాసులు శ్రీయుత పొన్నాల బుల్లి అబ్బాయి, కాట అబ్దుల్ అజీము, అద్దంకి వెంకట నర్సయ్యగార్లు విచారింపబడినారు. భీమవరం కాపురస్థులు నూరుద్దీన్, ముత్యాలపల్లి నివాసులు కొల్లాటి వెంకన్నగారున్నూ, ఆకివీడు కాపురస్థులు హైదర్ మొహముద్దన్ గార్లుకూడా విచారణ కాబడినారు. వారు తమ లెక్కల పుస్తకములను దాఖలు చేసినారు. వారు కాళీపట్నం పరిస్థితులను గురించి చెప్పుచూ సుమారు 25 లేక 30 సంవత్సరాల నుంచి యీ గ్రామస్థులు రొయ్యలు పట్టుకొని జీవనము చేయుచున్నారనిన్నీ, అదియే వారికి ముఖ్య జీవనోపాధి అనిన్నీ ఆ గ్రామమునుంచి 50 లేక 60 వేల రూపాయల విలువగల రొయ్యపప్పు రంగూను వగైరా దేశములకు ఎగుమతి చేసేవారమనిన్నీ చెప్పియున్నారు.

కాళీపట్నం గ్రామమునకు సరిహద్దు గ్రామమైయున్న ముత్యాలపల్లి కాపురస్థులు కొప్పనాతి దానయ్యగారును, కోకదిబ్బ కాపురస్థులు యార్లు వీరాస్వామిగారునూ కూడా యావత్తు సంగతులు తెలియ చెప్పుచు సాక్షం చెప్పియున్నారు. ది 11-5-39 తేదీతో రైతుల విచారణ ముగిసినది.

వర్తకం చేయుచున్నట్లు రుజువుచేయుటకు 1912 సం॥ లెక్కల పుస్తకములు పట్టీలు. యిన్సూరు కవర్లున్నూ వగైరాయున్నూ 1853 సం॥రంలోను 1858 సం॥రంలోను సర్కారువారు చేపలు పట్టుకొనుటకు యిచ్చిన పట్టాలను, 1929 సం॥రంలో గట్లు వేసుకొనే గట్లను గురించి యిచ్చుకొన్న చార్జీ నకళ్లును. 1923 సం॥రంలో రైతులు శ్రీకలెక్టరుగారికి జమిందారుగారు అడవికొట్ట వీలులేదు. అని యిచ్చిన అర్జీన కళ్ళను. దాఖలు చేసియున్నారు విచారణ జమీందారుగారి సాక్ష్యం నిమిత్తము జమీందారుగారు కోరికపైన 20-5-39 వాయిదా వడినది.

20-5-39 తేదీని గవర్నమెంటువారి అర్ధ-ప్తై ముందుగా శ్రీపాలూరు రామారావుపంతులుగారి విచారణ చేసియున్నారు. రామారావుపంతులుగారు ప్రాజెక్టు ఏరియాని గురించిన్నీ బారిష్టరుగారికిన్నీ జమీందారుగారికి జరిగిన ఎగ్రిమెంటు గురించిన్నీ తమకున్నూ బారిష్టరుగారికిని జరిగిన వ్రాయుడును గురించిన్నీ సాక్షమిచ్చి తమ దస్తావేజులు దాఖలు చేసుకొన్నారు 21-5-39 గవర్నమెంటువారి అర్ధమపైన శ్రీ సూరూరు రామచంద్రరావుగారు విచారణ కాబడినారు. ఆయన జమీందారుగారికి గ్రామంలో 870 ఎకరములు మాత్రమే ఉన్నదనియు మిగిలిన భూమియందు హక్కు లేదనిన్నీ సదరు గ్రామం ఆయనకు సర్వవు నిమిత్తం దవ్మాదాయముగా యివ్వబడినదనిన్నీ యిప్పుడు సర్వం అనవసరమనిన్నీ అందువల్ల జమీందారుకు గ్రామమందు హక్కు నశించిపోయినదనిన్నీ సదరు జమీందారుగారు టైటిల్ డీడ్సున్నూ అసలు కాగితములు దాచివేసినారు, అనిన్నీ నకళ్లు సరియైనవి కావనిన్నీ సాక్ష్యమిచ్చినారు.

తరువాత జమీందారుగారి తరఫున ఆయన గుమస్తా టి. వీరభద్రరావుగారు విచారణ కాబడినారు. ఆయన జమీందారుగారి రికార్డు 1813 సం॥ లగాయతు నేటివరకు యున్నది దాఖలు చేసినారు. వాటిని బట్టిన్నీ వీరభద్రరావుగారి సాక్ష్యమునుబట్టీ గ్రామస్థులు వర్రలో చేపలు పట్టుకొని జీవించు చున్నట్టున్నూ యిప్పుడు ప్రాజెక్టు రావడంవల్ల గ్రామస్థుల జీవనోపాధి పోయినట్లు వొప్పుకొన్నారు. చేపలు పట్టుకొని జీవించుట జమీందారుగారి యిష్టంమీదనే జరుగుచున్నదని చెప్పినారు. కాని అందులకు నిదర్శనముగా కాగితములు ఏమి దాఖలు చేయలేదు. జమీందారుగారు యిజారా యిచ్చుచున్నారని కొన్ని కాగితములు దాఖలుచేసి యున్నారు. కాని ఆ కాగితములు ఎప్పుడునూ అమలు జరుపలేదు. వాటియొక్క నిజానిజములు తెలుసుకొనుటకు జమీందారుగారిని కాని, ఆకాగితములు వ్రాసిన వారినికాని, ఆ కాగితములలో సాక్షివ్రాలు చేసినవారిని కాని, కాగితములకు సంబంధించిన మరి ఎవరినికాని విచారణ చెయ్యలేదు. విచారణ కాబడిన సాక్షి కాగితములను గురించి తమకేమీ తెలియదన్నాడు. ఆ కాగితములకు సంబంధించిన వారు సజీవులై యున్నారు. జమీందారుగారు దగ్గరనేయున్నారు. మరిన్నీ ఆ కాగితములు అమలు జరిగియున్న దానివల్ల వచ్చు ఆదాయము జమీందారుగారు లెక్కల పుస్తకములో వ్రాసి యుండేవారు. జమీందారుగారు 0-12-0 1-0-0 1 కిన్నీ యిజారా యిచ్చిన యితర రాబడుల పుస్తకములు దాఖలుచేసి యున్నప్పటికిన్నీ వందల పెద వేలమీద ఆదాయము వచ్చినట్లు చెప్పే వచ్చిన యిజారా ఆదాయము కనపడే పుస్తకములు ఏవియున్నూ దాఖలుచేసి యుండలేదు. విచారణ కాబడిన గుమస్తాగారికి తాను దాఖలు చేసిన కాగితముల గురించి ఏమియున్నూ తెలియకపోయినది. ఎదుటి పార్టీవారు సదరు కాగితములు సరియైనవి కావనిన్నీ సరియైన రుజువులేదని వాదించినది. శ్రీ కలెక్టరుగారు అంగీకరించి కాగితములు దాఖలు చేసుకొన్నారు. కాని యిట్టి పరిస్థితులలోనే రైతులు దాఖలు చేసుకొన్న కాగితములు మాత్రము ఎన్నో శ్రీ కలెక్టరుగారుదాఖలు చేసుకొనలేదు.

జమీందారుగారు తమ సాక్ష్యమువల్ల చేపల హక్కు మాత్రం రైతులకు చిరకాలమునుంచి యున్నట్లు రుజువైనది. జమీందారుగారు ఎక్కడను పర్మిషను యిచ్చినట్లు కనబడుటలేదు. ది 24-5-39 తేదీని రైతుల తరఫున ఆర్గుమెంట్సు అయినవి. ది 25-5-39 తేదీని జమీందారుగారి తరఫున ఆర్గుమెంట్సు అయినవి.

క్షమార్పణ

(13 వ పేజీ తరువాయి) ప్రయత్నించ నవసరము లేదు. నేను క్షమార్పణ యీయుటకు సిద్ధముగా లేను, యివ్వను. మీరు యిక్కడ వుండనవసరములేదు" అని ఆ కాగితమును చింపివేశాను.

పాపారావునాయుడు చిన్నచిర్నవ్వునవ్వి తిరిగి యిలా అన్నారు. "వానిలోవున్న అక్షరము పూరికే నాచేత వ్రాయిస్తావా. అవి నిన్నేమి బాధించవు. కావలసిన వానిని గమనించి చెపుతున్నాను. నామాటవిని సంతకంచేయి. లేకపోతే చాల అనవసరమైన కష్టాలు రానవచ్చును. నేను చెప్పవలసినదంతయు చెప్పేను. ఆపైన నీయిష్టము, మీనాయన యిష్టము."

ప్రసాదరావేమీ మాట్లాడలేదు.

నాయుడుగారు లేచి అతని చేయి పుచ్చుకొని "బాబూ పెద్దలమాట త్రోసివేయవద్దు. నీ నిమిత్తమే ఆయనగారు నాతోపాటు వారంరోజుల నుండి యిక్కడ పడివుండి నానాఅవస్థలు పడుతున్నారు. నీవు లేకుండ నేనొక్కడినే యింటికి తిరిగిపోను. యిక్కడే గంగలో పడి చస్తాను. యిదంతా తెలిస్తే మీఅమ్మకూడా జీవించదు." అంటూ మొఖాన పుత్రవాత్సల్యం అద్దిపెట్టుకొని భోరున యేడ్చేరు.

క్రిందవున్న కాగితంతీసి ప్రసాదరావు గబగబా సంతకం చేసేరు.

జానకమ్మగారు లోపల వంట చేసికొంటూంది. ఇంటిముందు బండి ఆగితే కిటికీలో నుంచి చూచింది. బండివాడు పెట్టె పరుపు దించేరు బండిలోనుంచి ముందు నాయుడుగారు తరువాత ప్రసాదరావు దిగేరు. జానకమ్మ యెదురుగా వచ్చి ప్రసాదరావును కవుగలించుకొని "మానాయనా ప్రసాదూ, మాబంగారు బాబూ వచ్చేవా! పాడువెధవలు యేమేమిటో చెప్పేరు. ఆమాటలు వింటూంటే గుండెలు చెదిరిపోయాయి మళ్ళా యీకళ్ళతో చూస్తానని అనుకోలేదు. అదృష్టం లేకపోతే నీవు పోయే ఆపాడు కలకత్తా యికపోవద్దు" అంది ఆతని వెక్కెక్కిన్న నిమురుతూ.

క్షమార్పణ పత్రముమీద సంతకం చేసిన తరువాత యిల్లుచేరేవరకు ప్రసాదరావు యెవ్వరితోను మాట్లాడలేదు. ప్రేమమయియగు తల్లి చూపిన ఆదరణ, ప్రేమ అతనికొకవిధమైన సంతృప్తి విరామమూ కలిగించేయి.

రోజులు, వారాలు, నెలలు గడిచేయి ప్రసాదరావు యిల్లువదలి బయటికి రావడంగాని యితరులతో మాట్లాడడంగాని లేదు. నాయుడుగారొకరోజున పాపారావు నాయుడుగారిని కలసికొని యీ విషయాలన్ని తెలియజేశారు. ఆయన కొంచెము నేపాలోచించి "రేపొకసారి వానిని మాయింటికి పంపించండి. నేనుమాట్లాడి చూస్తాను. యేదైనా పనిలో ప్రవేశపెడదాము. నెమ్మదిగా వాడే దారికొస్తాడు" అన్నారు.

ఆరాత్రి భోజనాల సమయంలో నాయుడుగారు ప్రసాదరావుతో "ఒరే అబ్బాయి పాపారావునాయుడు నిన్ను యెప్పుడూ అడుగుతూ వుంటారు. నిన్ను కేసులోనుంచి తప్పించడానికి పాపమాయన చాలా శ్రమపడ్డారు. రేపొకసారి వారి యింటికివెళ్ళి చూచిరా" అన్నారు.

ప్రసాదరావేమీ మాట్లాడలేదు. జానకమ్మగారు పులుసుగిన్నె చేతితో పుచ్చుకొని యీ పూట వుల్లిపాయల పులుసు బాగావుంది మరి కొంచెం అన్నము వెయ్యనా అంటే ప్రసాదరావు వద్దని అన్నారు. యేమోబాబూ ఆరోజుకారోజు అన్నము తగ్గిపోతూంది. మనిషివి క్షీణించి పోతున్నావు రేపొకసారి డాక్టరుచేత పరీక్ష చేయించుకోవడము మంచిదిఅంది ప్రసాదరావెక్కడికీపోలేదు. రోజులు గడిచిపోతున్నాయి నాయుడుగారు అప్పుడప్పుడు పాపారావునాయుడుగారిని కలసికోవలసిందనీ, జానకమ్మ డాక్టరు దగ్గరకు వెళ్ళవలసిందనీ ప్రసాదరావును హెచ్చరిస్తూ వచ్చేరుగాని ప్రసాదరావు యిల్లువదలి బయటికి పోలేదు.

ప్రసాదరావును త్వరలో వుద్యోగములో ప్రవేశపెట్టాలని నాయుడుగారు చూస్తున్నారు. ఆయన ఒకరోజు వుదయమే ప్రసాదరావును లేపి "త్వరగా స్నానముచేసి బట్టలు వేసికో పాపారావు నాయుడుగారింటికి పోదామన్నారు" ప్రసాదరావు లేచి మంచముమీద కూర్చుని "నేను రాను" అని మాత్రమే సమాధానము చెప్పేరు, నాయుడుగారు చాల కోపముతో "అనుమంతరంత హీనంగా 24 గంటలు యింట్లోకూచుని మెక్కుతూ తినడానికి ఎక్కడనుంచి వస్తుందను కుంటున్నావు, యేదైనా పనిలో ప్రవేశపెడదామని ఆయన చెపుతున్నారు. ఒకసారివెళ్ళి ఆయనగార్ని చూచివస్తే నీకు వచ్చిన నామర్దాయేమిటి? పనివాడిని ప్రతి మాలినట్టు ప్రతిమాలినా నీకు లక్ష్యములేకుండా వుంది. అయినా యింక యెంతకాలము నావొళ్ళు తింటావో చూస్తాను"అన్నారు ప్రక్కనే వున్న జానకమ్మ కొడుకుదగ్గర కూర్చొని "యీ పెద్దవయస్సులో మీనాయన నీకొరకు చాలా తాపత్రయ పడుతూన్నారు. వారుచెప్పిన మాట వినడం మంచిది, నీతోటివాళ్ళంతా చిన్న తనములోనే వుద్యోగాలు చేస్తున్నారు నీవు మాత్రం చదువుచేసి! మాకాలంకాస్తా అయిపో వచ్చింది. నీవూ ఒక యింటివాడవు అయితే చూచి ఆనందించడమే మాకోరిక'' అంది

ప్రసాదరావేమీ మాట్లాడలేదు తిరిగి దుప్పటి ముసుగుపెట్టి పడుకున్నారు జానకమ్మ దుప్పటితీసి చూచింది. ప్రసాదరావు యేడుస్తున్నారు "వేనికిబాబూ కారణం లేకుండా అలా యేడుస్తావు. పోని యిష్టం లేకపోతే పాపా నాయుడుగారి దగ్గరకు పోవద్దు. మంచిరోజు చూచి డాక్టరును పిలిపిస్తాను. ఔషధం తీసికొందువుగాని" అంది.

మధ్యాహ్నం దాటింది జానకమ్మగారు ప్రతిమాలినప్పటికీ ప్రసాదరావు భోజనానికి లేవలేదు. ఆమెకూడా భోజనం చేయలేదు. అప్పాయి భోజనానికి లేవలేదని నాయుడుగారితో చెప్పింది ఆయన ప్రసాదరావును ఉదయము తిట్టి యీపూట ప్రతిమాలడం యిష్టం లేక "నాకు తెలియదు నీవూ నీకొడుకూ కలసి ఒకయేట్లా పడండి" అన్నారు

జానకమ్మగారు తిరిగి కొడుకు దగ్గరకు వెళ్ళి "రేవాయినా ప్రాణం నోకకొస్తుంది. రెండు ముద్దలు తిందువుగాని కోడి గ్రుడ్లుకూర, వడియాలు, చారు పెట్టేను, పోనీ యిక్కడికే పెట్టుకు వస్తాను లేచి కాళ్ళు కడుక్కో" అంది. గాని ప్రసాదరావు లేవలేదు.

సాయంత్రమైనా అప్పటికి ప్రసాదరావుగది వదలి బయటికి రాలేదు తలుపు లోపల గడియవేసి వుంది. జానకమ్మగారు కిటికీ దగ్గర వుండి చూచింది. ప్రసాదరావు దీపముముందు కూర్చొని యేమో వ్రాస్తున్నారు. రోజంతా ఉపవాసమున్న కొడుకును చూచి జానకమ్మగారు విచారపడుతూ ఒకసారి పిలిచేసింది. ప్రసాదరావు లేచి చూచేరు. తల్లి ఒకటిరో నిలబడి ముఖాన్ని ప్రేమగా గ్రహించి తలుపు తీసేరు.

జానకమ్మ ప్రసాదరావు తల తన వడిలో పెట్టుకొని "యేమిటి బాబూ యీ విధంగా క్షీణించిపోతున్నావు? నీకు యిష్టములేని క్షమార్పణ యెందుకు యిచ్చేవు. ఆ జైలులోనే సుఖంగా వుండేవాడివేమో!'' అంది. ప్రసాదరావు దుఃఖం ఆపుకోలేక చంటిపిల్లవలె యేడుస్తూ "నీవు చచ్చిపోతావని తెలియజేస్తే'' యిచ్చేను అన్నారు, తల్లి కొడుకు లిద్దరు చాలసేపు దుఃఖించారు, ప్రసాదరావును నెమ్మదిగా పడుకోబెట్టి జానకమ్మ బయటికి వెళ్ళింది.

అప్పటినుంచి నాయుడుగారి యింటినిండా జనం మూగేరు. వచ్చేపోయే ఆడవాళ్ళ పిల్లలు ఏడ్చేరు. ఒకావిడ లోపలినుంచివస్తూ అమ్మో బంగారంవంటిపిల్లడ్ని యీజానకమ్మ పోగొట్టుకొందే, అంటూ చదివేసింది. యెదురుగా వచ్చే యింకో ఆవిడ "అమ్మాయీ యింకా ప్రాణముందా" అని అడిగింది "అమ్మో యింకెక్కడిప్రాణం కాస్తేపటికి క్రితమే అయిపోయేయి నిన్న బాగానే వున్నాడట అంతా మాయగావుందే" అని కళ్ళు తుడుచుకొంటూ వెళ్ళిపోయిందావిడ.

నాయుడుగారు తలనిండా ముసుగుపెట్టుకొని కూర్చున్నారు. ప్రక్కను పాపారావునాయుడు యితర బంధువులు వున్నారు. జానకమ్మ తల గోడకాన్చి రోదనం చేస్తోంది, ప్రక్కను కూర్చున్నవారు ఓదార్చుతూన్నారు,

డాక్టరు శవపరీక్షచేసి పొటాసియం సైనేడు మాత్రతిని చనిపోయాడని తెలియజేశాడు.

లేఖలు

పుల్లూరు కరణంగారి కేసు.

ది 18-5-39 సాయంత్రం బెజవాడ తహసిల్దారు గారైన మ॥ రా॥ శ్రీ కె. సన్యాసిరాజుగారు పుల్లూరు కరణంగారి కేసు విచారించిరి. లోగడ విచారింపబడ్డ పదహారుగురు సాక్షులు గాక మరి నలుగురుకూడ విచారింపబడిరి. మ॥ రా॥ శ్రీ తహసిల్దారుగారు ఇంతటిలో రైతుల తరపు సాక్షులు ముగిసిరని, మూడు దినముల గడువులో కరణంగారి తరపు సాక్షుల జాపితా నివ్వవలసినదిగా కోరిరి.

కరణంగారు శిస్తు వసూలులో రూ॥ 1కి అర్ధణా చొప్పున వసూలు చేయుచున్నట్లును, తదితర లంచములు పుచ్చుకున్నట్లును రైతుల తరపున సాక్షులందరు జెప్పిరి.

కోడూరు, 22—5—39. } ఇట్లు, అ॥ వెం॥ శ్రీ రామారావు.

★ ★ ★

చంద్రగిరి ప్రజల కడగండ్లు.

ఈ గ్రామ పంచాయితీ బోర్డులో ఇండిపెండెంటు పార్టీవారెక్కువగా యున్నారు. ఈ గ్రామంలో రాత్రి 8½ గంటలకు లైట్లు వెలిగించుదురు. అవి 9½ గంటలకే ఆరిపోతాయి. "ఇదేమిటి?" అని గ్రామ ప్రజలడిగితే "మీ కాంగ్రెసు మంత్రాంగానికి డబ్బులేవట! అందుచేత చమురూ తక్కువే అయిందీ" అని పంచాయితీ అధికార్లు చెప్పుచున్నారట. గ్రామంలోని రోడ్లు కూడా చాల అన్యాయంగా వున్నాయి. మంచినీళ్ళ బావులు శిథిలావస్థలో నున్నాయి. బావి వెలుపల ఒలికిన తిరిగి బావిలోకే ప్రవహించుచున్నది. అందువలన తాగే నీరు పాడగుచున్నది. వీటి విషయమై గ్రామస్థులు ఎన్ని పిటీషన్లు పెట్టుకొన్నను పంచాయితీ బోర్డువారు గమనించుటలేదు. ఇట్లు,

బీరం. రామనాథం.

★ ★ ★

లేబరు పాఠశాలోపాధ్యాయుల ఇక్కట్లు

పశ్చిమగోదావరిజిల్లా లేబరు పాఠశాలోపాధ్యాయులందరు మిక్కిలి పేదవారైన మాల, మాదిగ, క్రైస్తవులు అయివున్నారు. వీరు జిల్లాలో నిమ్నజాతి పల్లెలలో పని చేయుచున్నారు. వీరి జీతములోనుండి, కొంత రుణదాతలకు పోగా శేషించినది కుటుంబములకు పోవుచున్నది. వీరు నెలంతయు తమకు వలయు వెచ్చములకు షాహుకారు యొద్ద కాతాలు పెట్టుకొని తెచ్చుకొని తిని జీతములు ముట్టిన వెంటనే జమ ఇచ్చి మరల జీతము వచ్చువరకు వెచ్చము వాడుచుందురు. ఏకారణముచేతనైనను జీతము వచ్చుట ఆలస్యమైనచో షాహుకారు వీరిని బాధించును. ఇట్టి నిరుపేదలయిన ఈ ఉపాధ్యాయులకు 1½ సంవత్సరముల నుండి జీతములు సకాలమునకు ముట్టుటలేదు. పైగా మూడునాల్గు నెలలకు ఒక నెల జీతము ముట్టుచున్నది. అందుచే అనేక అవస్థలు పడుచున్నారు. వందలపైబడి వేతనము లందుకొను అధికారులు ఈ ఉపాధ్యాయుల కష్ట సుఖములు గమనించకుండుట దురదృష్ట మనక తప్పదు. మరియు వీరికి ఏక్షణమున ట్రాన్స్ఫరు ఆర్డరు వస్తే ఆ క్షణమే కుటుంబములతో పోవలసినవా రగుటచేత వీరెంత ఇబ్బందిపడుచున్నను గ్రామస్థులు తవ్వెడు బియ్యము అప్పు ఇచ్చుటలేదు. ఇట్టి ఇక్కట్లలో చిక్కుకొనియు పై అధికారులతో చెప్పుకొనిన హాని వచ్చుననే భయముతో చాలకాలం అవస్థలు అనుభవించారు. కాని ఎట్టకేలకు ధైర్యము వహించి అధికారులతో స్వయముగా మనవి చేసుకొన్నారు. పిటీషన్లు వ్రాసుకొన్నారు. ఉపాధ్యాయులకు ఇబ్బందులు మాత్రము తప్పలేదు. జీతములు ఆలశ్యముగ పంపించుటకు కారణము, ఉపాధ్యాయులు బిల్లులు, రసీదులు ఆలస్యముగ పంపుచున్నారని చెప్పుచున్నట్లు తెలియుచున్నది. ఎవరో ఒకరు ఆలస్యముగా పంపుచున్నారను కారణమున అందరి జీతములు నెలల తరబడి నిలిపి యుంచుట న్యాయము గాదు. ప్రస్తుతము 1939 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిలు నెలల జీతములు, మే నెల 24 వ తేదీ వరకైనను ముట్టలేదు. కాబట్టి దయయుంచి వారి జీతములు ప్రతినెల సకాలము ముట్టునట్లు తగు ఏర్పాట్లుచేయుట కనీస ధర్మమని మనవిచేయుచున్నాను. ఇట్లు,

కా. ఎ. రామానుజం

పశ్చిమగోదావరిజిల్లా హరిజన సేవక సంఘ సభ్యుడు.

Published by M. Chandrasekhara Rao } at Navasakti Press, Governorpet, Bezwada.
Printed by Tummala Venkata Ramiah }

END OF ISSUE